ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నిజామాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
23-8-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 204, పేజీలు : 10+4 వెల : 6.50

మహా పంచాయత్‌పై ఢిల్లీ పోలీసుల ఉక్కుపాదం
బిజెపి ముందు తలవంచను: సిసోడియా
5లో



## దేశాన్ని ఉన్మాదంలోకి నెట్టేందుకు
# కుట్రలు

### కొందరి కుటిలయత్నాలు సహించం
### మేధావులు మౌనం వహించకూడదు..
### గాంధీ గురించి ఈతరం పిల్లలకు తెలియాలి
### రాష్ట్రంలో ఘనంగా జరిగిన స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకల్లో సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు22:** స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏండ్లు పూర్తయినప్పటికీ... పేదల ఆశలు నెరవేరలేదు. అనేక వర్గాల ప్రజలు తమకు స్వతంత్ర ఫలాలు సంపూర్ణంగా అందట్లేదనే ఆవేదన మనకు కనబడుతుందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పేర్కొ న్నారు. వాటన్నింటిని విస్మరించి ఈ దేశాన్ని ఉన్మాద స్థితిలోకి నెట్టివేసేందుకు కుటిల ప్రయత్నాలు జరగడాన్ని మనమంతా చూస్తున్నాం, మౌనం మహించడం సరికాదు,అర్థమైన తర్వాత కూడా అర్థం కానట్టు ప్రవర్తించడం మేధావుల లక్షణం కాదు, ధీరోదాత్తులు, మేధావులు, వైతాళికులు కరదీపికలుగా మారి ఏ సమాజాన్ని అయితే సక్రమమైన మార్గంలో నడిపిస్తారో ఆ సమాజం గొప్పగా ≫2





## ఇక రంగంలోకి ప్రియాంక గాంధీ

### తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాలు స్వయంగా పరిశీలిస్తానని వెల్లడి
### మునుగోడు ప్రచారానికి వచ్చే అవకాశం
### వెంకట్‌రెడ్డితో చర్చించే బాధ్యత రాజనర్సింహ,యాష్కీకి అప్పగింత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు22:** తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాలను ఇక నుంచి ప్రియాంకగాంధీ నిశితంగా పర్యవేక్షించనున్నారు. ఢిల్లీకి ఆమె రాష్ట్ర కీలక నేతలను పిలిపించుకుని తెలంగాణ రాజకీయ పరిస్థితులు,మునుగోడు ఉప ఎన్నిక అంశాలపై ప్రధానంగా చర్చించారు. సోమవారంనాడు ఏఐసిసి జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్‌తో కలిసి తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యనేతలతో ఆమె సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం మధుయాష్కీ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ నేతలకు ప్రియాంకగాంధీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పినట్లు తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో కూడా ఆమె పాల్గొంటారని, అయితే తేదీలు ఇంకా ఖరారు కాలేదన్నారు. ముందుగా అభ్యర్థి ఎంపిక మీద అధిష్ఠానం దృష్టి పెట్టిందన్నారు. నేతల మధ్య చిన్నచిన్న మనస్పర్థలు మినహా విభేదాలు లేవని ఆయన పేర్కొన్నారు. కాగా, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్‌లోనే ఉండే విధంగా ఆయనతో చర్చించే బాధ్యతను సీనియర్ నేతలు దామోదర రాజనర్సింహ, మధుయాష్కీగౌడ్‌కు ఆమె అప్పగించారు. ఏఐసిసి నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశానికి హాజరు కాకపోవటంపై కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీకి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లేఖ రాశారు.జ. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి, మాణిక్కం ఠాగూర్ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ఈనేపథ్యంలో ప్రియాంకగాంధీ నేరుగా రంగంలోకి దిగారు.

# లిక్కర్ స్కామ్‌తో నాకేం సంబంధం?



### బిజెపి నేతలపై పరువు నష్టం దావా వేస్తా
### కేంద్రంపై పోరాటంలో వెనక్కి తగ్గేది లేదు
### మీడియాతో ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు22:** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌పై తనకు ఎలాంటి సంబంధం లేదని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఢిల్లీ బిజెపి నేతలు చేసిన లిక్కర్ స్కాం ఆరోపణలపై ఆమె స్పందించారు. తనపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా కక్షపూరిత రాజకీయాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేస్తున్న సహస్ర చండీయాగం, పూర్ణాహుతికి సోమవారం కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. తనపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తూ ఆమె వివరణ ఇచ్చారు. కక్ష పూరితంగా బిజెపి తనపై ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. విపక్షాలపై బట్ట కాల్చి మీద వేయడం బిజెపి పని అని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఇది ఆరోగ్యకర పరిణామం కాదన్నారు. కెసిఆర్ బిడ్డను కాబట్టి తనను బద్నాం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. తనను బద్నాం చేస్తే కెసిఆర్ భయపడతారని వాళ్లు అనుకుంటున్నారని, తాను మానసికంగా కుంగిపోతానని అనుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటంలో వెనక్కి తగ్గేది లేదని, బిజెపి నేతలు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండి పడ్డారు. ఆ ఆరోపణలపై దర్యాప్తునకు సహకరిస్తానని ఆమె వెల్లడించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌తో తనకు సంబంధం ఉందంటూ ఆరోపించిన బిజెపి నేతలపై ఎమ్మెల్సీ కవిత పరువు నష్టం దావా వేసేందుకు సిద్ధమయ్యారు. బిజెపి ఎంపీ పర్వేష్ వర్మ,మాజీ ఎమ్మెల్యే మంజిందర్ సిర్సాలపై పరువు నష్టం దావా వేయనున్నారు. తనపై నిరాధారమైన ఆరోపణలు చేసినందుకు ఇంజంక్షన్ ఆర్డర్ ఇవ్వాలని కోరుతూ కోర్టును ఆశ్రయించనున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే ఆమె న్యాయ నిపుణులతో చర్చలు జరుపుతున్నారు. కాగా, ఒక రోజు ముందు ఢిల్లీలో బిజెపి ఎంపీ పర్వేశ్ వర్మ, మాజీ ఎమ్మెల్యే మంజిందర్ సిర్సా మీడియా సమావేశం నిర్వహించి ఢిల్లీ మద్యం కుంభకోణంలో కవిత హస్తం ఉందంటూ వివరంగా మీడియాకు తెలిపారు. కెసిఆర్ కుటుంబ సభ్యుల సలహా మేరకే ఢిల్లీ మద్యం విధానం రూపొందిందని,తెలంగాణలోనూ అచ్చం ఇలాంటి మద్యం విధానమే ఉందని,పశ్చిమబెంగాల్‌లోనూ దీన్నే అమలు చేశారని వర్మ ఆరోపించారు. మద్యం మాఫియాను దక్షిణాది నుంచి ఢిల్లీకి తీసుకొచ్చింది కవితే అని, ఢిల్లీలోని ఫైవ్ స్టార్ హోటల్‌లో మద్యం పాలసీపై జరిగిన చర్చల్లో ఆమె పాల్గొన్నారని సిర్సా ఆరోపించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో సిఎం ≫2

# రేవంత్ వల్లే కాంగ్రెస్ నాశనం




### ఎంపి కోమటిరెడ్డి అసమ్మతి స్వరం

**హైదరాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్‌లో మరోసారి నేతల మధ్య వర్గ విభేదాలు మరోసారి రోడ్డెక్కాయి. మునుగోడు ఉప ఎన్నిక కాంగ్రెస్ అధిష్టానానికి తలనొప్పిగా మారింది. మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించిన కీలక సమావేశానికి ముందే ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కారణంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాశనమైందని వ్యాఖ్యలు చేశారు. ఆయనతో వేదిక పంచుకోలేకపోతున్నానంటూ పేర్కొన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వ్యవహారల ఇంచార్జ్ మణికం ఠాగూర్‌ను మార్చాలంటూ సోనియాగాంధీకి లేఖ రాసారు. వివరాల్లోకి వెళితే...మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించిన అనుసరించాల్సి వ్యూహం, అభ్యర్థి కసరత్తు వంటి అంశాలే అజెండాగా ప్రియాంకగాంధీ అధ్యక్షతన ≫2




## పెరిగిన విద్యుత్ యూనిట్ ధర

రూ.4.16 నుండి రూ.6.46 వరకూ పెరుగుదల
తెలంగాణ డిస్కంలపై మరింత భారం 7లో



## కరోనా సమాచారం

| | |
|---|---|
| **ప్రపంచంలో** | |
| మొత్తం బాధితులు | 60.12 కోట్లు |
| మరణాలు | 64.72 లక్షలు |
| **దేశంలో** | |
| తాజా కేసులు | 9,531 |
| మరణాలు | 36 |

రాష్ట్రంలో కొత్తగా
**345 కేసులు**
మృతులు జీరో
2లో

## కెసిఆర్ మూడో కూటమి
# 'లిక్కర్ ఫ్రంట్'

### పంజాబ్, బెంగాల్, ఢిల్లీ వెళ్లింది చీకటి ఒప్పందాల కోసమే
### లిక్కర్ మాఫియా వ్యక్తి ఫ్లైట్‌లో కెసిఆర్ కుటుంబ సభ్యులు ఢిల్లీ వచ్చారా? లేదా?
### సిబిఐ విచారణలో అన్నివిషయాలు బయటకొస్తాయి
### అమిత్‌షా మా గురువులాంటి వారు, చెప్పులందిస్తే తప్పేముంది?
### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్‌కుమార్



**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు22, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా అన్నిపార్టీలను ఏకం చేస్తానని ప్రగల్భాలుపలికిన ముఖ్యమంత్రి కేసీఆర్ వాస్తవానికి లిక్కర్‌ఫ్రంట్ పెట్టేందుకే ఢిల్లీ, పంజాబ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల నేతలతో చీకటి ఒప్పందం చేసుకున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండిసంజయ్ ఆరోపించారు. ప్రజాసంగ్రామ పాదయాత్రలో భాగంగా జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌ఫూర్ చౌరస్తా వద్దకు సోమవారం చేరుకుంది. విశ్వహిందూపరిషత్ భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. లిక్కర్ మాఫీయాతో కేసీఆర్ కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని ఆరోపించారు. పంజాబ్‌లోని డ్రగ్స్‌ను తెలంగాణకు విస్తరింపచేయడానికి, ≫2

## రామగుండం ఎన్టీపీసీలో రణరంగం

### కార్మికులపై పోలీసుల లాఠీ-ఛార్జి
### 10 మంది ఒప్పంద కార్మికులకు గాయాలు
7లో



హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకల్లో సోనేరావు, వనజీవి రామయ్య, పద్మజారెడ్డి తదితరులను సన్మానిస్తున్న సిఎం కెసిఆర్



వజ్రోత్సవాల ముగింపు వేడుకల్లో జెండా వందనం చేస్తున్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు

# దేశాన్ని ఉన్మాదంలోకి నెట్టేందుకు కుట్రలు

>> పురోగమించే అవకాశం ఉంటుందని సిఎం కెసిఆర్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన స్వతంత్ర భారత వజ్రోత్సవ ముగింపు వేడుకల్లో సిఎం కెసిఆర్ పాల్గొన్నారు. ముందుగా ఆయన మహాత్మాగాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనుకున్న విధంగా స్వతంత్ర భారత వజ్రోత్సవాలనుగొప్పగా జరుపుకున్నామని చెప్పారు. మన దేశంలో మనరాష్ట్రానిది స్వాతంత్య్రం ఊరికే రాలేదని,ఎన్నోఅమూల్యమైన త్యాగాలు,బలిదా నాలు జరిగితేనే మనకు స్వాతంత్య్రం సిద్దించిందని, మనం స్వేచ్ఛా భారతంలో స్వేచ్ఛా వాయువులు పీల్చుతున్నామన్నారు. ఒక ప్రత్యేకమైన స్థానం. స్వతంత్ర్య భారత స్ఫూర్తిని ఈ తరం పిల్లలకు,యువకులకు తెలియని వారికి విస్తృతంగా తెలియపరచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపట్టామని సిఎం తెలిపారు. అన్నింటిని మించి ప్రారంభోత్సవ కార్యక్రమంలో తాను చెప్పినట్లు విశ్వజనీనమైన సిద్ధాంతాన్ని,అహింసా వాదాన్ని,ఎంతటి శక్తిశాలులైనా సరే శాంతియుత ఉద్యమాలతో జయించొచ్చని ప్రపంచ మానవాళికి సందేశం ఇచ్చిన మహాత్ముడు పుట్టిన గడ్డ మన భారతమని,అటువంటి దేశంలో గాంధీ గురించి,ఆయన యొక్క ఆచరణ గురించి,స్వాతంత్ర్య పోరాటంలో ఉజ్వలంగా వారు నిర్వహించిన పాత్ర గురించి ఈతరం పిల్లలకు తెలియాల్సిన అవసరం ఉందని కెసిఆర్ స్పష్టం చేశారు.

**మహనీయులకు శిరసు వంచి జోహార్లు అర్పిస్తున్నాను..**

ప్రాణ,ఆస్తి త్యాగాలు,అమూల్యమైన జీవితాలు త్యాగం చేస్తే, ఎన్నో బలిదానాలు చేస్తే ఈ స్వాతంత్య్రం వచ్చింది. స్వేచ్ఛా భారతంలో స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని, 75 ఏండ్లుగా జరుగుతున్న విషయాలను మరోసారి సింహావలోకనం చేసుకొని ముందుకు పురోగమించాల్సినటువంటి పద్ధతులను ఆలోచించుకోవాల్సిన అవసరం అందరికీ ఉందని చెప్పారు. ఈ దేశాన్ని స్వేచ్ఛా వాయువులతో ఉండే విధంగా స్వతంత్ర దేశంగా మార్చేందుకు ఎందరో మహనీయులు త్యాగాలు చేశారు. వారందరికీ శిరసు వంచి వినమ్రపూర్వకంగా జోహార్లు అర్పిస్తున్నానని, ఘన నివాళులర్పిస్తున్నానని కెసిఆర్ పేర్కొన్నారు.

**మేధావులు కరదీపికలుగా మారాలి...**

పేదల ఆశలు నెరవేరడటం లేదని,అడుగు వర్గాల ప్రజల్లో ఆక్రోశం ఇంకా వినిపిస్తుందని, అనేక వర్గాల ప్రజలు తమకు స్వతంత్ర ఫలాలు సంపూర్ణంగా అందట్లేదని ఆవేదన మనకు కనబడుతుందని కెసిఆర్ తెలిపారు. వాటన్నింటినీ విస్మరించి దేశాన్ని ఉన్మాద స్థితిలోకి నెట్టివేసేందుకు కుటిల ప్రయత్నాలు జరగడాన్ని మనమంతా చూస్తున్నామని, మౌనం వహించడం సరికాదన్నారు. అర్థమైన తర్వాత కూడా అర్థం కానట్టుగా ప్రవర్తించడం మేధావుల లక్షణం కాదన్నారు. ధీరోదాత్తులు,మేధావులు,వైతాళికులు కరదీపికలుగా మారి ఏ సమాజాన్ని అయితే సక్రమమైన మార్గంలో నడిపిస్తారో ఆ సమాజం గొప్పగా పురోగమించే అవకాశం ఉంటదన్నారు. అద్భుతమైన ప్రకృతి సంపదతో,ఖనిజ సంపదతో యువశక్తితతో,మానవ సంపత్తితో ఉన్న ఈ దేశం పురోగమించడం లేదన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో ఉజ్వలమైన రీతిలో ఈ దేశాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిపై ఉందని, ఈ క్రమంలోనే ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమం నిర్వహించుకున్నామని, గ్రామాల్లో,పట్టణాల్లో స్వతంత్ర ఉద్యమంపై చర్చ జరిగిందని కెసిఆర్ పేర్కొన్నారు.

**సామూహిక జాతీయ గీతాలాపన రాష్ట్రానికి గర్వకారణం**

సామూహిక జాతీయ గీతాలాపన చేయాలంటే సుమారు కోటీ మంది పాల్గొన్నారు. ఏకకాలంలో ఆలపించడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని సిఎం పేర్కొన్నారు. మహాత్ముడు విశ్వమానవుడు, కొందరు అల్పులు నీచంగా మాట్లాడుతున్నారు. ఆయన గొప్పతనాన్ని యూఎస్‌వో ప్రశంసించింది. అంతర్జాతీయంగా ఏ దేశానికి వెళ్లిన ఇండియా అంటే యూ ఆర్ గ్రేట్ అని పొగడ్తల వర్షం కురిపిస్తుంటారు. గాంధీ గారి జీవిత విశేషాలు,విగ్రహాలు... విదేశాల్లో ఉన్నాయంటే భారత దేశానికి గర్వకారణం అని చెప్పారు. గాంధీ సినిమాను 22 లక్షల మంది పిల్లలు చూశారంటే 10శాతం మందికి స్ఫూర్తి కలిగిన కూడా ఈ దేశం బాగా పురోగమించడానికి వారి శక్తి సామర్థ్యాలు వినియోగిస్తున్నారని నమ్ముతున్నానని, ఇటువంటి స్ఫూర్తి ముందు కూడా కొనసాగాలన్నారు. గాంధీ మార్గంలో దేశం పురోగమించాలని, అహింసా సిద్ధాంతాన్ని ఉపయోగించుకుని తెలంగాణ సాధించామన్నారు. ఏ విధంగా పురోగమిస్తున్నామో మనకు తెలుసునన్నారు. చాలా గొప్పగా కార్యక్రమాలు నిర్వహించిన అందరికీ, ఆలరించిన కళాకారులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని కెసిఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

**లహారారహాహై దేకో ఆకాశ్ పర్ తిరంగా... వార్సీ బ్రదర్స్‌కు కెసిఆర్ సలాం**

భారతవజ్రోత్సవ ముగింపు వేళ..ఎల్బీ స్టేడియంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వార్సీ బ్రదర్స్ తమ కవాలి గానంతో దేశభక్తిని ప్రజ్వలింప చేశారు ఉర్దూ గీతమాలికతో వార్సీ బ్రదర్స్ సిఎం కెసిఆర్‌ను విశేషంగా ఆకట్టుకున్నారు. లహారారహాహై దేకో ఆకాశ్ పర్ తిరంగా అంటూ వార్సీ ట్రూప్ పాడిన కవాలి అందర్నీ మంత్ర ముగ్దుల్ని చేసింది. కవాలి ముగిసిన తర్వాత సిఎం కెసిఆర్ చివరలో తనదైన స్టయిల్‌లో వార్సి సోదరులకు సలాం కొట్టారు. స్వతంద్ర భారత వజ్రోత్సవ ముగింపు వేడుకల్లో శంకర్ మహాదేవ్ తన గాత్రంతో అందర్నీ మైమరిపించారు. గణనాయకాయ పాటతో తన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన కర్ణాటక సంగీతంలో విద్వాంసులు,హిందుస్తానీ సంగీతంలో విద్వాంసులు,పాశ్చాత్య సంగీత కళలన్నీ అవపోసన పట్టాడు. 1988లో బ్రీత్‌లెస్ సాంగ్ పాడి ఓ కొత్త ఒరవడిని సృష్టించాడు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:22/08/22

DAY - SINGAM SERIES Dr No:149
1st Prize Rs.100000/- 864239
2nd Prize Rs.7000/- 03267
3rd Prize Rs.3500/-
18329 19222 31581 33263 39550
43697 46561 67781 69500 90217
4th Prize Rs.200/-
0151 0591 1220 1535 2409 2802 5097
5184 7582 9219
5th Prize Rs.100/-
1745 3346 5844 6487 7324 8326 8591
8993 9721 9860
6th Prize Rs.50/-
0017 1306 2555 3756 5345 6886 8848
0053 1410 2615 3842 5476 7029 8947
0054 1655 2739 4117 5482 7036 8953
0183 1725 2834 4324 6078 7054 9090
0211 1851 2915 4358 6191 7151 9231
0237 1860 2944 4631 6200 7240 9330
0255 2099 3115 4686 6234 7264 9601
0366 2104 3117 4713 6420 7411 9753
0478 2115 3140 4819 6474 7596 9802
0544 2172 3299 4976 6673 7689 9901
0577 2242 3350 5029 6756 7810
0687 2328 3372 5034 6783 7848
0867 2329 3453 5035 6795 7915
0902 2330 3560 5141 6829 8498
1241 2333 3601 5235 6838 8799

DAY - KUIL SERIES Dr No:149
1st Prize Rs.100000/- 598721
2nd Prize Rs.7000/- 51583
3rd Prize Rs.3500/-
00803 01876 04787 05893 08355
17322 42082 59931 60999 83200
4th Prize Rs.200/-
0542 1938 2985 4199 4255 5165 5430
7172 8020 9459
5th Prize Rs.100/-
1110 1151 3778 4212 4702 5062 6218
6694 7237 9347
6th Prize Rs.50/-
0189 1993 3724 5294 6626 8056 9265
0355 2149 3769 5296 6679 8226 9511
0488 2206 3849 5312 6695 8365 9516
0534 2466 3896 5626 6772 8519 9629
0661 2720 4040 5656 7124 8563 9676
0748 2812 4154 5892 7130 8604 9728
0804 2817 4347 5919 7251 8630 9737
1195 2827 4402 5927 7339 8673 9793
1264 2890 4541 6146 7565 8835 9819
1396 3046 4607 6180 7596 8975 9982
1535 3215 4795 6308 7656 9043
1616 3218 4846 6399 7732 9084
1618 3234 5090 6470 7751 9140
1652 3554 5137 6506 7781 9173
1730 3639 5168 6532 7994 9234

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:22/08/22

DAY - ROSA SERIES Dr No:149
1st Prize Rs.100000/- 411873
2nd Prize Rs.7000/- 65466
3rd Prize Rs.3500/-
12961 15581 17860 19922 36051
51106 54235 79704 83895 86850
4th Prize Rs.200/-
0875 3030 3198 3220 4793 5310 8202
8381 8499 9086
5th Prize Rs.100/-
0983 1116 2510 3163 5793 6233 6249
6597 9354 9861
6th Prize Rs.50/-
0056 1937 3472 4991 6127 7685 8978
0202 2154 3557 5035 6130 7731 9033
0266 2207 3583 5230 6248 7792 9067
0291 2249 3644 5349 6478 7891 9092
0512 2289 3789 5416 6834 7968 9156
0626 2403 3934 5425 7140 7980 9161
0751 2538 4219 5495 7158 7981 9294
1111 2771 4353 5566 7201 7991 9353
1129 2897 4370 5602 7224 8010 9389
1143 3022 4388 5666 7289 8061 9951
1151 3105 4415 5753 7326 8172
1161 3109 4530 5996 7404 8606
1417 3130 4614 6003 7468 8632
1507 3211 4626 6088 7543 8658
1520 3370 4735 6113 7647 8850

DAY - DEER SERIES Dr No:149
1st Prize Rs.100000/- 687395
2nd Prize Rs.7000/- 38973
3rd Prize Rs.3500/-
00148 05722 07222 14590 21732
37959 67391 84033 94045 97008
4th Prize Rs.200/-
0656 0978 1062 4235 4265 4300 5408
6005 6959 8107
5th Prize Rs.100/-
0462 1478 1821 3581 5146 7853 7857
7952 8423 8476
6th Prize Rs.50/-
0310 1974 3541 5868 7637 8701 9422
0311 2128 3804 6140 7963 8807 9466
0399 2422 3866 6257 8027 8820 9472
0723 2771 4026 6269 8075 8850 9545
0759 2834 4266 6344 8191 8898 9642
0811 2956 4430 6454 8222 8957 9693
0822 3113 4566 6486 8296 9001 9868
0888 3142 4629 6704 8467 9071 9948
0948 3147 4741 6789 8478 9129 9960
0996 3167 4782 6838 8517 9220 9974
1170 3215 4873 6916 8555 9232
1248 3234 5150 7168 8562 9279
1463 3340 5584 7238 8576 9281
1862 3369 5694 7555 8587 9301
1894 3526 5778 7581 8696 9372

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:22/08/22

DAY - THANGAM SERIES Dr No:149
1st Prize Rs.100000/- 284927
2nd Prize Rs.7000/- 89268
3rd Prize Rs.3500/-
44417 45778 76760 80591 84174
90191 91689 92210 92316 94279
4th Prize Rs.200/-
0715 2733 3036 3383 4652 7509 7957
8340 9229 9829
5th Prize Rs.100/-
2388 2415 2488 2755 5463 5898 7845
7923 8943 9351
6th Prize Rs.50/-
0086 1583 3146 4627 6345 7444 9380
0186 1840 3154 4633 6442 7483 9450
0230 1857 3175 4893 6611 7488 9554
0270 1885 3412 5109 6705 7497 9719
0280 1946 3474 5578 6744 7522 9800
0305 1973 3607 5660 6758 7530 9806
0390 2105 3721 5678 6786 7684 9824
0418 2197 3782 5693 7041 7703 9885
0470 2392 3969 5794 7132 7738 9919
0501 2397 4028 5834 7136 7879 9934
0743 2455 4078 5947 7147 8147
0873 2526 4126 6072 7193 8305
1207 2546 4314 6200 7259 8398
1387 2562 4353 6243 7318 8692
1431 2964 4482 6340 7392 8698

DAY - VAIRAM SERIES Dr No:8
1st Prize Rs.50000/- 781648
2nd Prize Rs.7000/- 54522
3rd Prize Rs.3500/-
40894 49114 51199 52847 55707
72618 77835 93420 94851 95619
4th Prize Rs.200/-
1454 1654 3532 3569 5245 5761 5860
6278 7065 7094
5th Prize Rs.100/-
0347 0384 3707 4841 6314 6459 7274
9165 9566 9827
6th Prize Rs.50/-
0132 1593 2960 4934 6120 7702 9355
0158 1811 3019 5019 6170 7860 9356
0202 1941 3033 5204 6282 8092 9408
0217 1969 3279 5235 6346 8115 9534
0275 2085 3528 5249 6471 8194 9592
0397 2146 3576 5283 6554 8286 9635
0465 2422 3730 5346 6600 8305 9656
0584 2439 4220 5351 6667 8328 9803
0615 2523 4246 5358 6697 8334 9988
0823 2526 4248 5621 7152 8852 9989
0862 2652 4324 5768 7197 8942
0999 2747 4330 5790 7329 8949
1135 2806 4641 5919 7469 9141
1419 2866 4732 5974 7611 9195
1568 2940 4883 6034 7662 9231

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:22/08/22

DAY - NALLANERAM SERIES Dr No:149
1st Prize Rs.50000/- 421275
2nd Prize Rs.7000/- 43241
3rd Prize Rs.3500/-
07175 08512 17269 21190 26386
28427 59241 71296 82033 90071
4th Prize Rs.200/-
0763 2640 4110 4667 4672 4927 5301
5568 6600 9790
5th Prize Rs.100/-
0201 0517 3493 4064 4768 5226 5785
6639 9028 9537
6th Prize Rs.50/-
0228 1996 3522 4809 6590 7672 9167
0403 2254 3595 5040 6599 7863 9210
0624 2334 3619 5044 6733 7955 9325
0642 2465 3725 5084 6767 8006 9412
0842 2544 3824 5199 6919 8064 9431
0910 2548 4253 5218 7075 8085 9451
0917 2660 4316 5239 7291 8193 9467
1077 2754 4389 5315 7322 8233 9491
1364 2773 4443 5339 7328 8526 9558
1438 2776 4487 5340 7355 8558 9673
1460 2881 4513 5713 7492 8775
1480 3039 4612 6082 7503 8897
1485 3057 4669 6140 7521 8910
1609 3512 4670 6249 7531 8985
1712 3516 4715 6544 7608 9164

DAY - MANI SERIES Dr No:8
1st Prize Rs.50000/- 155883
2nd Prize Rs.7000/- 64337
3rd Prize Rs.3500/-
00083 02149 16990 23472 37734
49791 59579 63454 84944 98953
4th Prize Rs.200/-
0030 0534 0939 2343 2565 2627 5421
7679 8950 9404
5th Prize Rs.100/-
0675 3087 3708 3966 4141 4524 4721
5807 9254 9954
6th Prize Rs.50/-
0016 1291 2961 5144 6674 7617 9250
0059 1546 3088 5276 6739 7801 9252
0359 1568 3184 5446 6752 7840 9276
0432 1589 3239 5470 6889 7873 9313
0489 1661 3326 5519 6963 8012 9397
0526 1791 3449 5595 6965 8361 9450
0628 1926 3700 5767 7022 8392 9663
0638 1946 3842 5768 7159 8573 9759
0681 2035 3878 5780 7177 8763 9813
0721 2327 3969 6058 7226 8792 9922
0755 2342 4006 6376 7238 8803
0966 2470 4140 6440 7243 8840
1062 2559 4234 6505 7286 8848
1221 2701 4389 6506 7363 9033
1286 2804 4587 6524 7401 9227

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:22/08/22

DAY - KUMARAN SERIES Dr No:149
1st Prize Rs.50000/- 533687
2nd Prize Rs.7000/- 28461
3rd Prize Rs.3500/-
01679 05761 42330 42685 44758
47358 66268 92312 92498 98190
4th Prize Rs.200/-
1848 2252 2644 3366 4041 4943 6102
6307 8842 9512
5th Prize Rs.100/-
1735 2520 3233 3459 5011 5246 5929
6762 7005 8983
6th Prize Rs.50/-
0051 1707 3544 5543 6487 7562 9353
0225 1730 3649 5696 6501 7672 9482
0259 1906 3721 5782 6574 7729 9604
0311 2016 3992 5835 6583 7842 9670
0869 2079 4015 5869 6613 8024 9685
0950 2113 4270 5898 6670 8029 9753
1053 2406 4460 5920 6735 8052 9802
1310 2491 4612 5972 6827 8352 9842
1401 2561 4689 6017 6910 8420 9859
1440 2616 4713 6171 6926 8610 9873
1486 2657 4928 6177 7115 8780
1600 2733 5077 6254 7218 8891
1606 2862 5196 6281 7370 8964
1655 2961 5409 6407 7430 9044
1684 3234 5484 6429 7460 9248

DAY - VISHNU SERIES Dr No:149
1st Prize Rs.50000/- 442570
2nd Prize Rs.7000/- 35475
3rd Prize Rs.3500/-
01201 16512 29323 33905 35292
40512 53149 71802 77674 81783
4th Prize Rs.200/-
0339 1093 2328 5717 5723 6005 7393
8439 8960 9220
5th Prize Rs.100/-
0243 1571 1583 2702 4943 5568 5850
7797 8233 8862
6th Prize Rs.50/-
0182 1614 3128 4562 5566 6805 8627
0321 1706 3239 4684 5684 6809 8691
0454 1727 3505 4723 5738 6819 8716
0531 2151 3545 4737 5739 6886 8936
0570 2186 3629 4890 5978 7022 9042
0639 2304 3782 4915 5981 7072 9071
0700 2306 3850 5103 6045 7410 9612
0767 2320 3889 5105 6126 7614 9715
0803 2440 3984 5233 6293 7758 9831
0811 2513 3992 5288 6368 8119 9878
0898 2604 4057 5304 6378 8221
1113 2679 4183 5325 6439 8330
1504 2867 4215 5327 6483 8416
1581 2969 4408 5387 6496 8450
1609 3026 4510 5476 6551 8512

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:22/08/22

DAY - SWARNALAXMI SERIES Dr No:149
1st Prize Rs.50000/- 583872
2nd Prize Rs.7000/- 61690
3rd Prize Rs.3500/-
15178 26785 37952 48261 48874
59411 61522 72644 83378 94338
4th Prize Rs.200/-
0327 1087 1673 1938 2952 3243 3362
5716 8427 9110
5th Prize Rs.100/-
0829 1632 2886 3502 3652 4160 4670
5232 5419 8509
6th Prize Rs.50/-
0028 1579 2917 4491 6262 7291 8788
0396 1630 2983 4521 6279 7354 8839
0540 1656 3275 4834 6351 7477 8877
0591 1674 3492 4845 6358 7572 8954
0604 1744 3645 4979 6454 7750 9338
0655 1932 3705 5285 6532 8000 9479
0906 1951 3814 5317 6617 8028 9500
0952 1954 3864 5485 6710 8078 9786
0983 2013 4061 5692 6849 8192 9792
1014 2372 4097 5715 6890 8216 9936
1031 2425 4261 5831 6902 8402
1260 2427 4288 5927 7018 8540
1425 2503 4431 5939 7153 8599
1525 2748 4432 6017 7221 8672
1534 2853 4490 6066 7239 8696

DAY - LION SERIES Dr No:8
1st Prize Rs.50000/- 193493
2nd Prize Rs.7000/- 82679
3rd Prize Rs.3500/-
14613 36277 36531 47119 47985
58475 69546 71698 82342 93391
4th Prize Rs.200/-
0462 0959 1231 2409 4253 5114 6112
6538 8908 8929
5th Prize Rs.100/-
1802 2600 3534 3729 4756 7342 8121
8931 9097 9594
6th Prize Rs.50/-
0140 1723 3073 4645 5981 7164 8932
0183 1824 3181 4714 6134 7202 9004
0388 1955 3390 4795 6164 7275 9054
0734 2067 3531 4839 6187 7307 9262
0763 2146 3688 4905 6424 7611 9323
0837 2319 3705 4960 6428 7909 9535
0968 2351 3854 5021 6498 7939 9641
1096 2357 4018 5301 6678 8022 9682
1101 2517 4029 5437 6681 8159 9811
1130 2518 4156 5573 6710 8165 9881
1430 2564 4168 5590 6717 8368
1509 2714 4258 5603 6746 8435
1517 2922 4377 5676 6860 8517
1589 2950 4420 5692 6911 8848
1642 2964 4532 5909 7039 8922

# లిక్కర్ స్కామ్‌తో నాకేం సంబంధం?

>> కెసిఆర్ ప్రమేయం ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. అందుకే ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులపై ఆరోపణలు వస్తున్నాయన్నారు. పంజాబ్‌లో లిక్కర్ సిండికేట్ చేసేందుకే కెసిఆర్ ఆ రాష్ట్రానికి వెళ్లినట్లుగా అనుమానం వస్తుందని, ఢిల్లీ ఒబెరాయ్ హోటల్‌లో ఏం జరిగిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు లిక్కర్ మాఫియాకు సంబంధించిన వ్యక్తులను కలిశారా లేదా అని ప్రశ్నించారు. లిక్కర్ మాఫియా ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వెళ్లింది నిజం కాదా అని ప్రశ్నించారు. లిక్కర్ మాఫియాలో కాంగ్రెస్ వ్యక్తులు కూడా ఉన్నట్లు తెలుస్తోందన్నారు. టిఆర్ఎస్,కాంగ్రెస్ కలిసే లిక్కర్ దందా చేస్తున్నారన్నారు. లిక్కర్ స్కామ్‌పై సమగ్ర విచారణ జరిపితే నిజాలు బయటపడతాయన్నారు. లిక్కర్ మాఫియాతో కెసిఆర్ కుటుంబ సభ్యులకు బినామీలు అయిన రామచంద్రం పిళ్లే, శరత్,సృజన్‌రెడ్డి, అభిషేక్‌లతో సంబంధాలు ఉన్నాయా లేవా అని ప్రశ్నించారు.

**కవిత ఇంటి ముట్టడికి బిజెవైఎం యత్నం,పోలీసుల అరెస్ట్**

ఢిల్లీలో వెలుగు చూసిన లిక్కర్ కుంభకోణం హైదరాబాద్‌లో ఉద్రిక్తలకు దారి తీసింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కెసిఆర్ తనయ కవిత ప్రత్యక్షంగా పాత్ర ఉందంటూ బిజెపి నేతలు ఆరోపణలు చేయడంపై స్వయంగా కవిత ఖండించారు. సోమవారం మధ్యాహ్నం కవిత మీడియా సమావేశం ముగిశాక అదే రోజు సాయంత్రానికి ఆమె ఇంటి ముట్టడికి బిజెపి యువజన విభాగం నేతలు యత్నించారు. బిజెవైఎం కార్యకర్తలు కవిత ఇంట్లోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బిజెవైఎం,పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఫలితంగా అక్కడి తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. చివరికి బిజెవైఎం కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

**ఎమ్మెల్సీ కవితపై ఆరోపణలు సరికాదు: మంత్రి ప్రశాంత్‌రెడ్డి**

డిల్లీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించి టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై బిజెపి నాయకులు ఆరోపణలు చేయడం సరికాదని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. కవితపై నిరాధారమైన వార్తలు సృష్టించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని స్పష్టం చేశారు. కేంద్రం వద్ద ఆధారాలు ఉంటే చట్టం ప్రకారం విచారణ చేపట్టాలని, కానీ కవిత వ్యక్తిగత ప్రతిష్టను దబ్బతీసే విధంగా వ్యవహరించొద్దని సూచించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కెసిఆర్ పోరాడుతున్నందునే కవితపై నిరాధారమైన వార్తలు సృష్టిస్తున్నారని, ఇలాంటి నీచమైన చర్యలకు పాల్పడితే తెలంగాణ ప్రజలే బిజెపికి బుద్ధి చెబుతారని ఆయన స్పష్టం చేశారు.

**అమరవీరుల స్తూపం వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం**

కవితపై బిజెపి నేతలు ఆరోపణలు చేయడాన్ని తప్పుపడుతూ టిఆర్ఎస్ నేతలు సోమవారం సాయంత్రం అమరవీరుల స్తూపం వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ తగల పెట్టారు. ఈ సందర్భంగా బిజెపి నేతల తీరును ఎండగట్టారు.

# కెసిఆర్ మూడో కూటమి 'లిక్కర్ ఫ్రంట్'

>> తెలంగాణలోని లిక్కర్ సామ్రాజ్యాన్ని పంజాబ్, ఢిల్లీ, బెంగాల్ రాష్ట్రాలకు విస్తరింపచేసుకునేందుకే పరస్పర చీకటి ఒప్పందాలు చేసుకున్నారని వ్యాఖ్యానించారు. రామచంద్రపిళ్లై, శరత్, సృజన్‌రెడ్డి, అభిషేక్‌లు కేసీఆర్ కుటుంబ బినామీలని ఆరోపించారు. లిక్కర్ స్కాంపై సీబీఐ విచారణజరుపుతోందని, త్వరలోనే కుటుంబ బండారం బయటపడుతుందని స్పష్టంచేశారు. తన కుటుంబ సభ్యులపై ఆరోపణలు వస్తే ట్విట్టర్ టిల్లు ఎక్కడికి పోయిండు..? ఢిల్లీ లిక్కర్ దందాలో కాంగ్రెస్‌పార్టీ నేతలకు కూడా హస్తం ఉందని, టీఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీలు కలిసే లిక్కర్ దందా చేస్తున్నాయని, శరత్ ఎవరి బంధువు..? టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు వాటా ఉందని, ఇద్దరూ పంచుకుంటున్నారని, కేసీఆర్ కుటుంబ సభ్యులకు ప్రమేయం ఉందా లేదా సీఎం సమాధానం చెప్పాలన్నారు. అమిత్‌షాకు చెప్పులందించడంపై టీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు చేస్తున్న దుష్ప్రచారంపై ధ్వజమెత్తారు. తనపై చిల్లరగాళ్లు చేసే ఆరోపణలు పట్టించుకోను అన్నారు. అమిత్‌షా పెద్దాయన, గురువు, తండ్రిలాంటి వాడని, చెప్పులందిస్తే తప్పేముంది..? గురుద్వారాలో చెప్పులు శుభ్రం చేస్తాం. ఇందాక పాదయాత్రలో ఓ పెద్దావిడ పోలియోతో ఇబ్బందిపడుతుంటే చెప్పులు తొడిగా తప్పేముంది అన్నారు. అయినా అమిత్‌షా, మోదీలను కలిసేందుకు, వారిని టచ్ చేసేందుకు ఎంతోమంది ఎదురుచూస్తుంటారని, ఎందుకంటే వారిని స్పృశిస్తే దేశభక్తి ఎక్కువతదన్నారు. ఎంతో ధైర్యం కలుగుతుందన్నారు. కలెక్టర్లు కేసీఆర్ కాళ్లు మొక్కారు, దన్ని ఏమనాలి, కేసీఆర్‌ను ముట్టకోవడానికే భయపడతారు. అదే కేసీఆర్‌ను తాకితే ఏమొస్తది.. మందు, సిగరేట్ వాసన్న తప్ప అని ఎద్దేవా చేశారు. లిక్కర్ దందాపై సీబీఐ విచారణ చేస్తుందని, ఈస్కాంలో కేసీఆర్ కుటుంబం దోషులుగా తేలుతారని, అమిత్‌షా-జూనియర్ ఎన్‌టీఆర్ కేవలం త్రిపుల్‌ఆర్ సినిమా పై మాత్రమే కలిశారని, జూనియర్ ఎన్‌టీఆర్ నటనకు ముగ్దుడై మాత్రమే కలిశారని, కేసీఆర్‌ది అంతా మేకపోతు గాంభీర్యం అన్నారు. మునుగోడు భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన మునుగోడు ప్రజలు బీజేపీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు బీజేపీ వైపు ఉన్నారనే విషయం అర్థమైందని, కేసీఆర్ సభ ఫెయిల్ అయ్యిందన్నారు.



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో సమావేశమైన ఎపి సిఎం జగన్

# రేవంత్ వల్లే కాంగ్రెస్ నాశనం

>> కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరు కావాలంటూ ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశించినప్పటికీ సాయంత్రం హైదరాబాద్‌కు తిరిగి వచ్చేశారు. సోనియాగాంధీ నివాసంలో ప్రియాంకగాంధీ, కెసి వేణుగోపాల్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రానికి చెందిన రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మధుయాష్కి, శ్రీధర్‌బాబు, భట్టి విక్రమార్క, జీవన్‌రెడ్డితో పాటు పలువురు సీనియర్లు హాజరు అయ్యారు. ఉదయం వరకు ఢిల్లీలో ఉన్న సాయంత్రం హైదరాబాద్‌కు వచ్చారు. ఉదయం సైతం సమావేశాలు హాజరు కావడం, సాయంత్రం హాజరు కాకపోవడంపై హైకమాండ్ సైత ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్‌పై సంచలమైన వ్యాఖ్యలు చేశారు. దీంతో మరోసారి కాంగ్రెస్ నేతలో మధ్య బీకర వర్గ విబేదాలకు బయటకు వచ్చాయి.

**సోనియాగాంధీకి కోమటిరెడ్డి లేఖ**

హైకమాండ్‌తో జరిగిన భేటీకిఎందుకు హాజరు కాలేదనే అంశంపై పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీకి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లేఖ రాసారు. హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో దిగిన వెంటనే కొత్తడిమాండ్‌ను తీసుకుని వచ్చారు. తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్‌గా ఉన్న మణికం ఠాగూర్‌కు అనుభవం లేదని, కమలనాత్ లాంటి సీనియర్ నేతలను ఇంచార్జ్‌గా నియిమంచాలన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకుని టిపిసిసి చీఫ్‌గా ఉన్న రేవంత్‌రెడ్డిని మార్చి ఆ స్థానంలో మరొకరిని నియమించాలని సూచించారు. అలా చేయని పక్షంలో తెలంగాణాలో కాంగ్రెస్ బతికే అవకాశం లేదని వ్యాఖ్యానించారు. ఎంపిగా ఉన్న తనకు కనీస సమచారం లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ తరహా చర్యలతో తనను ఉద్దేశ్యపూర్వకంగానే అవమానిస్తున్నారన్నారన్నారు. మణికం ఠాగూర్ దొంగనాటకాలు ఆడుతున్నారన్నారు. నేను పార్టీ మారే ప్రసక్తే లేదని లేఖలో పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

**23-8-2022 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి మఖ
ద్వాదశి పూర్తి; ఆరుద్ర ఉ.11-13
వర్జ్యం రా.12-31 ల 2-17
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ప్రయాణం లాభిస్తుంది. చిరు వ్యాపారులకు రుణాలు మంజూరు.

**వృషభం:** తీర్థ యాత్రలు చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మిథునం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. నూతన వాహన యోగం.

**కర్కాటకం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి.

**సింహం:** వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కన్య:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు. గృహ ప్రాప్తి.

**తుల:** శత్రువులు మిత్రులవుతారు. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృశ్చికం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. ఆలోచనలు ఫలిస్తాయి.

**మకరం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. చర్చలు వాయిదా.

**కుంభం:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు చక్కబెట్టుకుంటారు.

**మీనం:** శుభకార్యాలకు హాజరవుతారు. రియల్ ఎస్టేట్ రంగంలోనివారికి బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రంలో తాజా కేసులు 345

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 22:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 345 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,32,219పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 23,780మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,72,01,721మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,25,356మంది కోలుకోగా (99.18శాతం) సోమవారం 146 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 2752కు చేరింది. సోమవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 146కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# నన్నుకూడా అరెస్టు చేస్తారేమో?: కేజ్రీవాల్

**అహ్మదాబాద్, ఆగస్టు 22:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివరిలో జరగనున్న వేళ అక్కడ తమ సత్తా చాటేందుకు ఆప్‌నేతలు పావులు ముమ్మరంగా కదుపుతున్నారు. కొన్ని నెలల కాలంలోనే కేజ్రీవాల్ ఐదుసార్లు గుజరాత్‌పర్యటనకువెళ్లారు. ఇందులోభాగంగా సోమవారం గుజరాత్‌లో ఆయన మాట్లాడుతూ సిసోడియా ప్రపంచంలోనే గొప్ప విద్యాశాఖ మంత్రి అని కొనియాడిన కేజ్రీవాల్ ఆయన ఫోటో న్యూయార్క్‌టైమ్స్‌లో ప్రచురితం అయిన అంశంప్రస్తావించారు. భారత రత్నతో గౌరవించాల్సిన కేంద్రం ఆయనపై కేసులుపెట్టి వెంటాడుతోందని విమర్శించారు. ఇది మీకు సిగ్గనిపించడంలేదా అని ప్రశ్నించారు.
మూడునాలుగురోజుల్లో మనీశ్ సిసోడియా అరెస్టు కావచ్చని తెలుస్తోందని, ఎవరికి తెలుసు. గుజరాత్ ఎన్నికలకోసమే ఇదంతాచేస్తున్న కేంద్రం త్వరలో నన్ను అరెస్టుచేసినా ఆశ్చర్యంలేదని వెల్లడించారు.

# భారీ పోలీసు పహారాలో ముగిసిన స్వాతంత్ర్య వజ్రోత్సవాలు

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: దేశ స్వాతంత్ర వజ్రోత్సవాలను పురస్కరించుకుని నగరంలోని ఎల్‌బి స్టేడియంలో సోమవారం ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన ముగింపు వేడుకలు భారీ పోలీసు పహారా మధ్య ప్రశాంతంగా ముగిశాయి. 15 రోజులు వజ్రోత్సవాలకు సంబంధించిన కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుండడ ం తెలిసిందే. ఇందులో భాగంగా అనేక రకాల కార్యక్రమాలను సర్కారీ విభాగాలు నిర్వహించడం విదితమే. విద్యార్థులను, స్వచ్ఛంద సంస్థలను, ప్రజా సంఘాలు, మ హిళా సంఘాలు, యువజన సంఘాలను ఇందులో భాగస్వామ్యం చేసిన సర్కారు వారికి ఈ కార్యక్రమాల బాధ్యతలలో పాలుపంచుకునేలా చేసింది. పంద్రాగస్టు నాడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల అందరి ఇళ్లపై జాతీయ పతాకాలను ఎగుర వేయడం ఇందులో భాగంగానే జరిగింది.

కాగా వజ్రోత్సవాల ముగింపు వేడుకలు ఎల్‌బి స్టేడి యంలో ఘనంగా నిర్వహించేందుకు ముందుగానే నిర్ణయించిన సర్కారు ఇందుకోసం భారీగా సన్నాహాలు చేబట్టింది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి కనీసం లక్ష మందిని ఈ కార్యక్రమానికి వచ్చేలా చూసేందుకు వీలుగా ఆర్టీసీ బస్సులను, ప్రైవేటు బస్సులను ఏర్పాటు చేసింది. సర్కారు ఏర్పాట్లకు తగినట్లుగానే అన్ని ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు ఎల్‌బి స్టేడియంలో జరిగిన వజ్రోత్సవాలకు తరలివచ్చారు. మధ్యాహ్నం నాలుగు గంటల సమయంలో

## ఎల్‌బి స్టేడియం పరిసరాల్లో ట్రాఫిక్‌జాం

వేడుకలు మొదలవగా అంతకు ముందుగానే ప్రజలు స్టేడియంలోకి వచ్చారు. స్టేడియంలో ఎలాంటి తొక్కిసలాట జరగకుండా వుండేందుకు వీలుగా పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఏ ఏ జిల్లాల వారు స్టేడియంలోని ఏ ఏ గేట్ల నుంచి వెళ్లాలి...? ఎక్కడ కూర్చోవాలి...? వేడుకలు ముగిసిన తరువాత ఏ మార్గం నుంచి బయటకు రావాలి...? అనే అంశాలపై పో లీసులు జాగ్రత్తలు తీసుకున్నారు.

ఈ వేడుకలకు మహిళలతో పాటు విద్యార్థులు భారీగా తరలిరావడం గమనార్హం. కాగా ఈ వేడుకల్లో పాల్గొనేందుకు సిఎం కెసిఆర్ నా లుగున్నర గంటల తరువాత వచ్చి ఏడు గంటల వరకు వున్నారు. సిఎంతో పాటు మంత్రులు, ఎంఎల్‌ఎలు, అధికారులు పాల్గొనగా వీరి కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన వేదిక వద్ద కమాండోలు పహారా కాశారు.

ఇక ఈ కార్యక్రమంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా వుండేందుకు పోలీసులు స్టేడియం లోపల బయట భారీ ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేసి అడుగడుగునా తనిఖీలు చేబట్టారు. మరోవైపు ఈ వేడుకలు సాఫీగా సాగేందుకు వీలుగా స్టేడియం బయట ట్రా ఫిక్ ఆంక్షలను విధించడం తెలిసిందే. మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించినా కార్యక్రమం ముందుగానే ముగియడంతో ఎనిమిది గంటల తరువాత ఆంక్షలను తొలగించారు.

మధ్యాహ్నం మూడు గంటల తరువాత ఆంక్షలను అమలు చేశారు. వజ్రోత్సవాలకు రాష్ట్ర వ్యాప్తంగా అ న్ని ప్రాంతాల నుంచి భారీగా ప్రజలు తరలిరావడంతో ఎల్‌బి స్టేడియంతో పాటు అబిడ్స్, బషీర్‌బాగ్, పోలీసు కంట్రోల్ రూం, నాంపల్లి, రవీంద్ర భారతి చౌరస్తాలలో కొంతసేపు ట్రాఫిక్ జాం ఏర్పడింది. ఈ మార్గాలలో పోలీసులు ముందుగానే వాహనాలను మళ్లించడంతో దీనివల్ల పెద్దగా సమస్య తలెత్తలేదు.



## అమిత్ షా, జూనియర్ ఎన్టీఆర్ మధ్య సినిమాల గురించే చర్చ

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రముఖ సినీనటుడు జూనియర్ ఎన్టీఆర్ భేటీ కావడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. ఈ నేపథ్యంలో వీరిద్దరి భేటీపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు. దాదాపు 45 నిమిషాలపాటు సాగిన సమావేశంలో ఇద్దరి మధ్య సినిమాల గురించి మాత్రమే చర్చ జరిగిందన్నారు. సీనియర్ ఎన్టీఆర్ రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడుకున్నారన్నారు. టీడీపీని ప్రజల్లోకి తీసుకుని వెళ్లిన వైనంపై ఇద్దరి మధ్య చర్చకు వచ్చిందన్నారు.

## ములుగు ఫారెస్ట్ కాలేజీలో అధ్యాపక పోస్టులకు నోటిఫికేషన్

### సెప్టెంబర్ 6 నుంచి 27 వరకు దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ కోసం మరో నోటిఫికేషన్ వెలువడింది. ములుగు జిల్లాలోని గల ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో అధ్యాపక పోస్టుల భర్తీకి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. దరఖాస్తులను సెప్టెంబర్ 6 నుంచి 27 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్లు కమిషన్ కార్యదర్శి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేరుగా గానీ, రిజిస్టర్డ్ పోస్టు ద్వారా అయితే సెప్టెంబర్ 6 నుంచి 30 స్వీకరించనున్నట్లు ప్రకటించారు. ప్రొఫెసర్ పోస్టులు 2, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు 4, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 21 భర్తీ చేయనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ నంబర్ 10/2022ను సోమవారం జారీ చేశారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అమిత్‌షా కాళ్ల దగ్గర తాకట్టుపెట్టిన బండి

### పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: మునుగోడులో నిర్వహించిన సభలలో సిఎం కెసిఆర్, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు ఇద్దరు సామాన్య ప్రజల గురించి మాట్లాడలేదని, ఎంతసేపు రాజకీయం గురించి మాట్లాడారని పిసిసి



సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ధ్వజమెత్తారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంత సేపు రాజకీయం గురించి మాట్లాడారన్నారు. బండి సంజయ్ అమిత్ షా చెప్పులు మోయడం, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని బండి సంజయ్ అమిత్ షా కాళ్ల దగ్గర పెట్టారన్నారు. ఎంపిగా ఉండి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ చెప్పులు మోయడం ఏమిటన్నారు. అత్యధికులు బీసీలు కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేశారన్నారు. బీసీల గురించి మాట్లాడే అర్హత బిజెపి నాయకులకు లేదన్నారు. చెప్పులు మోసి బీసీల ఆత్మగౌరవం కించపరిచారన్నారు. అమిత్ షా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చెప్పులు మోసినందుకు బండి సంజయ్ ముక్కునేలకు రాసి క్షమాపణ కోరాలి. దేశంలో ప్రభుత్వం అంబానీ, ఆదానీ చేతుల్లో నడుస్తుందన్నారు. మునుగోడులో బిజెపికి ఓటు వేసినా, టిఆర్‌ఎస్ ఓటు వేసినా సామాన్యులకు న్యాయం జరగదన్నారు. మునుగోడులో కాంగ్రెస్ ఓటు వేస్తేనే సామాన్యప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి మాట్లాడుతూ బిజెపి, టిఆర్‌ఎస్ బహిరంగ సభలు రెండు రాజకీయాలు మాత్రమే తిరిగాయన్నారు. సామాన్య ప్రజల సమస్యలు ఒక్కరూ ప్రస్తావించడం లేదన్నారు. రుణమాఫీ జరగని విషయం ప్రజలు మరిచిపోలేదన్నారు. బిజెపి గెలిస్తే మోటార్లకు మీటర్లు పెడతారని చెప్పడం ఇప్పుడు కొత్త కాదన్నారు. సెంటిమెంట్‌తో ఓట్లు వేయించుకోవాలని, కెసిఆర్ చూస్తున్నారు. మునుగోడులో గెలిస్తే ఏం చేస్తామని కెసిఆర్ కానీ అమిత్ షా కానీ చెప్పలేదన్నారు. ఒకరిపై ఒకరు విమర్శలకు పరిమితం అయ్యారన్నారు. బిజెపి, టిఆర్‌ఎస్ ఎన్నికల హామీల అమలు ప్రస్తావన లేదన్నారు. టిఆర్‌ఎస్‌కు ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లే అన్నారు. బిజెపికి ఓటు వేస్తే టిఆర్‌ఎస్‌కు వేసినట్లే అన్నారు. మద్దతుగా టిఆర్‌ఎస్ నేతల పేర్లు వినిపిస్తున్నాయన్నారు. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ కాంగ్రెస్‌పై దిగజారుడు మాటలు సరికాదన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ లేకుంటే తెలంగాణ వచ్చేదా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకుంటే కెసిఆర్ ఎక్కడ ఉండేవాడు అన్నారు రాష్ట్రంలో ప్రతి స్కాంలో టిఆర్‌ఎస్ నాయకులు ఉన్నారన్నారు. మేము నోరు తెరిస్తే కెసిఆర్ కంటే ఎక్కువ మాట్లాడ తామన్నారు.

## పోక్సో కేసులో నిందితులకు ఉరిశిక్ష విధించాలి

### తిరుపతి ప్రసూతి ఆస్పత్రిలో బాలికను పరామర్శించిన మహిళా కమిషన్ సభ్యురాలు

తిరుపతి,ఆగస్టు 22 ప్రభాతవార్తప్రతినిధి: తిరుపతిజిల్లా తిరుపతి నగరంలోని ఎంఆర్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో అభంశుభంఎరుగని 14ఏళ్ళ బాలికను మాయమాటలతో మద్యం మత్తులో నమ్మించి అత్యాచారం చేసిన కామాంధులకు ఉరిశిక్ష విధించాలని మహిళా కమిషన్ సభ్యురాలు గజ్జలలక్ష్మి డిమాండ్ చేశారు. పసిబిడ్డలను, యువతులను చెరపట్టి బెదిరింపులకు గురిచేసి, లొంగదీసుకోవడం పరిపాటిగా మారిందన్నారు. తిరుపతి నగరంలోని ఎంఆర్‌పల్లి పరిధిలో 14ఏళ్ల బాలికపై అత్యాచారం చేసిన ఇద్దరు నిందితులను కఠినంగా శిక్షించాలని ఆమె కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి బాధిత బాలికకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలబడటానికి చూస్తామని హామీ ఇచ్చారు. మహిళలు సమస్యలు ధైర్యంగా ఎదుర్కోవాలని, ఎలాంటి భయాందోళనలకు ,బెదిరింపులకు గురి కావద్దని ఆమె కోరారు. దిశ యాప్‌ను యువతులు, మహిళలు ఆపదసమయంలో వినియోగించుకుని రక్షణ పొందాలని లక్ష్మి సూచించారు.

# సిఎం కెసిఆర్‌కు నిజం చెప్పకూడదనే శాపం ఉంది!

- నిజం చెబితే అతని తల వెయ్యి ముక్కలైతదట
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావుకు నిజం చెప్పకూడదనే శాపం ఉందని, నిజం చెబితే అతని తల వెయ్యి ముక్కలైతదట అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. సిఎం కెసిఆర్‌పై బండి సంజయ్ మండి పడ్డారు. కెసిఆర్ ఏనాడూ ఒక్క నిజం చెప్పరని, నోరు విప్పితే అన్ని అబద్దాలు అన్నారు. చేసేవన్ని మోసాలే, తడి బట్టతో గొంతు కోసే రకం అన్నారు. అబద్దాల ప్రచారానికి కేరాఫ్ అడ్రస్‌గా అయిన గోబెల్స్ బతికుంటే తనను మించిన అబద్దాలు ఆడేటోడు కూడా ఉన్నారని కెసిఆర్ చూసి ఆశ్చర్యపోయేవాడు అన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టాల్సిన అవసరమే లేదని బిజెపి తెలంగాణ శాఖ నిరూపిస్తుందని, అందుకు తగ్గ ఆధారాలు చూపిస్తామన్నారు. బిజెపి వస్తే మన బాయికాడ మీటర్లు పెడ్తదని రైతులను కెసిఆర్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారన్నారు. ఇప్పటికే దేశంలో 17 రాష్ట్రాలోని బిజెపి, ఎన్‌డిఏ ప్రభుత్వం ఉన్నది అక్కడ రైతులను ఇబ్బంది పెడుతున్నట్లు ఆధారాలు కెసిఆర్ చూపించగలరా? అన్నారు. మోటార్లకు మీటర్లకు మీటర్లు పెట్టాలని కెసిఆర్ ఆలోచన వెనుక పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టాలని కెసిఆర్ ఆలోచన వెనుక పెద్ద కుట్ర దాడి ఉందన్నారు. ఉచిత కరెంటు ఇయ్యడం కెసిఆర్‌కు చేతగావడం లేదన్నారు. ఎందుకంటే రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసిందన్నారు. ప్రభుత్వం దగ్గర పైసలు లేవని, జీతాలియ్యడానికి పైసలు లేవని, ఇక ఫ్రీగా కరెంటు ఎట్లా ఇచ్చేదని తలపట్టుకున్నారన్నారు.



వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాల్సిన అవసరం లేదన్నారు. కేంద్ర చేసిన చట్టంలో యాక్ట్ కాపిలో స్పష్టంగా ఉందన్నారు. అందులోని పేరా 4.5లోన చాలా క్లియర్‌గా కేంద్రం చెప్పిన మాట అన్నారు. అయినా గ్లోబెల్స్‌కు వారసుడైనా కెసిఆర్ అబద్దాలకు తెగబడుతున్నాన్నారు. 24గంటలకు ఫ్యాన్లు, లైట్లు వేసుకుని ఇంట్లో కూసునే పరిస్థితి ఉన్నదా? మీరు నెలనెల ఇస్తున్న కరెంటు బిల్లులు మోత చూసి స్విచ్చులు ఆన్ చేయాలంటేనే తెలంగాణ ప్రజలకు వణుకుతున్నాన్నారు. కరెంటు చార్జీలు పెంచింది కెసిఆర్ కాదా అన్నారు. కరెంటు కొనుగోలు పేరుతో రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల వద్ద రూ.50వేల కోట్ల అప్పు చేసినారన్నారు. ఇప్పుడు అప్పు తీర్చకపోతే రాష్ట్రంలోని డిస్కంలన్ని కుప్పకూలే పరిస్థితి ఏర్పడిందన్నారు. దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఇదే విధమైన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై గ్లోబల్స్ ప్రచారంచేసి రైతులను మభ్యపెట్టారని చూశారన్నారు. కమ్యునిస్టులు, ఎర్రగులాబీలు మారి కెసిఆర్ చంకన చేరారన్నారు. బిజెపిని ఓడిస్తేను తమకు మనుగడ ఉంటుందనే భావనతో కాంగ్రెస్ నేతలు టిఆర్‌ఎస్ కోవర్టులాన మారిపోయింద్రు అన్నారు. 2018లో ఇంకో ఆరు నెలల్లో ఎన్నికలు ఉన్నాయనంగా కెసిఆర్ ఎందుకు ముందస్తు ఎన్నికలు తీసుకుని వచ్చారన్నారు.

# ఎమ్మెల్సీ కవిత నివాసం ముట్టడికి బిజెవైఎం యత్నం.. అడ్డుకుని అరెస్ట్

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ కవిత ఇంటి ముట్టడికి సోమవారం బిజెవైఎం కార్యకర్తలు యత్నించారు. బంజారాహిల్స్ రోడ్‌నెంబర్ 14లోని కవిత ఇంటివద్దకు భారీగా చేసుకుని ధర్నాకు యత్నించారు. దీంతో వారిని పోలీసులు అడ్డుకుని, అరెస్ట్ చేసేందుకు పోలీసులు యత్నించడంతో రోడ్డుపై బైఠాయించి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు ఎన్.గౌతమ్‌రావు మాట్లాడుతూ లిక్కర్ స్కాంపై రాష్ట్ర సర్కార్ విచారణ చేపట్టాలన్నారు. ఢిల్లీస్కామ్‌లో కవిత పేరు వినిపిస్తున్నందున దీనికి నైతిక బాధ్యత వహించి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలన్నారు. ఒవైపు రాష్ట్రంలో మద్యం ఏరులైపారుతుంటే ..ఢిల్లీ లిక్కర్ టెండర్లలో కవిత అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. శాంతియుతంగా నిరసన తెలుపునున్న తమను పోలీసులు దారుణంగా కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.కాగా అప్పటికే అక్కడి చేరుకున్న పలువురు జాగృతి, టిఆర్‌ఎస్ కార్యకర్తలు బిజెపివైఎం కార్యకర్తలతో వాగ్వాదానికి దిగారు. దీంతో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పోలీసులు వారిని చెదరగొట్టి స్టేషన్‌కు తరలించారు.

# రాష్ట్రంలో భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి

### జాతీయ ఫిషర్‌మన్ నూతన చైర్మన్ ఫర్నేండో సహాకరిస్తాం: మెట్టు సాయికుమార్

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: తెలంగాణలో భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని జాతీయ ఫిషర్మెన్ నూతన చైర్మన్ ఫర్నేండో



అన్నారు. సోమవారం న్యూఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయంలో జాతీయ ఫిషర్మెన్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ నుంచి చైర్మన్ మెట్టు సాయికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణాలో భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దీనికి సహాకరిస్తామని మెట్టు సాయికుమార్ తెలిపారు. తెలంగాణ మత్స్యకారులను టిఆర్‌ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందని సాయికుమార్ అన్నారు. ఎన్నో సార్లు హామీలు ఇచ్చినప్పటికీ వాటిని అమలు చేయడం లేదన్నారు. ఎన్నికల ముందు హామీలు ఇవ్వడం తప్ప నెవరేర్చేది లేదన్నారు.

# ఎంసెట్ ఇంజినీరింగ్ వెబ్‌ఆప్షన్లు ఆలస్యం!

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: తెలంగాణ ఎంసెట్-2022 ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ వెబ్ ఆప్షన్లు ఆలస్యం కానున్నాయి. నేటి(మంగళవారం) నుంచి ప్రారంభం కావల్సిన వెబ్ ఆప్షన్లు రెండు రోజులు ఆలస్యం అయి 25 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వెబ్ ఆప్షన్లు ఆలస్యం కావడానికి .. సోమవారం సాయంత్రం వరకు రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు గుర్తింపు రాకపోవడం ఒక కారణమైతే.. ప్రభుత్వం ఇప్పటి వరకు రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీలకు ఫీజులను నిర్ణయించ పోవడం మరొక కారణం. ప్రధానంగా ఈ రెండు కారణాలతో నేటి నుంచి ప్రారంభం కావల్సిన ఎంసెట్ ఇంజనీరింగ్ వెబ్ ఆప్షన్లు ఆలస్యం కానున్నట్టు తెలుస్తోంది. జ్యేఎన్‌టీయూ పరిధిలో ఉన్న 145 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల తనిఖీలను సోమవారం సాయంత్రం వరకు నిర్వహించారు. వాటికి సంబంధించిన తనిఖీల నివేదికలను పూర్తి చేయడానికి మరో రెండు రోజులు పట్టే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఏ కాలేజీల సౌకర్యాలు ఎలా ఉన్నాయి.. ఏ కాలేజీల్లో బోధన, బోధనేతర సిబ్బంది ఎంత మంది ఉన్నారు.. ఏ కాలేజీల్లో ఎన్ని సీట్లు ఉన్నాయి.. తనిఖీల అనంతరం ఎన్ని సీట్లకు అనుమతులు ఇవ్వనున్నారు అనేది రెండు రోజుల్లో తనిఖీల నివేదిక ఆధారంగా తేలనుంది. ఎన్ని కాలేజీలకు అనుబంధ గుర్తింపు ఇస్తారో తెలిస్తే.. వాటిలో సీట్లు ఎన్ని అనేది తెలుస్తుంది. వీటికి తోడు రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు ప్రభుత్వం ఫీజులను నిర్ణయించాల్సి ఉంది. కానీ సోమవారం (22సాయంత్రం) వరకు కూడా ఫీజులను నిర్ణయించలేదు. ప్రధానంగా ఈ రెండు కారణాలతో నేటి నుంచి ప్రారంభం కావల్సిన ఎంసెట్ ఇంజనీరింగ్ వెబ్ ఆప్షన్లు ఆలస్యం కానున్నాయి.

> 25 నుంచి ప్రారంభమయ్యే అవకాశం
> ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల తనిఖీలను
> పూర్తి చేసిన జెఎన్‌టియు, రెండు రోజుల్లో నివేదిక
> నేటి నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభం

**నేటి నుంచి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్**

రాష్ట్రంలో ఎంసెట్ ఇంజనీరింగ్ వెబ్ కౌన్సెలింగ్ ఆదివారం నుంచి ప్రారంభమయిన విషయం తెలిసిందే. మొదటి రోజు 16,428 మంది ఫీజు చెల్లించి.. స్లాట్ బుక్ చేసుకున్నారు. 29 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం ఉంది. 23 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్లు ప్రారంభం కానున్నాయి.

# అక్టోబర్‌నెల ఆర్జితసేవా టిక్కెట్లు రేపు ఆన్‌లైన్‌లో విడుదల

తిరుమల,ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి: అఖిలాండ కోటిబ్రహ్మాండనాయకుడు...కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి రోజువారీగా, వారాంతప సేవలుగా నిర్వ హించే సేవాటిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం విడుదల చేస్తోంది. రానున్న అక్టోబర్‌నెలకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో, కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే



ప్రాతిపదికన వర్చువల్ విధానంలో భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆర్జితసేవలు గత ఏప్రిల్ 1నుంచి పున:ప్రారంభించిన విషయం విదితమే. సామాన్యభక్తులు దేవదేవుని దర్శనార్థం సేవా టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు వీలుగా ఈనెల 24వతేదీ బుధవారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో ఆర్జితసేవాటిక్కెట్లు విడుదల చేస్తు న్నారు. ఈ సేవాటిక్కెట్లలో ఆన్‌లైన్ లక్కీడిప్ నమోదుకు అదేరోజు మధ్యాహ్నం 2గంటలకు మొదలవుతుంది. ఇక వర్చువల్ ఆర్జితసేవాటిక్కెట్లు కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్రదీపాలంకారసేవా టిక్కెట్ల కోటా 24న సాయంత్రం 4గంటలకు విడుదల చేస్తారు. భక్తులు "తిరుపతిబాలాజీ.ఎపి.జివోవి,ఇన్"వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి. కోవిడ్ 19 నిబంధనలు పాటిస్తూ ఆయా సేవలకు భక్తులను అనుమతినిస్తారు.

**ఆర్జితసేవల టిక్కెట్లు బుకింగ్ ఇలా**

తిరుమల ఆలయంలో శ్రీవారికి జరిగే సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళపాదపద్మారాధన, నిజపాద దర్శనం టిక్కెట్లను ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధా నంలో కేటాయిస్తారు. ఈ సేవలను బుక్‌చేసుకునేం దుకు 24వతేదీ ఉదయం 10గంటల నుంచి 26వ తేదీ ఉదయం 10గంటలవరకు గృహస్థులు ఆన్ లైన్‌లో నమోదు చేసుకోవాలి. ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో గృహస్థులకు టిక్కెట్ల కేటాయింపు జరుగుతుంది. టిక్కెట్లు పొందినవారి జాబితాను 26వతేదీ మధ్యాహ్నం వెబ్‌సైట్‌లో పొందుపరు స్తారు. అలాగే గృహస్థులకు ఎస్‌ఎంఎస్,ఈ మెయిల్ ద్వారా తెలియజేస్తారు.

ప్రత్యేక పర్వదినాల్లో ఆర్జితసేవలు రద్దుచేయబడు తుంది. అక్టోబర్‌నెలకు సంబంధించి లక్కీడిప్‌లో, వర్చువల్‌విధానంలో ఎన్ని టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయనేది 24వతేదీ తెలుస్తుంది.

# కెమికల్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం

## ఏడుగురు కార్మికులకు తీవ్రగాయాలు.. ముగ్గురి పరిస్థితి విషమం

హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), ఆగస్టు 22, ప్రభాతవార్త: జీడిమెట్ల పారిశ్రామిక వాడలో కెమికల్ కంపెనీలో జరిగిన అగ్నిప్రమాదంలో ఏడుగురు కార్మికులు తీవ్ర గాయాలకు గురికాగా అందులో ముగ్గురి పరిస్థితి మిషమంగా వుంది. పారిశ్రామికవాడలోని శ్రీధర ఫార్మా కంపెనీలో సోమవారం ఉదయం చోటుచేసుకున్న ఈ అగ్ని ప్రమాదంలో మంటలు ఉవ్వెత్తున ఎగిసి పడుతుండ టంలో రెండు ఫైర్ ఇంజన్లద్వారా మంటలను అదుపులలోకి తెచ్చేందుకు అధికారులు విశ్వప్రయత్నం చేస్తున్నారు. సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని శ్రీధర ఫార్మాకంపెనీలో సోమవారం ఉదయం ఎనమిది గంటలకు కార్మికులు సుమారు పదిమంది వరకు పనిచేస్తున్నారు. అయితే పనిలో నిమగ్నమైన ఒక గంటలోపే పెద్దఎత్తున మంటలు అంటుకున్నాయి. దీనిని గమనించిన కంపెనీలోని ఇతర కార్మికులు బయటకు పరుగులు తీశారు. మొత్తం ఏడుగురు కార్మికులు గాయాలకు గురికాగా ఇందులో ముగ్గురు కార్మికులకు తీవ్రమైన గాయాలకు గురయ్యారు. జమీల్, నర్సింహ్మారావు, శంకర్‌లకు మంటలు అంటుకోవడంతో వీరి పరిస్థితి ఆందోళనకరంగా వుంది. కార్మికులు లక్ష్మన్‌నాయుడు, కృష్ణారెడ్డి, వెంకట్, రమణారెడ్డిలకు గాయాలు కాగాస్థానికంగా గల ఒ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కంపెనీలో ఐదు రియాక్టర్లు వుండటంతో అగ్నిప్రమాదంలో రియాక్టర్లకు కూడా మంటలు అంటుకుని ఒక్కసారిగా ఎగిసిపడ్డాయి. దీనితో అగ్నిమాపక సిబ్బంది రెండు అగ్నిమాపక ఇంజన్లలో ఎగిసిపడుతన్న మంటలను అదుపులోకి తెచ్చేందుకు యత్నిస్తున్నారు. శ్రీధర కమికల్ కంపెనీలో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో చుట్టుపక్కల కంపెనీలను ముందుజాగ్రత్తగా చర్యలు తీసుకుంటూ వారిపై మంటలు వ్యాపించకుండా తగు ముందుజాగ్రత్తలు తీసుకుంటూ కార్మికులకు దూరంగా పంపుతున్నారు.



అగ్నిప్రమాదంతో పోలీసులు, పారిశ్రామిక విభాగం అధికారులు రంగంలోకి దిగి శ్రీధర కంపెనీలో మంట లను అదుపులోకి తెస్తుండటంతో పాటు ఇతర కంపెనీలకు ప్రమాదం విస్తరించకుండా ముందుజాగ్రత్త చర్యలను ముమ్మరం చేస్తున్నారు. మొత్తం నాలుగు ఫైర్‌ఇంజన్లతో పాటు ప్రైవేట్ ట్యాంకర్లద్వారా నీటిని సరఫరాచేస్తూ మంటలను అదుపుచేస్తున్నారు. ఐదు రియాక్టర్లు పేలిన సంఘటనలో పెద్దఎత్తున ఆస్తినష్టం చోటు చేసుకోగా మంటలను అదుపులోకి తెచ్చేందుకు వివిధ విభాగాల అధికారులు యత్నిస్తున్నారు.

**కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సందర్శన**

జీడిమెట్ల పారిశ్రామికవాడలోని శ్రీధర కమికల్స్ కంపెనీలో ప్రమాదంచోటు చేసుకున్నట్లు తెలిసి కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితి పరిశీలించారు. పోలీసు, అగి మాపక సిబ్బందితో సమస్య తీవ్రతను తెలుసుకుని కొద్దిసేపు అక్కడేవుండి పరిస్థితిని సమీక్షించారు. స్థానికంగా ఇటీవలె వశిష్ట కెమికల్ కంపెనీలో ప్రమాదం చోటుచేసుకుందని ఇది పదిరోజుల్లోనే రెండో ప్రమాదని స్థానికులు తెలిపారు. ఈ విషయమై తగిన చర్యలను చేపట్టి ఇలాంటి ప్రమాదల నివారణకు తగు ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు.

**కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు**

సమాచారం అందిన వెంటనే జీడిమెట్ల పోలీస్‌సిబ్బంది సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ పవన్ ఆధ్వర్యంలో అక్కడికి చేరుకుని పరిస్థితి అదుపులోకి తెచ్చారు. పెద్దఎత్తున గుమి గూడుతున్న కార్మికులను దూరంగా పంపిచివేస్తూ వివిధ విభాగాల అధికారులతో సమన్వ యం చేస్తూ ప్రమాద తీవ్రత పెరగకుండా తగు ముందుజాగ్రత్త చర్యలను చేపట్టారు.

బాలానగర్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ ప్రవీణ్, బాలానగర్ ఎసిపి గంగారామ్‌లు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, పొల్యుషన్ కంట్రోల్ అధికారులు పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
మహబూబాబాద్ మునిసిపాలిటీ కార్యాలయము
ఇ-ప్రొక్యూర్‌మెంట్ మరియు బాక్స్ టెండరు ప్రకటన
1) ఇ-ప్రొక్యూర్‌మెంట్ పనుల మొత్తం సంఖ్య: 13 నెం.లు. 2) పనుల తరహా: సివిల్ మరియు నీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు మరియు T.K.P. మరియు ఇతర పనులు వగైరా. 3) బిడ్ ప్రారంభం మరియు ముగింపు : 23.08.2022 (ఉ.10.30గం.)ల నుండి 29.08.2022 (సా.5.00గం.లు). 4) ప్రైస్ బిడ్ తెరచు తేది: 29.08.2022 (సా.5.10గం.లు). సుమారు మొత్తం విలువ: రూ. 89.33 లక్షలు. సంప్రదించాల్సిన అధికారి పేరు మరియు చిరునామా : M.A.E. (9849302581) మరియు http://tender.telangana.gov.in.
సం/-. కమిషనరు, మహబూబాబాద్ మునిసిపాలిటీ.
DIPR.No.5858-PP/CL/Advt/1/2022-23 తేదీ: 22.08.2022

వార్త

స్వయం కృషివల్లనే కీర్తిపొందువారు ఉత్తమ శ్రేణికి చెందుతారు.

-బెంజిమన్ ఫ్రాంక్లిన్

# ముంచుకొస్తున్న 'మత్తు' ముప్పు!


మాదకద్రవ్యాల వ్యసనం వినాశనానికి దారితీస్తుందని, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా పాలకులు పదేపదే చెప్తున్నారు. అయితే అంతకు రెట్టింపుస్థాయిలో యేడాదియేడాదికి విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా ఈ వ్యసనం ఇరవైఏళ్లలోపు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. మరోవైపు నేరాలసంఖ్య అదుపు లేకుండా పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూఅవి కప్పిపుచ్చుకునేందుకు హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. ఇక్కడాఅక్కడా అని కాదు. అనేక దేశాలతోపాటు భారత్‌లో తెలుగు రాష్ట్రాలతోసహా మారుమూల అటవీ ప్రాంతాలకు కూడా ఈ మాదకద్రవ్యాలు ప్రమాదకరంగా విస్తరిస్తున్నాయి. మెక్సికోలోని మాదకద్రవ్యాల అక్రమ రవాణా వ్యాపారం విలువ యేటా ఇరవైవేల కోట్లడాలర్లకు పైగా ఉంటుందని అనధికార అంచనా. ఇది యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. అఫ్ఘానిస్థాన్, ఇతర గల్ఫ్‌దేశాల్లోనూ తాజాగా పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. ఐక్యరాజ్యసమితి మాదకద్రవ్యాల నేరాల విభాగం లెక్కల ప్రకారం మత్తు మందు వినియోగదారుల సంఖ్య అంతకంతకు పెరుగుతున్నది. భారతదేశానికి సంబంధించి మత్తు బానిసలు దాదాపు పదిహేను కోట్ల వరకు ఉండవచ్చునని అంచనా. గల్ఫ్‌లోని ఒమెన్‌లో కట్ అనే మాదకద్రవ్యాల సాగు ఆదిలో ఏడెనిమిది ఎకరాలుంటే ఇప్పుడు లక్షలాది ఎకరాలకు పెరిగిపోయింది. అంతర్జాతీయంగా పరిశీలిస్తే ఒక్క హెరాయిన్ వాడకం వెయ్యి టన్నులకుపైగా మించిందని మాదకద్రవ్యాల ప్రపంచ అధ్యయన నివేదిక వరల్డ్ డ్రగ్ రిపోర్టు వివరించింది. భారత్‌తోసహా బల్గేరియా, అమెరికా, మయన్మార్, అఫ్ఘాన్, టర్కీ తదితర దేశాల్లో మాదక ద్రవ్యాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. తాలిబన్లు అధికార పీఠాన్ని కైవసం చేసుకున్న తర్వాత పరిస్థితి మరింత ఆందోళనకరంగా తయారైనట్లు చెప్తున్నారు. భారతదేశంలోకి వివిధ మార్గాల ద్వారా ఈ మాదక ద్రవ్యాలను చేరవేస్తున్నట్లు అధికారవర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. వేలకోట్ల రూపాయల విలువైన మత్తు పదార్థాలు అధికారులదాడుల్లో పట్టుబడుతూనే ఉన్నాయి. అటు నీటి మార్గంలోనూ, ఇటు విమానాల ద్వారా పెద్ద ఎత్తునే తరలివస్తున్నది. సరఫరా అవుతున్నదాంట్లో పట్టుబడుతున్నది వందోవంతు కూడా ఉండకపోవచ్చు. ఇలా పట్టుబడినవారిని అరెస్టు చేసి న్యాయస్థానాల ముందు పెట్టి తిరుగులేని సాక్ష్యాలతో రుజువుచేసి శిక్షలు వేయిస్తున్నారు. జైలుకు వెళ్లివచ్చినవారు తిరిగి ఇదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ఈ వ్యాపారంలోకి అమాయక విద్యార్థులను దించుతున్నారు. డ్రగ్స్ రాకెట్‌లో సామాన్యులు, సంపన్నులు, విద్యార్థులు, ఉద్యోగులు అనే బేధం లేకుండాపోయింది. పబ్‌లు, బార్‌అండ్ రెస్టారెంట్లు మాత్రమే కాకుండా అపార్ట్‌మెంట్స్‌లు, విద్యాసంస్థలు మరికొన్ని ఐటి కంపెనీలను కూడా మత్తు విక్రయాలకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. అరెస్టు అయిన వారిని కస్టడీలోకి తీసుకొని విచారించిన సందర్భాల్లో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ముక్కుపచ్చలారని చిన్నారులను సైతం ఈ మాదకద్రవ్యాల మహమ్మారి కాటేస్తుంది. మొన్న ఆమధ్య విజయవాడ పరిసరాల్లో కొన్ని పాఠశాలల విద్యార్థులు మత్తుమందును వినియోగిస్తున్నట్లు వెలుగుచూసింది. మాదకద్రవ్యాలను ఉచితంగా రుచిచూపించి చిన్నారులను నేరగాళ్లు ఒకవ్యూహం ప్రకారం ఇందులోకి దింపుతున్నారు. పిల్లలను క్రమేణా వాటికి బానిసలు చేయడమేకాదు సరఫరాదారులుగా కూడా మారుస్తున్నారు. చిన్నారులు మాదక ద్రవ్యాల విక్రయంపై కేరళలో 2019లో నాలుగు వేల ఏడువందలకుపైగా కేసులు నమోదయ్యాయి. దేశ వ్యాప్తంగా పాఠశాలల్లో విద్యార్థులు మత్తుపదార్థాలకు అలవాటు పడుతుండడంపై జాతీయ బాలలహక్కుల సంస్థ ఏనాడో ఆందోళన వ్యక్తం చేస్తూ హెచ్చరించింది కూడా. మాదక ద్రవ్యాల రక్కసి కబంధహస్తాల నుంచి నవతరాన్ని కాపాడేందుకు కార్యాచరణ పథకం రూపొందించాలని కేంద్ర, రాష్ట్ర సర్కారులను సుప్రీంకోర్టు నిర్దేశించింది. మారుతున్న జీవన విధానం, అధిక మొత్తాల్లో లభించే ఆదాయం యువతను ఆ దిశగా నడిపిస్తున్నది. పట్టణాలు, నగరాలను దాటి ఇప్పుడు గ్రామాలకు కూడా విస్తరిస్తున్నది. బాలలహక్కుల పరిరక్షణ కోసం ఏర్పాటు అయిన జాతీయ సంఘం 2013లోనే వెలువరించిన నివేదిక అంశాలు దిగ్భ్రాంతే కాదు ఆవేదన, ఆందోళన కలిగిస్తున్నాయి. ఇంత ప్రమాదకారిగా మారుతున్న ఈ మాదక ద్రవ్యాల విస్తరణను అడ్డుకొని యువతను కాపాడేందుకు ప్రభుత్వపరంగా ఆశించిన మేరకు చర్యలు తీసుకోవడంలేదు. చట్టమన్నా, ఆ చట్టాన్ని కాపాడే అధికారులన్నా భయభక్తులు సన్నగిల్లిపోయాయి. అందుకే శిక్ష అనుభవిం చినవారు కూడా ఇదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. ఫలితంగా వేలాది కోట్ల రూపాయల విలువైన మాదక ద్రవ్యాలు పట్టుబడుతున్నా, పెద్దఎత్తున అరెస్టులు చేస్తు న్నా ఈ వ్యాపారం ఆగడం లేదు. ఏదిఏమైనా యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ మాదక ద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. మాటలతో కాకుండా ఆచరణలో చూపి నిర్మూలించాల్సిన అవసరం ఉంది. ఇది ప్రభుత్వంపైనే పూర్తి బాధ్యత వదిలి పెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, పౌరులు, అందరూ కలిసి కట్టుగా, త్రికరణశుద్ధిగా మాదకద్రవ్యాల నిర్మూలనలో పాల్గొంటే తప్పా ఈ ముప్పు తప్పే అవకాశాలు లేవు.

సమకాలికులు ఎప్పుడూ వ్యక్తి ప్రతిభ కన్నా, వ్యక్తినే ఎక్కువగా పొగుడుతారు. ఆ తరువాత తరంవారే ప్రతిభను గౌరవించేది.



కోల్టన్

బలహీనులు అదృష్టాన్ని నమ్ముకుంటే, బలవంతుడు కృషిని నమ్ముకుంటాడు.



ఎమర్సన్

## ప్రజావాక్కు



### రైతులను ఆదుకోవాలి

**ప్రభుత్వాలు** మారినా, పథకాలు మారినా ఎన్ని ఆర్థిక సంస్కరణలు జరిగినా ఏవీ నేరుగా రైతుల ఆర్థికపరిపుష్టికి దోహద పడలేకపోయాయి. ఇప్పటికీ రుణాలు మంజూరు చేయడంలో బ్యాంక్‌లకి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకి ఉన్న ప్రతి బంధకాలు తొలగించలేకపోయాయి. గత్యంతరం లేక సాహుకార్ల దగ్గర ఎక్కువ వడ్డీ రేటుకి రుణాలు తెచ్చి పంట చేతికి వచ్చాక బహిరంగ మార్కెట్లో ఎక్కువ రేటు ఉన్నా అప్పు ఇచ్చిన సాహుకారి చెప్పిన రేటుకే పంట అమ్మాలి. ఈ పరిస్థితి మారనిదే రైతులకు మద్దతు ధర ఎలావస్తుంది? ఉద్యోగులకు, వ్యాపారులకు అవసరం ఉన్నాలేకున్నా అడిగినా అడగకపోయినా ఫోన్లు చేసి లోనులు ఇస్తున్న బ్యాంకులు దేశానికి అన్నం పెట్టే రైతులకు మాత్రం రుణాలు మంజూరు చేయడంలో తీవ్ర అలసత్వం వహిస్తున్నాయి. బ్యాంకులు రైతులకు సులభంగా రుణాలు మంజూరు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-సాలీనా రామారావు, శ్రీకాకుళంజిల్లా

### గంజాయి సాగును అరికట్టాలి

**మారుమూల** అటవీ గిరిజన ప్రాంతాల్లో ఎవరికీ తెలియకుండా గంజాయి సాగు చేసేవారనేవారు. గత మూడేళ్లుగా కరోనాతో పనులులేక, అధికారుల అజమాయిషీ కొరవడడం, అక్కడక్కడా పాలకులు వెన్నుదన్నుగా నిలవడం వంటి పలు కారణాలతో వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా విస్తరించింది. కోట్లాది రూపాయలు అక్రమార్కులకు ఆదాయ వనరుగా నిలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో సాగు అవుతున్న గంజాయి దేశ విదేశాలకు ఎగుమతి అవుతున్నట్లు భోగట్టా. తద్వారా ఎంతో భవిష్యత్తు ఉన్నయువత నిర్వీర్యమైపోతున్నారు. ఎందరో మహనీయులు పుట్టిన గడ్డగా ఉన్న ఆంధ్రప్రదేశ్ గంజాయి సాగుకు కేంద్రం కావడం బాధాకరం. ప్రభుత్వం ఇప్పటికైనా రాష్ట్రానికి వస్తున్న అప్రతిష్ఠ తొలగించేందుకు సరైన కార్యాచరణ రూపొందించి గంజాయి సాగును సమూలంగా తొలగించాలి.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### బీమాతోనే మనిషికి ధీమా!

**జీవితంలో** మనిషికి బీమాతోనే భద్రత కలుగుతుంది. ఇల్లు, వాహనం, వస్తువులు, వ్యాపారం, జీవితం, ఏదైనా సరే బీమా సంస్థలుమనం ఎంచుకున్నరంగానికి సురక్షితంతోపాటు వాటికి భద్రత, విలువ కల్పిస్తున్నాయి. ఈ రోజుల్లో ప్రతీ దానికి బీమా సంస్థలు బీమాను కల్పిస్తున్నాయి. బీమా చేసుకోవడం వల్ల భరోసాఉంటుంది. మెచ్యూరిటీ తరువాత లాభంపొందే అవకాశం ఉంటుంది. కావున వ్యక్తిగత బీమా తీసుకోవాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

### ఆటలకు దూరమవుతున్న విద్యార్థులు

**ఆటలు** ఆరోగ్యానికి, శారీరక దృఢత్వానికి, మానసిక వికాసానికి ఎంతో కారణమవుతున్నాయి. పిల్లలు ప్రతిరోజూ గంట సమయం ఆటలాడాలి. దీనివల్ల పిల్లలు చురుగ్గా, ఉత్సాహంగా ఉంటారు. పాఠశాల స్థాయిలో చదువుతోపాటు ఆటలకూ ప్రాధాన్యంఇవ్వాలి. పాఠశాల కాలనిర్ణయ పట్టికలో విద్యార్థులకు వారానికి ఆరు పీరియడ్లు వ్యాయామ విద్యకు కేటాయించి ఉన్నా అవి బోధనకే ఉపయోగిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చాలావరకు ఆటలకు దూరంగానే ఉంటున్నారు. కొన్ని ప్రభుత్వపాఠశాలల్లో సైతం సరిపడఆటస్థలం అందుబాటులో లేదు. పలుపాఠశాలల్లో పీడి, పీఈటి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. క్రీడాపరికరాలు అరకొరగానే ఉంటున్నాయి. ఎక్కువ మందితల్లిదండ్రులు తమపిల్లల్ని పుస్తకాల పురుగులుగా మార్చేస్తున్నారు. దీంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### జాడలేని రోడ్ల మరమ్మతులు

**బండ్లగూడ** జాగీర్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని తీర్మానం చేసి నిధులు కేటాయించినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండడం గమనార్హం. ఎడతెరిపి లేని ముసురురోడ్లను కందకాలు చేసినా, ప్రమాదాలకు గురిఅయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. ప్రజలు నానాకష్టాలు పడుతున్నా పనులు ఇంతవరకు చేపట్టకపోవడం నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం. కిస్మత్ పూర్ నుండి హెచ్‌బి పెట్రోల్ బంక్ చౌరస్తా వరకు ఫర్మాష్ హోటల్ నుండి హైదర్షకోట కేంద్రీయ విహార వరకు రోడ్లు అధ్వాన్నంగా ఉండి రాకపోకలు అసౌకర్యంగాఉన్నాయి. వెంటనే పనులు చేపట్టాలి.

-పి. సత్యనారాయణ, గంధంగూడ

### పెరిగిన దోమల ఉధృతి

**ఇటీవల** కురిసిన వర్షాలకు దోమలు ఉధృతిగాగా పెరిగింది. సాయంత్రం చీకటి పడే సమయంలో మురికి కాలువలు, అపరిశుభ్ర పరిసరాల నుంచి దోమలు ఇంటి లోపలికి వచ్చి చేరుతున్నాయి. దోమలనివారణకు రసాయన మందులు వాడుతున్నప్పటికీ వీటిప్రభావం తగ్గడంలేదు. దోమకాటుతో డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. ప్రజారోగ్య అధికారులు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి. దోమల ఆవాస ప్రాంతాలను నాశనంచేయాలి. వీధులను క్రమం తప్పక శుభ్రం చేసిబ్లీచింగ్ చల్లడం, నీటి నిల్వప్రదేశాలలో మలాథియాన్ మందు పిచికారి చేయడం, ఫాగింగ్ చేయడం వంటి దోమల నివారణ చర్యలు చేపట్టాలి.

-సి.చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అప్పుల ఊబిలో భారతావని!

**ఉచితాలతో ఖచ్చితంగా ఆర్థిక విపత్తు సంభవిస్తుందని ధర్మాసనం పేర్కొంది. ఈ సందర్భంలో రాష్ట్రాలు కూడా పెరుగుతున్న అప్పులపై ఒక్కసారి దృష్టిసారించాలి. తాత్కాలిక ప్రయోజనాలే కాకుండా భవిష్యత్తు భారాలను గుర్తెరిగి వ్యవహరించాలి. ప్రజల ఆకాంక్షలను తీర్చేక్రమంలో వారిపై అదనపు భారాలేవీ మోపకుండా నిధులు సంపాదించుకోవడం తక్షణకర్తవ్యం. అలాగే రాష్ట్రాలు తీసుకున్న రుణాలపై తీర్చాల్సిన రుణబకాయిలపైన కేంద్రప్రభుత్వం ఒక స్పష్టమైన విధానాన్ని తీసుకురావాలి. నేడు సబ్సిడీలు అందుతు న్నాయని పౌరులు సంబరపడితే రేపు ఆసబ్సిడీలకు అధిక పన్నుల రూపంలో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. కావున ప్రజలు తన కుడిజేబులో పడుతున్నతాయిలాలను ఆతర్వాత ఎడమ జేబులో నుంచి అధికపన్నుల రూపంలో తీసుకుంటున్న దానిని గ్రహించాలి. అప్పుడే మరో శ్రీలంక పరిస్థితి మనకు దాపురించదు.**

**అంకం నరేష్**

కరోనా సంక్షోభ సమయంలో దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాలు ఆదాయాలకు మించి భారీగా వ్యయాలు చేయాల్సిన పరిస్థితి ఉత్పన్నం కావడంతో పెద్ద ఎత్తున అప్పులు చేశాయి. ఫలితంగా రుణభారంతో అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. అలాగే దీర్ఘకాలం అభివృద్ధిని, ఆదాయాన్ని పెంచే రీతిలో వనరులు వినియోగించకపోగా తాత్కాలికమైన తాయిలాలకు దుబారా ఖర్చులకు ఎక్కువ ఖర్చులు పెట్టడంతో క్రమక్రమంగా ఆర్థిక పరిస్థితి దిగజారుతున్నది. దేశంలో పది పెద్ద రాష్ట్రాలు పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయాయని, వాటి ఆర్థిక స్థితిగతులపై రిజర్వు బ్యాంకు, కాగ్ విడుదల చేసిన రెండు నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయి. వంద రూపాయల అప్పుతెస్తే 75 రూపాయలు వడ్డీ చెల్లింపులకు పాత అప్పుల చెల్లింపులకు ఈ పది రాష్ట్రాలు వినియోగం చేస్తున్నాయని ఫలితంగా ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమై అప్పుల ఊబిలో ప్రజలపై అప్పుల భారం పడుతున్నదని స్పష్టం చేస్తున్నాయి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 293(3) ప్రకారం రాష్ట్రాల ద్వారా రుణాలను ఆమోదించే అధికారాలను అమలు చేస్తున్నప్పుడు ఖర్చుల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ సాధారణంగా ఫైనాన్స్ కమిషన్ ఆమోదించిన సిఫార్సుల ద్వారా నిర్దేశించిన ఆర్థిక పరిమితులను అనుసరిస్తుంది. అలాగే ప్రతి ఆర్థిక సంవత్సరంలో కేంద్రప్రభుత్వం ప్రతిరాష్ట్రం సాధారణ నికర రుణ సీలింగ్ (ఎన్‌బిసి) నిర్ణయిస్తుంది. అలాగే ఎఫ్ఆర్‌బిఎం చట్టం ప్రకారం ఒకరాష్ట్ర స్థూల దేశీయోత్పత్తిలో (జిఎస్‌డిపి)లో 25 శాతం వరకు అప్పుతీసుకునే అధికారం వివిధ రాష్ట్రాలకు ఉంది. కానీ పది పెద్ద రాష్ట్రాలు పరిమితికి మించి అప్పులు తీసుకున్నట్లు భారత రిజర్వుబ్యాంకుకు సంబంధించిన నివేదిక 'స్టేట్ ఫైనాన్స్ స్టడీ ఆఫ్ బడ్జెట్ ఆఫ్ 2021-22' కాగ్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఆర్‌బిఐ ప్రకటించిన నివేదిక బడ్జెట్ అంచనాలు ప్రకారం 22 మార్చి నాటికి బడ్జెట్ అంచనాల ప్రకారం తమిళనాడురాష్ట్రం 6.59లక్షల కోట్ల అప్పులతో ప్రథమ స్థానంలో ఉంది. ఆ తర్వాత ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర ఆరు లక్షల కోట్లకు పైచిలుకు అప్పులతో రెండవ, మూడో స్థానంలో కొనసాగుతున్నాయి. నాలుగు లక్షల కోట్లకుపైగా అప్పులతో రాజస్థాన్, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలు ఆ తర్వాత స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 3.98 లక్షల కోట్ల అప్పులతో ఏడో స్థానంలో, తెలంగాణ 3.12 లక్షల కోట్లతో పదోస్థానంలో కొనసాగుతున్నాయి. పన్నురాబడులు కేంద్రం నుంచి వచ్చే వాటాలు కలిపితే రెవెన్యూ రాబడులు అవుతాయి. ఇటువంటి రాబడుల కంటే తప్పనిసరి ఖర్చులైన ఉద్యోగుల జీతాలు, పింఛన్లు, వడ్డీలు నిర్వహణ ఖర్చులు తక్కువగా ఉన్నప్పుడు రెవెన్యూ మిగులు ఏర్పడుతుంది. ఇటువంటి మిగులు మొత్తాలను సాగునీటి ప్రాజెక్టులు, ఆస్తుల కల్పనకు వినియోగించుకునే సౌలభ్యం ఉంది. రెవెన్యూ మిగులు లేనప్పుడు ఆస్తుల కల్పన అంతా అప్పులతోనే సాధ్యమవుతుంది. రెవెన్యూ మిగులు ఉన్న ఈ పది పెద్ద రాష్ట్రాలు అధికంగా అప్పులు తెచ్చుకోవడానికి కేంద్రంపై ఒత్తిడి తెస్తూ ప్రస్తుతం పీకల్లోతో ఆర్థిక కష్టాల్లో కూరుకుపోతున్నాయి. మరోపక్క కాగ్ ఈ పది రాష్ట్రాల ఆర్థిక నిర్వహణ అధ్వాన్నంగా మారిందని అలాగే కార్పొరేషన్ల పేరుతో తీసుకున్న



అప్పుల లెక్కలు చూపడం లేదంటూ అక్షింతలు వేసింది. తీసుకున్న అప్పుల్లో సింహభాగం పాతరుణాల వాయిదాలు వడ్డీల చెల్లింపులకు వెచ్చిస్తుందని నొక్కి చెప్పింది. ఎఫ్ఆర్‌బిఎం నిబంధన ప్రకారం ఈ రాష్ట్రాల్లో అప్పు 25శాతం లోబడి ఉండాలి. కానీ చాలా రాష్ట్రాల్లో 30-50 పెరిగిందని పేర్కొంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి మన రాష్ట్ర అప్పు 69వేల కోట్లు. కానీ గత ఎనిమిదేళ్లలో ఏడింతలు పెరిగింది. భారత రిజర్వుబ్యాంకు లెక్కల ప్రకారం 2020 మార్చి నాటికి రాష్ట్ర అప్పు 2.25లక్షల కోట్లు. 2021 మార్చి నాటికి 2.67లక్షల కోట్లు కాగా 2022 మార్చి నాటికి బడ్జెట్ అంచనాల ప్రకారం మన అప్పు3.12 లక్షల కోట్లు కాగా వివిధ కార్పొరేషన్లు ప్రభుత్వరంగ సంస్థలకు తెలంగాణ ప్రభుత్వం పూచికత్తు మీద రూ.1.67 లక్షల కోట్ల రుణాలు ఇప్పించింది. గత మూడేళ్ల రుణబకాయిలను గమనించిన కాగ్ నివేదిక తెలంగాణలో అప్పుల భారం పెరిగిందని ఆర్థిక నిర్వహణ అధ్వానంగా మారిందని పేర్కొన్నది. అలాగే తెస్తున్న అప్పులను మౌలిక వసతుల కల్పనకు ఉపాధికి ఊతమిచ్చే రంగాలపై కాకుండా రాయితీలు, ఉచిత పంపకాల పథకాలకు ఎక్కువ వ్యయం చేస్తున్నదని ఫలితంగా సంపద సృష్టి చోటు చేసుకోకపోగా మరింతగా అప్పుల ఊబిలోకి తెలంగాణ రాష్ట్రం జారుకుంటుందని తెలిపినది. ప్రభుత్వం ఇష్టానుసారంగా అప్పులు తెస్తూ ప్రజలపై భారాన్ని మోపుతుంది. ఎఫ్ఆర్‌బిఎం చట్టం పరిధిలో తీసుకున్న అప్పులనే లెక్కలోకి తీసుకుంటే రాష్ట్రంలో ఒక్కొక్కరిపై 80వేలకుపైగా అప్పు ఉంది అని కాగ్ గణాంకాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో ప్రతినెలలో దాదాపుగా తొమ్మిదివేల కోట్ల రెవెన్యూ వస్తుండగా అందులో 3300 కోట్ల పాతబకాయిల వడ్డీలకు, దాదాపు మూడువేల కోట్లు ఉద్యోగుల జీతభత్యాలకు, వెయ్యికోట్లు ఆసరా పెన్షన్లకు, వివిధ పథకాలకు మిగతా సొమ్ము ఖర్చుపెడుతుండగా రెవెన్యూ మిగలడం లేదు. దీంతో నీటిపారుదల ప్రాజెక్టులు విద్యుత్ ప్రాజెక్టులు మిషన్ భగీరథ మొదలైన మౌలిక వసతుల కోసం అప్పు చేస్తున్న పరిస్థితి ఉంది. 14వ ఆర్థిక సంఘం లెక్కల ప్రకారం ఆ ఐదేళ్ల కాలంలో దేశం మొత్తంలో మిగులు ఉన్న ఏకైక రాష్ట్రంతెలంగాణ. కానీ శాశ్వత మౌలిక వసతులైన సాగునీటి ప్రాజెక్టులు మిషన్ భగీరథ సబ్బండ వర్గాల అభివృద్ధికి, ఆర్థిక ప్రగతి కోసం కొంత ఖర్చుపెడుతున్న సంక్షేమం పేరుతో ప్రజలకు ఉచిత తాయిలాలు తాత్కాలిక సాయం చేయడం ఎక్కువవుతున్నది. దేశ ప్రధాని నరేంద్రమోడీ జులై నెలలో జలౌన్ జిల్లాలో బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ వేను ప్రారంభిస్తూ ఓట్ల కోసం ఇచ్చే ఉచిత హామీలు దేశ అభివృద్ధికి ప్రమాదకరమని ప్రజలు యువత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఈ అంశంపై కొంతకాలంగా మీడియాలో కూడా చర్చ నడుస్తుంది. ఈ చర్చ జరుగుతున్న సందర్భంగా ఉచితాలను రద్దు చేయాలని సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేశారు. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీరమణ నేతృత్వంలో ధర్మాసనం స్పందిస్తూ కేంద్రప్రభుత్వం, నీతిఆయోగ్, ఆర్థిక సంఘం, ఎన్నికల సంఘంతో సహా కేసులోని అందరు భాగస్వాములు ఎన్నికల సమయంలో గుప్పిస్తున్న ఉచిత హామీలపై సమాలోచనలు జరిపి ఆఅంశానికి సంబంధించిన పరిష్కారం కోసం నిర్మాణాత్మక సూచనలతో రావాలని కోరింది. ఉచితాలతో ఖచ్చితంగా ఆర్థిక విపత్తు సంభవిస్తుందని ధర్మాసనం పేర్కొంది. ఈ సందర్భంలో రాష్ట్రాలు కూడా పెరుగుతున్న అప్పులపై ఒక్కసారి దృష్టి సారించాలి. తాత్కాలిక ప్రయోజనాలే కాకుండా భవిష్యత్తు భారాలను గుర్తెరిగి వ్యవహరించాలి. ప్రజల ఆకాంక్షలను తీర్చేక్రమంలో వారిపై అదనపు భారాలేవీ మోపకుండా నిధులు సంపాదించుకోవడం తక్షణ కర్తవ్యం. అలాగే రాష్ట్రాలు తీసుకున్న రుణాలపై తీర్చాల్సిన రుణబకాయిలపైన కేంద్రప్రభుత్వం ఒక స్పష్టమైన విధానాన్ని తీసుకురావాలి. నేడు సబ్సిడీలు అందుతున్నాయని పౌరులు సంబరపడితే రేపు ఆసబ్సిడీలకు అధికపన్నుల రూపంలో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. కావున ప్రజలు తన కుడిజేబులో పడుతున్నతాయిలాలను ఆతర్వాత ఎడమ జేబులో నుంచి అధికపన్నుల రూపంలో తీసుకుంటున్న దానిని గ్రహించాలి. అప్పుడే మరో శ్రీలంక పరిస్థితి మనకు దాపురించదు. ●

# ప్రపంచ శాంతి ప్రశ్నార్థకమేనా?

**కనుమ ఎల్లారెడ్డి**

అనుకున్నదే అయింది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం దాదాపుగా ఐదు నెలల నుంచి సాగుతోంది. రష్యా ఇంకా కీలకమైన 'కీవ్'నగరాన్ని స్వాధీనం చేసుకోలేదు. ఏవో కొన్ని నగరాలను, అణువిద్యుత్ కేంద్రాలను తుడిచిపెట్టి, ఆ దేశాన్ని అతలాకుతలం చేసింది. రష్యాదాడిలో ఉక్రెయిన్ పౌరులు మరణించినా రష్యా దాడి ఆపే ప్రయత్నం చేయలేదు. ఈ దిశలో ఎన్నో చర్చలు ప్రస్తావనకు వచ్చాయి. రెండు దేశాలు చర్చలకు సుముఖంగా ఉన్నా ఆచరణలో ఏదేశం తగ్గకపోవడంతో పరిస్థితి మొదటికి వచ్చింది. అసలు రష్యా, ఉక్రెయిన్ ఒక వారంలో నిలువరిస్తుంది, ఉక్రెయిన్ దారికి వస్తుంది అనుకున్నారంతా. అయితే ఉక్రెయిన్ అమ్ములపొదిలో అమెరికా భారీగా ఆయుధాలు సరఫరా చేస్తోంది. అమెరికా ఆయుధాల వల్లే ఉక్రెయిన్ చాలా వరకు రష్యాను ప్రతిఘటిస్తోంది. అదే రష్యాకు అంతుబట్టకుండా ఉంది. వాస్తవంగా చూస్తే ఉక్రెయిన్‌కు శక్తివంతమైన అణ్వస్త్రాలు లేనేలేవు. ఏవో దేశ రక్షణకు కొన్ని మాత్రమే ఉన్నాయి. కాని దేశాలను భస్మీపటలం చేసే అణ్వాయుధాలు ఏవీ ఉక్రెయిన్ దగ్గర లేవు. అయితే ఉక్రెయిన్‌కు తెరవెనుక అగ్రదేశం భారీ సహాయం అందిస్తోంది. అందుకే ఉక్రెయిన్ ధీటుగా పోరాడుతూ, రష్యాకు షాక్ ఇస్తోంది. రష్యాదాడులను ఎదుర్కోవడానికి ఇటీవలే అమెరికా పెద్దమొత్తంలో సైనిక సహాయం అందించిందని భోగట్టా. రష్యాదాడుల వల్ల ఇప్పటికే అందమైన ఉక్రెయిన్ బోసిపోయి ఉంది. ఎక్కడ చూసినా భవంతుల శిథిలాలు, శవాలు కానవస్తున్నాయి. కొన్నిచోట్ల పసిపిల్లల శవాలు పడి ఉండటం ఆవేదనకు గురిచేస్తోంది. ఉక్రెయిన్ ప్రధాన బలం అమెరికానే అనే సంగతి రష్యాకు తెలియడంతో రష్యా ఏమీ చేయలేని స్థితిలో ఉంది. ప్రస్తుతం ఆదేశంపై ఆంక్షలు విధించింది. ఈ ఆంక్షలు ఏవీ అగ్రదేశాన్ని ఇబ్బంది పెట్టవు. అమెరికా ఏదేశ ఆంక్షలకు భయపడదు, వెరవదు. దేశాలసార్వభౌమత్వం, శాంతిస్థాపన అనే లక్ష్యంతో ముందుకుపోతాము అనే చిలక పలుకులు రష్యా నమ్మే స్థితిలో లేదు. దేశాలను ఆక్రమించుకోవడమే అమెరికా పని. అందుకే అది సామ్రాజ్యవాద దేశమని



పేరుతెచ్చుకుందని ప్రపంచంలో చాలా దేశాల అభిప్రాయం. అమెరికా సామ్రాజ్యవాద దేశమే అయినా ఏ దేశాన్ని భయకంపితులను చేయలేదు. తనను ముందు ఇబ్బంది పెడితేకాని అది చర్యకు ఉపక్రమించదు. దీనికి ఉదాహరణగా రెండవ ప్రపంచ యుద్ధకాలంలో అమెరికాలోని పెరల్ హార్బర్‌పై జపాన్ దాడి చేసినప్పుడు అమెరికా ఆచితూచి వ్యవహరించి జపాన్‌కు గుండెకాయ అయిన హిరోషిమా, నాగసాకిలపై దాడిచేసి జపాన్‌ను భస్మీపటలం చేసింది. చివరకు జపాన్ కోలుకోవడం త్వరితగతిన అభివృద్ధి చెందడం వేరే విషయం. తనపై దాడిచేస్తే ఎటువంటి పరిణామాలు ఉంటాయో అమెరికా ఆనాడు దేశాలకు హెచ్చరిక చేసింది. దాంతో ప్రపంచంలో అగ్రదేశంపై ఏదేశం దాడి చేయడానికి ప్రయత్నించదు. సాహసించదు. కేవలం మాటల తూటాలతోనే ఆ దేశాన్ని కవ్విస్తాయి. కాని ప్రత్యక్షంగా అమెరికాతో యుద్ధానికి దిగితే అది ఆయా దేశాలకే నష్టమనే విషయంఅన్ని దేశాలకు తెలుసు. కనుక రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో ఉక్రెయిన్‌కు అత్యంత నైపుణ్యం ఉన్న ఆయుధాలు అమెరికా ఇచ్చి ఉక్రెయిన్‌కు తోడ్పడుతోంది. ఇది రష్యాకు తెలిసి కూడా అమెరికాను నిలువరించడం లేదు. అమెరికాను నిలువరించే బలం రష్యాకు లేనట్లు ఆదేశం అనుకుంటుందా! అనే ప్రశ్న అందరిని ఆలోచనలకు గురి చేస్తోంది. అమెరికాకు బైడెన్ పరిపాలనాల కాలం నుంచి ఉక్రెయిన్‌కు భారీ సైనిక సహాయం అందించింది ఇది జగమెరిగిన సత్యం. అమెరికా, రష్యా రెండు కలవడితే మాత్రం అది పెద్ద భయానక వాతావరణం, విపరీతమైన ఆర్థికమాంద్యం. కరవు, ఆకలి చావులు, తిరోగమనంపై విశ్వంలోని చాలా దేశాలు ఎదుర్కొంటాయి. కాని అమెరికాకు ఏఇబ్బంది ఉండదు. అందుకే రష్యా అమెరికాపై దాడిచేయడానికి సాహసించడం లేదు. సాహసించదు కూడా. ఎంత ఉన్న ఆంక్షలు విధించాల్సిందే. చాలా వరకు రష్యాకు కూడా ఏ ఇబ్బంది ఉండదు. ఎందుకంటే అది పారిశ్రామికంగా అభివృద్ధి చెందింది. అమెరికా, రష్యాలు ఒక్కటై అన్ని విషయాల్లో, అన్ని రంగాల్లో పరస్పరం స్నేహం కుదుర్చుకుంటే ఇక యుద్ధాలు ఉండవు. ఏ దేశం భయాందోళనకు గురి కాదు. ఇక్కడ రెండు దేశాలు ఒకమాటపై నిలబడాలి. ప్రస్తుతం అయితే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఇప్పుడిప్పుడే సమిసిపోయేటట్లు లేదు. యుద్ధం ఆగాలంటే అర్థవంతమైన చర్చలుముఖ్యం. ఆ చర్చలలో దేశాలు కూడా చిత్తశుద్ధితో నడచుకోవాలి. దేశాల అభివృద్ధి, పౌరుల రక్షణ, శాంతి అనే మాటలకు అన్ని దేశాలు కట్టుబడి ఉండాలి. అప్పుడే దేశాల మధ్య యుద్ధాలు ఆగిపోతాయి. తద్వారా ప్రపంచ శాంతి నెలకొంటుంది. ●

# గిరిజన యూనివర్సిటీ హామీ ఏమైంది?

**జటావత్ హనుము**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014, సెక్షన్ 93, షెడ్యూల్ 13(3)లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో గిరిజన యూనివర్సిటీలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో విజయనగరం జిల్లాలో గత యేడాది గిరిజనయూనివర్సిటీ ప్రారంభించినా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ములుగుజిల్లాలో 400ఎకరాలలో స్థల సేకరణ కూడా చేశాయి. కానీ ఏడు సంవత్సరాలు గడచినా ఇంకా గిరిజన యూనివర్సిటీ పనులు ప్రారంభం కాలేదు. కేంద్రప్రభుత్వం వీటి ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టకపోవడం, నిధులు విడుదల చేయకపోవడంవల్ల తీవ్ర ఆలస్యం జరుగుతోంది. చట్టంలోని మిగిలిన విద్యాసంస్థలు అనేకం తాత్కాలిక భవనాలలోనైనా ప్రారంభమయ్యాయి. కాని గిరిజన యూనివర్సిటీ మాత్రం దానికి కూడా నోచుకోలేదు. కేంద్ర ప్రభుత్వానికి గిరిజనుల పట్ల, వాళ్ల ప్రాంత అభివృద్ధి పట్ల ఉన్న నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం. ఏ ప్రాంత అభివృద్ధికైనా విద్యారంగంలో పురోగతి చాలా అవసరం. గిరిజన నిరక్షరాస్యత అధికంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఇది ఇంకా అవసరం. అక్షరాస్యతలో తెలంగాణ 66.5 శాతంతోనూ, 32స్థానాలలో అట్టడుగున ఉన్నాయి. దేశ సగటు అక్షరాస్యత 74.4శాతంకంటే కూడా బాగా తక్కువ అక్షరాస్యత తెలుగు రాష్ట్రాలలో ఉండడం అభివృద్ధికి ఏరకంగా సంకేతం? గిరిజనులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడం గిరిజన విశ్వవిద్యాలయాల ప్రధానలక్ష్యం. ఆధునిక విజ్ఞానాన్ని, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని గిరిజన సంప్రదాయాలను, భాషలను, ఆచార వ్యవహారాలను పరిరక్షించడం, వీటిపై పరిశోధనలు జరపడం, గిరిజనుల సంప్రదాయ వైద్యపద్ధతుల అధ్యయనం, అటవీ సంపద ఆధారంగా జరిగే ఆర్థిక కార్యక్రమాలు, వృక్షజంతుజాలం వంటి అంశాలపై ఆధునిక పద్ధతులు వినియోగించి అభివృద్ధి చేయడం, వివిధ గిరిజన తెగల అవసరాలకు అనుగుణంగా పథకాలను, అభివృద్ధి నమూనాలను వారే తయారు చేసుకునేలా తర్ఫీదునివ్వడం, ప్రోత్సహించడం, వారు సామాజిక, ఆర్థిక, విద్యా రంగాలలో అభివృద్ధిని సాధించేలా వివిధరకాల బోధనలు నేర్పడం వంటివి గిరిజన విశ్వవిద్యాలయాల విశేష లక్ష్యాలుగా ఉంటాయి. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు పార్లమెంటులో ప్రత్యేకంగా చట్టం చేయాలి. కాని నేటికీ కేంద్ర ప్రభుత్వం ఆ పని చేయలేదు. రెండవది కేంద్రప్రభుత్వం సరిపడా నిధులు కేటాయించాలి. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు 1100 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని కేంద్ర నిపుణుల బృందం తెలిపింది. అయితే కేంద్రప్రభుత్వం మాత్రం ఈ ఏడుసంవత్సరాల కాలంలో అదీ ఈ సంవత్సరం



రం బడ్జెట్‌లో మాత్రమే రూ.10 కోట్లు కేటాయించింది. అయితే ఆ నిధులను కూడా విడుదల చేయలేదు. ఒక గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు గిరిజనాభివృద్ధికి ఎలా సహకరిస్తుందో తెలియాలంటే ప్రస్తుతం దేశంలో ఉన్న ఒకేఒక కేంద్రీయ గిరిజన యూనివర్సిటీ గురించి తెలుసుకోవాలి. అది మధ్యప్రదేశ్‌లోని అమర్ కంటక్ అనే ప్రాంతంలో ఉంది. దీని ఏర్పాటుకు 2007లో కేంద్ర ప్రభుత్వం 'ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ చట్టం 2007'ను చేసింది. 400 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమైన ఈ యూనివర్సిటీలో 30 డిపార్ట్‌మెంట్లు, వివిధ కోర్సులు డిగ్రీ నుంచి పిజి, రిసెర్చ్ వరకు ఉన్నాయి. గిరిజన సంస్కృతి ప్రతిబింబించేలా ప్రాంగణమంతా తీర్చిదిద్దబడింది. గిరిజన భాషలను, సంప్రదాయాలను, సంస్కృతిని పరిరక్షించే ప్రత్యేక అధ్యయనాలు ఇక్కడ జరుగుతున్నాయి. గిరిజన భాషల అర్థాలతో కూడిన నిఘంటువును తయారు చేస్తున్నారు. లిపి లేని గిరిజన భాషలకు ప్రత్యేక లిపిని రూపొందించే కృషి చేస్తున్నారు. విద్యార్థులకు అవసరమైన హాస్టల్ సదుపాయాలు, లైబ్రరీ, నైపుణాభివృద్ధి సంస్థలు అందుబాటులో ఉండడంతో విద్యార్థులకు విద్యతోపాటు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడుతున్నాయి. కేవలం విద్యార్థులకే కాక ఆ ప్రాంతంలోని గిరిజనులకు తేనె తయారీ, సోయాబీన్స్ పాలు, ఫ్యాషన్ టెక్నాలజీ వంటి వివిధఅంశాలపై శిక్షణ ఇవ్వడంతో వారికి కూడా ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయి. ఫలితంగా మొత్తం ఆ ప్రాంత అభివృద్ధికి ఈ యూనివర్సిటీ ఏర్పాటు ఉపయోగపడుతోంది. అటువంటి యూనివర్సిటీని ఇక్కడ కూడా మరింత మెరుగ్గా ఏర్పాటు చేస్తే మొత్తం ఆ ప్రాంత అభివృద్ధికి సహాయకారిగా ఉంటుంది. శాస్త్ర, సాంకేతిక రంగాలలో స్థానిక విజ్ఞానాన్ని వినియోగించుకోవడం, అడ్మిషన్లలో స్థానిక గిరిజనులకు ప్రాధాన్యత నివ్వడం వంటి చర్యలు చేపట్టడం ద్వారా మరింతఅభివృద్ధి సాధించడం సాధ్యమవుతున్నది. ఇన్ని ప్రయోజనాలున్నా కేంద్రప్రభుత్వంమాత్రం వీటి ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టకపోవడం విచారకరం. కేంద్ర ప్రభుత్వం గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు ఇంకే మాత్రం జాప్యం లేకుండా తక్షణం అన్నిచర్యలు చేపట్టాలి. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన చట్టాన్నిచేయాలి. ఈ పార్లమెంటు సమా వేశాలలో బిల్లుపెట్టి ఆమోదించాలి. వైస్‌ఛాన్సలర్, ఇతర సిబ్బందిని వెంటనే నియమించి, నిర్మాణ పనులను ప్రారంభించాలి. నిర్మాణం పూర్తయ్యేలోగా తాత్కాలిక క్యాంపస్‌నుంచి క్లాసులు ప్రారంభించాలి. ఈ విధంగా గిరిజనుల గోడు విని వాళ్లను ఉన్నత విద్యాభివృద్ధిపథంలో ప్రయాణించే విధంగా కేంద్రప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రంపట్ల వివక్ష చూపించకుండా రాష్ట్ర విభజన హక్కుల ప్రకారం రావాల్సిన గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకై కృషి చేయాల్సిన అవసరం కేంద్రప్రభుత్వంపై ఉన్నది. ●

# మహాపంచాయత్‌పై ఢిల్లీ పోలీసుల ఉక్కుపాదం!



న్యూఢిల్లీ, ఆగస్టు 22: కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాల సుదీర్ఘపోరాటంతో ఇచ్చిన డిమాండ్లను నెరవేర్చక పోవడంతో తిరిగి ఉద్యమబాట పడుతున్నట్లు రైతు సంఘాలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. ఇందులోభాగంగా ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో మహాపంచాయత్ నిర్వహించేందుకు పోలీసులు అనుమతించకపోయినా వేలాదిగా రైతులు తరలివస్తున్నారు. జంతర్‌మంతర్ వద్దకు కర్ణాటక, యుపి, పంజాబ్, హర్యానా రాష్ట్రాలనుంచి వేలాదిగా రైతులు అక్కడకు చేరుకున్నారు. గత ఏడాది కేంద్రం తమకు హామీ ఇచ్చినవిధంగా ఎంఎస్‌పికి చట్టబద్ధత, విద్యుత్‌సవరణల బిల్లును రద్దుచేయడం వంటివి ఇప్పటికీ చేయలేదని సంయుక్త కిసాన్‌మోర్చా ప్రతినిధి అభిమన్యు సింగ్ కోహార్ తెలిపారు. అయితే తమ మహాపంచాయత్‌కు పోలీసులు ఇప్పటికీ అనుమతులు ఇవ్వలేదన్నారు. గతరాత్రినుంచే పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌నుంచి వచ్చే రైతులను అడ్డగించి జంతర్‌మంతర్‌కువెళ్లకుండా కట్టడిచేసారని, వారిని గురుద్వారా బంగ్లాసాహిబ్, రకాబ్‌గంజ్, మోతీబాగ్‌ప్రాంతాలకు తరలించి ఆ తర్వాత విడుదల చేసారని కోహార్ తెలిపారు. ఇప్పటికే కొందరురైతులు వివిధరాష్ట్రాలనుంచి ఢిల్లీకి చేరుకున్నారని, అంతకు ముందు ఉద్యమంలో రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని కోహార్ తెలిపారు. అందువల్లనే తమ డిమాండ్ల సాధనకు భవిష్యత్‌కార్యాచరణపై చర్చించేందుకు మహాపంచాయత్ ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. జంతర్‌మంతర్‌కు వేలాదిగా రైతులు తరలివస్తుండటంతోఢిల్లీలోని ఘాజీపూర్‌సరిహద్దువద్ద వాహన ట్రాఫిక్ నిలిచిపోయింది. సింగు సరిహద్దు, టిక్రీ సరిహద్దుల్లోకూడా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. రాజధాని నగరంలోకి వచ్చే అన్ని వాహనాలను తనిఖీచేసిన అనంతరమే విడుదల చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఘాజీపూర్ సరిహద్దు వద్ద బారులు తీరిన వాహనాలు కనిపించాయి. వీటిని పోలీసులు తనిఖీలుచేసి పంపిస్తున్నారు. సింగు సరిహద్దువద్దకూడా ఇదేపరిస్థితి నెలకొన్నది. అదనపు పికెట్లు ఏర్పాటుచేయడంతోట్రాఫిక్ రాకపోకలు కొంత నెమ్మదించాయి. రద్దీని అనుసరించి ట్రాఫిక్ క్రమబద్ధీకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సింగూ, ఘాజీపూర్ సరిహద్దుల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేసామన్నారు. టిక్రీ సరిహద్దుల్లోను, రైల్వే ట్రాక్‌లు, మెట్రోస్టేషన్లలో ఎలాంటి సంఘటనలకు తావులేకుండా గట్టిభద్రత ఏర్పాటు చేసినట్లు చెప్పారు. టాల్‌స్టాయ్ మార్గ్, సంసద్‌మార్గ్, జన్‌పథ్‌రోడ్డు, అశోక రోడ్డు, పౌలర్ సర్కిల్ కన్నాట్‌ప్లేస్, బాబా ఖరక్‌సింగ్‌మార్గ్, పండిట్ పంత్‌మార్గ్‌లలో వాహనాలు వెళ్లవద్దని ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు.



## నిందితుడిపై దాడిచేసిన ముగ్గురు పోలీస్ అధికారుల సస్పెన్షన్

ఆర్కన్సాస్(అమెరికా), ఆగస్టు 22: ఒక నిందితుడిని అదుపులోకి తీసుకునే క్రమంలో ఆతడిని కిందపడేసి కొట్టిన వీడియో సోషల్‌మీడియాలో వెలుగులోకి రావడంతో ముగ్గురు పోలీస్ అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. యుఎస్ టుడే వివరాలప్రకారం ఈ సంఘటన ఆర్కాన్సాస్‌లోని క్రాఫోర్డ్ కౌంటీలో జరిగింది. ముగ్గురు పోలీస్ అధికారులు అరెస్టుచేసిన వ్యక్తిని కూర్చున్న ఆతడిపై పిడిగుద్దులుకురిపించారు. ఆతని తలపై కొడుతూ నేలపైకి తలను అన్నిటలేకేసి కొట్టడం కనిపించింది. వీరిలో ఒకరు ఆ వ్యక్తిని టార్గెట్‌గా చేసుకుని వీడియో తీస్తున్న మహిళను వెంటనే ఆపేయాలని హెచ్చరించారు. సోషల్‌మీడియాలో ఈసంఘటనపై నిరసన వెల్లువెత్తడంతో క్రాఫోర్డ్ కౌంటీ షరీఫ్ జిమ్మీ డమాంటే ఈ సంఘటనలో పాల్గొన్న ఇద్దరు డిప్యూటీలు క్రాఫోర్డ్ కౌంటీ ఆఫీసులో విధుల్లో ఉన్నారని, మూడో అధికారి మల్‌బెరి పోలీస్‌శాఖలో ఉన్నట్లు తెలిపారు. ఈ ముగ్గురిని సస్పెండ్‌చేసినట్లు షరీఫ్ ఆఫీస్ ప్రకటన విడుదల చేసింది. వెంటనే దర్యాప్తుచేయాలని పోలీసులను ఆదేశించింది. అలాగే మల్‌బెరి పోలీస్ చీఫ్ షానన్ గ్రెగోరి కూడా ఈ సంఘటనలో పాల్గొన్న అధికారిని సెలవుపై వెళ్లాలని ఆదేశించారు. దర్యాప్తు నివేదిక అందాకే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆర్కాన్సాస్ గవర్నర్ హచిన్‌సన్ స్పందిస్తూ వీడియో సాక్ష్యం ఆధారంగానే ఈసంఘటనపై దర్యాప్తుజరుగుతుందని వెల్లడించారు. ఆదివారం ఉదయం ఒక స్టోర్‌లోని వ్యక్తిని మరొక వ్యక్తి బెదిరిస్తున్నట్లు ఫిర్యాదు రావడంతో వెంటనే వెళ్లి చర్యలు చేపట్టినట్లు తెలిసింది. అనుమానితుడు రాండాల్ వర్సెస్టర్‌గా గుర్తించారు. కుత్తుక కోసేస్తానని కూడా బెదిరించినట్లు ఫిర్యాదు అందిందని వారు చెప్పారు. నిందితుడితో అధికారులు ముందు శాంతియుతంగా చర్చలుజరిపారని, అయితే నిందితుడు ముగ్గురు అధికారుల్లో ఒకరిపై దాడికి ప్రయత్నించాడని, అధికారులు ప్రతిఘటించే క్రమంలో ఆతడిపై చేయిచేసుకోవాల్సి వచ్చిందని పోలీస్ అధికారులు తెలిపారు. నిందితుడు వర్సెస్టర్‌ను స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్సచేయించారని, క్రాఫర్డ్ కౌంటీజైలుకు తరలించారని తెలిపారు. వర్సెస్టర్‌పై ప్రతిఘటించడం, లొంగిపోయేందుకు తిరస్కరించడం, నేరానికి పాల్పడే సామగ్రిని కలిగి ఉండటం, దౌర్జన్యంగా జొరబడటం, నేరపూరిత చర్యలకు పాల్పడటం, ఇతరులను బెదిరించడం రెండోస్థాయి హింసాత్మక ధోరణి అవలభించాడన్న అభియోగాలపై కేసు నమోదు చేసారు.

# ఇకపై వర్సిటీల్లో విశిష్టనిపుణులు

### ఉన్నత విద్యాసంస్థల్లోను వీరి తాత్కాలిక సేవలు

### యుజిసి కమిటీ సమావేశంలో ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 22: విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థల్లో తాత్కాలిక ప్రాతిపదికన విశిష్ట నిపుణులను నియమించుకునే ప్రతిపాదన అమలుకు వస్తోంది. ఈ కొత్తకేటగిరీకింద ఫ్యాకల్టీ సభ్యులుగా నిపుణులను నియమించుకునే వెసులుబాటును యుజిసి కల్పిస్తోంది. గడచిన వారంలో యుజిసికి చెందిన 560 వ సమావేశంలో ఈనిర్ణయం ఆమోదం పొందింది. ఇందుకు సంబంధించి ప్రాక్టీస్ ఆఫ్‌ప్రొఫెసర్స్ పేరిట కొత్తస్కీం వచ్చేనెలలో నోటిఫై అవుతుందని అంచనా. ఇంజనీరింగ్, సైన్స్, మీడియా, సాహిత్య, వ్యవస్థాపకత, సామాజిక శాస్త్రాలు, ఫైన్ ఆర్ట్స్, సివిల్ సర్వీసెస్ సాయుధ దళాల వంటి రంగాలకు చెందిన నిపుణులు నియామకానికి అర్హులు. కనీసం 15 సంవత్సరాలు సేవ లేదా అనుభవంతో వారు నిర్వహించిన వృత్తి లేదా ప్రాక్టీలో నైపుణ్యాన్ని నిరూపించుకున్నవారు సీనియర్‌స్థాయిలో, ప్రాక్టీస్ ఆఫ్ ప్రొఫెసర్లకు అర్హులు.

వారికి బదులుగా విశిష్టమైన వృత్తిపరమైన అనుభవం ఉన్నట్లయితే ఈస్థానానికి అధికారిక విద్యార్హతలను కూడా నిబంధనగా అమలు చేయరని రాబోయే విద్యాసంవత్సరంనుంచే ఈ విశిష్ట నిపుణుల నియామకాలు అమలుకువస్తాయని యుజిసి వెల్లడించింది. ప్రొఫెసర్ స్థాయిలో అధ్యాపకుల నియామకంకోసం నిర్దేశించిన ఇతర అర్హతా ప్రమాణాలు కూడా వీరికి వర్తించవు. వాటినుంచి మినహాయింపు ఉంటుంది. ఉన్నతవిద్యాసంస్థలకు మంజూరయిన పోస్టుల్లో ఈ విశిష్టనిపుణుల నియామకాలు పదిశాతానికి మించకూడదు. అధ్యాపకులు మూడు విభాగాల్లో ఉంటారు. పరిశ్రమల ద్వారా నిధులు పొందే ప్రాక్టీస్‌ప్రొఫెసర్లు, వారి స్వతంత వనరులనుంచి ఉన్నతవిద్యాసంస్థల నుంచి నిధులు పొందేవారు, గౌరవ ప్రాక్టీస్‌ప్రొఫెసర్లు మూడు కేటగిరీల్లో ఉంటాయి. వీరి నియామకాలు రెగ్యులర్ ఫ్యాకల్టీ పోస్టులనుంచి ఎలాంటి ప్రభావం ఉండదని బోధనావృత్తిలో ఉన్నవారికి, పనిచేసి లేదా చేస్తున్న,పదవీ విరమణచేసిన వారికికూడా ఈపథకం వర్తించదని యుజిసి మార్గదర్శకాలు రూపొందించింది. నియామకం ఇచ్చినసంస్థలో గరిష్టంగా మూడేళ్లకుపైబడి మించకూడదని తేలింది. అసాధారణమైన సందర్భాల్లో ఒకసంవత్సరం పొడిగించే అవకాశం ఉంటుంది. మొత్తం సేవలు ఎట్టిపరిస్థితుల్లోనూ నాలుగు సంవత్సరాలకు మించకూడదని తేలింది. కోర్సులు, పాఠ్యాంశాల అభివృద్ధి రూపకల్పనలో వీరు భాగస్వాములవుతారు. సంస్థాగత విధానాలకోసం కొత్తకోర్సులను పరిచయంచేయడం, ఉపన్యాసాలు,కొత్త ఆవిష్కరణలు కొత్తప్రాజెక్టుల్లో విద్యార్థులను ప్రోత్సహించడం




వంటివి వీరి ప్రధాన విధులుగా ఉంటాయి. వర్సిటీల ఉపకులపతులు, డైరెక్టర్లు, ప్రాక్టీస్ ఆఫ్ ప్రొఫెసర్‌పదవులకు ప్రముఖ నిపుణులనుంచి నామినేషన్లకు ఆహ్వానించవచ్చు.

వారు తమ దరఖాస్తులను సవివరమైన బయోడేటా, ఉన్నతవిద్యాసంస్థకు అందించే సహకారంపై సంక్షిప్త నివేదికలుతో ఉపకులపతులకు పంపించవచ్చు. వీరి అభ్యర్థనలను వర్సిటీ లేదా ఉన్నత విద్యాసంస్థలోని ఇద్దరుసభ్యులు,ఒక బయటి నిపుణుడు ఉన్న కమిటీ పరిశీలనచేసి ఆమోదం తెలుపుతుంది.

## నిరుద్యోగుల నిరసనపై అదనపు మేజిస్ట్రేట్ కండకావరం

### లాఠీతో అభ్యర్థిని చితకబాదిన వైనం



పాట్నా,ఆగస్టు 22: ఉపాధ్యాయపోస్టులకోసం దరఖాస్తుచేసుకున్న అభ్యర్థులపై పాట్నాపోలీసులు సోమవారం లాఠీఛార్జి చేసారు. ఉపాధ్యాయ నియామకాల్లో జరుగుతున్న జాప్యానికి నిరసనగా వీరంతా పాట్నాలో నిరసనప్రదర్శన నిర్వహించారు. పాట్నాఅదనపు జిల్లా మేజిస్ట్రేట్ కెకె సింగ్ స్వయంగా రంగంలోకి దిగి ఒక నిరసనకారుడిని పోలీసులవద్దనున్న లాఠీ తీసుకుని చితకబాదుతూ తన కండకావరాన్ని చూపించారు. నిరసనకారుల్లోంచి ఒక యువకుడిని లాగి కింద పడేసి పోలీసు లాఠీతో ఆతడిని కొడుతున్న విడియో సోషల్ మీడియాలో హల్‌చల్‌చేసింది. పోలీసులు నిరుద్యోగ అభ్యర్థులను చెదరగొట్టేందుకు జలఫిరంగులు కూడా ప్రయోగించారు. జిల్లా మేజిస్ట్రేట్ ఈ సంఘటనపై విచారణకు ఆదేశించారు. ఒక కమిటీని నియమించి సత్వర విచారణపూరిచేసి నివేదిక ఇవ్వాలని కోరారు. అదనపు జిల్లామేజిస్ట్రేట్ లాఠీతో నిరుద్యోగులపై విరుచుకుపడిన సంఘటనపై జిల్లామేజిస్ట్రేట్ అసంతృప్తి వ్యక్తం చేసారు. డిప్యూటి సిఎం తేజస్వి యాదవ్ కూడా ఈసంఘటనను తీవ్రంగా పరిగణించారు. ఇందుకు సంబంధించి బాధ్యులని తేలిన వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 9,531, మృతులు 36

### దేశంలో మొత్తం బాధితులు 4,43,48,960

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు22: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 9,531కేసులు నమోదయ్యాయి.36మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనాబారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,43,48,960కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తంబాధితుల్లో ఇప్పటి వరకు 4,37,23,944మంది కోలుకోగా 97,648మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్సపొందుతున్నారు.ఇప్పటివరకు దేశంలో కరోనాతో మృతి చెందినవారిసంఖ్య 5,27,368కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.59శాతంగాఉంది.దేశంలో కరోనాకారణంగా మరణాలరేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసులసంఖ్య 80,84,383కి చేరగా, 79,24,547మందివరకు కోలుకున్నారు.1,48,195మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనాపాజిటివ్ కేసుల సంఖ్య 67,44,387కి చేరింది. అందులో 66,65,823మంది కోలుకున్నారు. 70,713 మంది మరణించారు.కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,40, 831కి చేరింది. అందులో 39,90,113 మంది కోలుకున్నారు.40,210మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితులసంఖ్య 35,63,322కి చేరింది. అందులో 35,19,342 మంది కోలుకున్నారు. 38,033 మంది మరణించారు.

# ప్రతి పదిలక్షల జనాభాలో 77వేల మందికి కరోనా

### ● ప్రపంచంలో 60.12కోట్లమందికి వైరస్ ● 64.72 లక్షలమంది మృతి



జెనీవా, ఆగస్టు 22: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి. ప్రతి పదిలక్షల మందిలో 77,128 మందికి కరోనా సోకుతుంటే వారిలో 830.3 మంది చనిపోతున్నారు. సోమవారం నాటికి ప్రపంచదేశాల్లో 60.12 కోట్లమందికి కరోనాసోకి 64.72 లక్షలమంది చనిపోయారు. మరో 43,912 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 57.56 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.91 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనాబాధితులు 21.89 కోట్లమందివరకూ ఉంటే వారిలో 18.95 లక్షలమంది చనిపోయారు. మరో 9409మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 50.51 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో కొట్టుమిట్టాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 11.32 కోట్లకుపైగా నమోదుకాగా మరో 15.17 లక్షలమంది చనిపోయారు. మరో 9608 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.రికవరీలు 10.66 కోట్లకుపైగా నమోదుకాగా మరో 50.85 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.02 కోట్లమందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 14.61 లక్షలమంది చనిపోయారు. మరో 13,215 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 73.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికాదేశాల్లో మొత్తం 6.33 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.23 లక్షలమంది చనిపోయారు. మరో 10,550 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 6.11 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8.88 లక్షలమందిఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,57,285 మంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,02,353 మందిపరిస్థితి ఆందోళనగానే ఉన్నట్లు తేలింది. ఇక 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.20 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 18,757 మందిచనిపోయారు. రికవరీలు 1.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,82,584 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

## బిజెపి ముందు తలవంచను: మనీశ్ సిసోడియా



న్యూఢిల్లీ, ఆగస్టు 22: నూతన మద్యం విధానంలో అవకతవకలపై కేంద్ర దర్యాప్తు సంస్థల విచారణను ఎదుర్కొంటోన్న ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా ఓ కీలక విషయం వెల్లడించారు. బిజెపి నుంచి తనకు ఆఫర్ వచ్చిందని తెలిపారు. తనపై ఉన్న కేసుల్ని మూసివేసేందుకు ఆప్‌నువదిలి, బిజెపిలో చేరాలని కోరుతూ ఆ ఆఫర్‌పంపారన్నారు. కానీ నేనొక రాజ్‌పుత్‌ను. మహా రాణాప్రతాప్ వారసుడిని. నేను నా తలనైనానరుక్కుంటాను కానీ,అవినీతి కుట్రదారుల ముందు మాత్రం తలవంచను. నాపై పెట్టినవన్నీ తప్పుడు కేసులే.మీరు ఏంచేయాలనుకుంటే అదిచేసుకోండి. నాకొచ్చిన సందేశానికి ఇదే నా సమాధానం' అంటూ మనీశ్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# భారత్‌లో కీలక నేతపై ఆత్మాహుతి దాడికి కుట్ర

## రష్యాలో పట్టుబడిన ఐఎస్ బాంబర్





మాస్కో, ఆగస్టు 22: భారత్‌లోని ఉన్నతస్థాయి రాజకీయ నాయకుడిపై ఆత్మాహుతి బాంబుదాడికి పాల్పడేందుకు శిక్షణపొందిన ఒక ఐసిస్ ఉగ్రవాదిని రష్యా అధికారులు పట్టుకున్నారు. మధ్య ఆసియా దేశం అయిన రష్యాలో ఈ ఉగ్రవాదిపట్టుబడటం వెనుక మహ్మద్‌ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకే అత్యున్నతస్థాయి నేతను హత్యచేయాలని ఆత్మాహుతి శిక్షణ పొందినట్లు తేలింది. దేశంలోని టాప్ నిఘా వ్యవస్థ ఎఫ్ఎస్‌బి ఉగ్రవాదిని అదుపులోకి తీసుకున్నట్లు ప్రకటించింది. రష్యా ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ బోర్డు వివరాలప్రకారంచూస్తే ఏప్రిల్‌నుంచి జూన్ మధ్య కాలంలో ఉగ్రదాడి నిర్వహించేందుకుగాను ఈ విదేశీ ఉగ్రవాదికి శిక్షణ ఇచ్చారని టర్కీ ప్రభుత్వ వార్తా సంస్థ టాస్ వెల్లడించింది. అదుపులోకి తీసుకున్న ఉగ్రవాది మధ్య ఆసియా దేశానికి చెందినవాడని, భారత్‌లోని పాలనలో ఉన్న అధికార పార్టీలో అత్యున్నతస్థాయి వ్యక్తిని హత్యచేసేందుకు ఆత్మాహుతి బాంబరుగా మారినట్లు ఎఫ్ఎస్‌బి వెల్లడించింది. టెలిగ్రామం మెసెంజర్ ఖాతాలద్వారా ఈ సైద్ధాంతిక ఉగ్రవాది వ్యవహారం మొత్తం వెలుగులోకి తెచ్చారు. ఇస్తాంబుల్‌లో ఇసిస్‌ప్రతినిధితో పలు సార్లు ఈతడు కలుసుకున్నట్లు ఎఫ్ఎస్‌బి పౌరసంబంధాల అధికారి తెలిపారు. ఐఎస్ చీఫ్ ఆదేశాలమేరకు తాను రష్యాకు వెళ్లాలని చెప్పారని, భారత్‌కువెళ్లేందుకు అవసరమైన పత్రాలు సాధించిన తర్వాత భారత్‌కువెళ్లి అక్కడ ఉగ్రచర్యల్లోకి ప్రవేశించాలని చీఫ్ ఆదేశాలు అందినట్లు తెలిపారు. మహ్మద్ ప్రవక్తను కించపరిచిన భారత్‌లోని అత్యున్నతస్థాయి నేతను హత్యచేసేందుకు తాను భారత్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలిపాడు. ఇంటరాగేషన్ చేస్తున్న విడియోను రష్యా సిపిఆర్ సోమవారం విడుదల చేసింది. ఇందుకోసం తనకు ప్రత్యేకశిక్షణ కూడా ఇచ్చారని, శిక్షణ తర్వాతనే తాను రష్యాకు వచ్చానని, అక్కడినుంచి భారత్‌కు వెళ్లేందుకు కార్యాచరణ ప్రారంభించినట్లు తెలిపారు. బిజెపి అధికారప్రతినిధి నుపుర్ శర్మ పార్టీ ఢిల్లీ విభాగంలో పనిచేసే నవీన్‌జిందాల్‌ను పార్టీ హైకమాండ్ సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. అత్యంతక్రూరమైన ఐసిస్, అనుబంధ సంఘాలు ఇరాక్, సిరియాల్లో అనేక దాడులకు బాధ్యత వహించిన సంఘాలను భారత్‌లోను చట్టవ్యతిరేక సంస్థలుగా నిషేధం విధించారు. హటాత్తుగా సోవియట్ ఎఫ్ఎస్‌బి అధికారులు చేసిన ప్రకటనతో ఇపుడు భారత్‌లోని ప్రధాన నగరాల్లో భద్రతను మరింత కట్టుదిట్టంచేసారు.

## జయలలిత మృతిపై కీలక ప్రకటన చేసిన ఎయిమ్స్ వైద్యులు



చెన్నై, ఆగస్టు 22: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత డెత్ మిస్టరీ ఎట్టకేలకు వీడింది. అపోలో ఆసుపత్రి తప్పేంలేదని, ఆమె తీసుకున్న కొన్ని రకాల ఆహారపదార్థాల వల్లే ఆరోగ్యం మరింత విషమించిందని స్పష్టం చేసింది ఎయిమ్స్. కేక్స్, స్వీట్లే ఆమె ప్రాణం తీశాయని స్పష్టం చేసింది ఎయిమ్స్ బృందం. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన తర్వాత చికిత్స అందిస్తున్న సమయంలో ఆమె ద్రాక్ష, కేక్, స్వీట్లు తీసుకున్నారని, ఫలితంగా ఆమె ఆరోగ్యం మరింత క్షీణించిందని చెప్పారు. ఈ మేరకు జయలలిత మృతిపై కమిషన్‌కు ఎయిమ్స్ వైద్య బృందం మూడు పేజీల నివేదికను సమర్పించింది. అనారోగ్యంతో అపోలో ఆసుపత్రిలో చేరకముందే జయలలితకు బిపి, షుగర్, థైరాయిడ్ అధిక స్థాయిలో ఉన్నాయని ఎయిమ్స్ వైద్య బృందం తెలిపింది. అపోలో ఆసుపత్రిలో చేరడానికి ముందు ఆమె స్వీట్లు, కేక్, ద్రాక్షపళ్లను తిన్నారని ఆమె ఫ్యామిలీ డాక్టర్ శివకుమార్ వెల్లడించారు. 2016 సెప్టెంబర్ 28న ఆమె ఆరోగ్యం క్షీణించిందని, ఊపిరితిత్తుల సమస్య తలెత్తిందని వెల్లడించింది ఎయిమ్స్.అక్టోబర్7న ఆమెకు ట్రాక్టియోస్టమీ చికిత్సను ప్రారంభించారని తెలిపింది. అక్టోబరు 14 నుంచి లండన్ డాక్టర్ రిచర్డ్ బీలే, ఎయిమ్స్ వైద్యులు, అపోలో ప్రత్యేక వైద్యులు జయ కు చికిత్స అందించారని చెప్పింది. డిసెంబర్ 3వ తేదీ నాటికి జయ ఆరోగ్యం మరింత క్షీణించిందని, 4వ తేదీన శ్వాస తీసుకోవడానికి కూడా చాలా ఇబ్బంది పడ్డారని, దీంతో ఆమెకు ఎక్మో ఏర్పాటు చేసి 24 గంటల పటు పర్యవేక్షించారని పేర్కొంది. 5వ తేదీని ఆమె గుండె, మెదడు పనిచేయలేదని, ఆమె మృతి చెందారని చెప్పింది. జయకు అందించిన చికిత్సలో ఎలాంటి లోపం లేదని తన నివేదికలో స్పష్టం చేసింది.

## బీహార్ సిఎం నితీష్‌కు షాక్.. దాడి చేసిన 13 మంది అరెస్ట్



పాట్నా, ఆగస్టు 22: బీహార్‌లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. బీహార్ సిఎం నితీష్ కుమార్‌కు తృటిలో చేదు అనుభవం తప్పింది. సిఎం కాన్వాయ్‌పై దాడి జరిగిన ఘటన రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఘటనలో పోలీసులు 13 మందిని అరెస్ట్ చేశారు. పూర్తి వివరాలిలా ఉన్నాయి. బీహార్‌లో ఇటీలే మహాఘట్ కూటమితో కొత్త ప్రభుత్వం ఏర్పడిన సంగతి విదితమే. కాగా సిఎం నితీష్ కుమార్ సోమవారం గయా పట్టణంలో పర్యటించాల్సి ఉంది. ఈ పర్యటనలో భాగంగా నితీష్ కుమార్, గయాకు హెలీకాప్టర్‌లో వెళ్లగా, లోకల్‌గా తిరిగేందుకు ఆయన కాన్వాయ్ అక్కడికి బయలుదేరింది. ఈ నేపథ్యంలో పాట్నా-గయా హైవేపై సంచలన ఘటన చోటు చేసుకుంది. అక్కడ కొందరు వ్యక్తులు నిరసనలు తెలుపుతున్నారు. గౌరీచక్ ప్రాంతానికి చెందిన వ్యక్తి కొద్దిరోజులుగా తప్పిపోవడం ఆ తర్వాత శవమై కనిపించడంతో కలకలం మొదలైంది. ఈ ఘటనలో పోలీసుల వైఖరిని నిరసిస్తూ వారుఆందోళనలు చేస్తున్నారు. ఇదే సమయంలో సిఎం కాన్వాయ్ అటుగా రావడంతో నిరసనకారులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో కోపోద్రిక్తులైన యువకులు కార్లపై రాళ్లు విసిరారు. దీంతో కాన్వాయ్‌లోని నాలుగు కార్ల అద్దాలు ధ్వంసమయ్యాయి. కాగా వారి దాడి సందర్భంగా సిఎం కారు లో లేకపోవడం, ఎవరికీ గాయాలు కాకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కాన్వాయ్‌పై దాడికి సంబంధించిన సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసు అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిరసనకారులను చెదరగొట్టి కాన్వాయ్‌ను అక్కడి నుంచి పంపించారు. తాజాగా ఈ ఘటనతో సంబంధం ఉన్న 13 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. ఇక సిఎం కాన్వాయ్‌పై దాడి ఘటన బిజెపి అనుకూలంగా మారింది. ఈ క్రమంలో బిజెపి నేతలు స్పందిస్తూ బీహార్‌లో మళ్లీ అక్రమార్కుల రోజులు వచ్చాయని చెప్పడానికి ఇదే నిదర్శనమని పలువురు పేర్కొన్నారు.


# ఢిల్లీ వారణాసి బుల్లెట్‌రైల్‌ప్రాజెక్టుపై చేతులెత్తేసిన రైల్వే!

### హైవే-2లో అనేక వంపులున్నాయని వెల్లడి



న్యూఢిల్లీ, ఆగస్టు 22: దేశరాజధాని ఢిల్లీనుంచి ప్రముఖ పుణ్యక్షేత్రం, ప్రధానిమోడీ సొంత నియోజకవర్గం అయిన వారణాసికి ప్రతిపాదించిన బుల్లెట్‌రైలు ప్రాజెక్టుపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈప్రాజెక్టుసాధ్యాసాధ్యాలపై రూపొందించిన నివేదికను రైల్వేబోర్డు తిరస్కరించింది. ఆమార్గంలో అనేక వంపులున్నాయని, అలాంటి మార్గంలో 350 కిలోమీటర్ల వేగంతో బుల్లెట్‌రైలు నడపడం అసాధ్యమని తేల్చిచెప్పింది. రైల్వేబోర్డు కార్యదర్శి ఆర్ఎన్‌సింగ్ నేతృత్వంలో బుల్లెట్‌రైలు ప్రాజెక్టుపై గత వారం నిర్వమించిన సమీక్ష సమావేశంలో ఈనిర్ణయం వెలువడింది. ఢిల్లీ వారణాసి మార్గంలో 800 కిలోమీటర్లకు పైగా పొడవైన మార్గంలో బుల్లెట్‌రైలు కారిడార్‌ను నిర్మించాలన్న ప్రతిపాదనలు వచ్చాయి. ఈ ప్రాజెక్టును సాధ్యాసాధ్యాల అధ్యయన నివేదికనునేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్‌తాజాగా అందచేసింది. నేషనల్ హైవే2 పొడవునా చేపట్టాలని, భూసేకరణ సులువు కావడంతోపాటు నిర్మాణ వ్యయం తగ్గుతుందని తన నివేదికలో వెల్లడించింది. గత వారం జరిగిన సమావేశంలో చర్చజరిగింది. ఎన్‌హెచ్2 గుండా అనేక చోట్ల మలుపులున్నాయని, అలాంటి మార్గంలో 350 కిమీ వేగంతో రైలు నడపలేమని సమా వేశంలో వెల్లడించారు. ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న ముంబయి అహ్మ దాబాద్ బుల్లెట్‌ప్రాజెక్టుపై రైల్వే బోర్డు ప్రస్తుతం దృష్టిపెట్టింది. ప్రాజెక్టు ఆల స్యం కారణంగా ఇప్పటికే అంచనా వ్యయం 1.50 లక్షలకోట్లకు చేరిందని అధికారులు చెపుతున్నారు. హైస్పీడ్ కారిడార్ నిర్మాణానికి ఒక్కోకిలో మీటర్‌కు రూ.200 కోట్లు ఖర్చవుతుంది. ఈక్రమంలోనే సెమీ హైస్పీడ్ రైళ్లు వందేభారత్ రైళ్లను నడపడం మంచిదని రైల్వేబోర్డు అభిప్రాయపడుతోంది. 160 నుంచి 200కిలోమీటర్ల వేగంతో నడిచే ఈ రైళ్లురాబోయే మూడేళ్లకాలంలో వివిధ మార్గాల్లో 400 వరకూ అందు బాటులోకి రానున్నాయి.

## పాక్ మాజీ ప్రధానికి ఊహించని షాక్..



ఇస్లామాబాద్,ఆగస్టు 22: పాకిస్థాన్‌మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఏ క్షణంలోనైనా అరెస్ట్‌కావచ్చు. ఉగ్రవాద నిరోధకచట్టం కింద ఇమ్రాన్‌ఖాన్‌పై అరెస్ట్ వారెంట్ జారీ చేశారు.ఆగస్టు 20నఇమ్రాన్‌ఖాన్ ఐజిని, జడ్జీని బెదిరించారని ఆ తర్వాత ఇమ్రాన్‌పై కేసు నమోదైంది. అయితే పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్(పిఐటి) నాయకులు సోమవారం తెల్లవారుజామున కూడాఈ హెచ్చరికలు జారీచేశారు. ఆగస్టు 20న ఇస్లామాబాద్‌లో జరిగినర్యాలీలో ఇమ్రాన్‌ఖాన్ దేశ వాతావరణాన్ని చెడగొట్టేందుకు ప్రయత్ని స్తున్నారని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. అంతేకాకుండా ఇస్లామాబాద్ ఐజి సహా పలువురు పోలీసు అధికారులను బెదిరిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అందిన నివేదిక ప్రకారం, మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను ఎప్పుడైనా అరెస్టు చేయవచ్చు. లేదంటే గృహ నిర్బంధంలోనైనా ఉంచవచ్చు.

## కేంద్ర మంత్రి అరెస్టు కోరుతూ సరిహద్దుల్లో నిర్బంధం

లక్నో, ఆగస్టు 22: యుపిలోని లఖీంపూర్ ఖేరీలో గతేడాది రైతుల్ని కారుతో తొక్కించిన కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రాను అరెస్టు చేసి జైలుకు పంపినా బాధిత కుటుంబాలకు మాత్రం న్యాయం జరగలేదు. దీంతో సదరు కుటుంబాలు ఇప్పటికీ పరిహారం అందక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులు మరోసారి ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సోమవారం నిరసనలు చేపట్టాలని సంయుక్త్ కిసాన్ మోర్చా నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ-యుపి సరిహద్దు సమీపంలోని ఘాజీపూర్‌లో నిరసన తెలుపుతున్న రైతులను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## తీస్తాసెతల్వాద్ బెయిల్‌పిటిషన్‌పై 25కి విచారణ వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 22: హక్కుల కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్‌మంజూరుపై గుజరాత్‌ప్రభుత్వం వివరణ ఇవ్వాలని సుప్రీం కోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. 2002లో గుజరాత్‌లోజరిగిన అల్లర్లకేసుల్లో సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారన్న అభియోగంపై తీస్తా సెతల్వాద్‌ను గుజరాత్ పోలీసులు అరెస్టుచేసారు. సుప్రీంకోర్టు ముగ్గురుసభ్యుల బెంచ్ జస్టిస్ యుయు లలిత్ ఈ పిటిషన్‌ను విచరాణకు స్వీకరించింది. ఈ కేసును అత్యవసర విచారణకుసైతం అంగీకరించింది. సెతల్వాద్ తరపున ప్రముఖ సీనియర్ న్యాయవాది కపిల్‌సిబాల్, అపర్ణభట్‌లు తమ వాదనలు వినిపించారు. కోర్టు పిటిషనర్ వాదనలు విన్నతర్వాత కేసును ఈనెల 25వ తేదీకి వాయిదావేసి ఆరోజు విధిగా విచారణ కొనసాగిస్తామని హామీ ఇచ్చింది. విచారణప్రారంభంలోనే జస్టిస్ లలిత్ సిబాల్‌నుద్దేశించి ప్రశ్నిస్తూ బెంచ్‌లో తాను సభ్యునిగా కొనసాగడంలో ఏదైనా అభ్యంతరం ఉందా అని ప్రశ్నించారు. ఆయన గతంలో సోహ్రాబుద్దీన్‌షేక్ ఎన్‌కౌంటర్‌కేసులో వాదనలు వినిపించారు. తమకు ఎలాంటి అభ్యంతరాలు లేవని సిబాల్ స్పందించారు. ఆ తర్వాతనే విచారణప్రారంభించారు. సిబాల్ పోలీసులు నమోదుచేసిన ఎఫ్ఐఆర్‌పై తమ వాదనను వినిపిస్తూ జకియాజాఫ్రికేసులో సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఆ తీర్పులో ఉన్న వ్యాఖ్యలను అప్పగించినట్లుగా ఉందని, పిటిషనర్‌పై అంతకుమించి ఆరోపణలు లేవని వెనువెంటనే ఆమెను కస్టడీలోకి తీసుకున్నారని ఆరోపించారు.

# ప్రజలను రెచ్చగొట్టడంలో ముందుండే బిజెపి



**హైదరాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** ఎన్నికలు వస్తేనే బిజెపి వాళ్లకు ఆలయాలు వస్తాయా? అంటూ మాజీ మంత్రి పొన్నాలలక్ష్మయ్య ప్రశ్నించారు.

- ఎన్నికలు వస్తేనే ఆలయాలు గుర్తుకు వస్తాయా?
- మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధి జరగలేదని ఒక శాసనసభ్యుడు రాజీనామా చేసి ఉప ఎన్నికకు కారణమయ్యాడన్నారు. బిజెపి, కెసిఆర్ బహిరంగ సభలకు జనాలు వచ్చారని చెపుతున్నారు. ఎన్నికల సమావేశాలకి ప్రజలు రాలేసనిది ఉందా? అన్నారు. రాజకీయ పార్టీ మీటింగ్‌లకు జనం వస్తారని, ఎట్లా వస్తారో అందరికి తెలుసునన్నారు. గతంలో గ్రేటర్ ఎన్నికల్లో చార్మినార్ ఆలయంలో అమిత్ షా మొక్కి వెళ్లడన్నారు. సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని అమిత్ షా దర్శించుకున్నారన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు బిజెపి వాళ్లకు ఆలయాలు గుర్తుకొస్తాయా? అన్నారు. మొన్న కెసిఆర్, నిన్న అమిత్ షా మునుగోడులో మీటింగ్ పెట్టారన్నారు. ఒక్క ఓటు రెండు రాష్ట్రాలు అంటూ మోసం చేసింది బిజెపి కాదా అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే సెప్టెంబరు 17 విమోచన దినం జరుపుతామని అంటున్నారని, ప్రజలను రెచ్చగొట్టడంలో బిజెపి ముందు ఉంటుందన్నారు. గడిచిన ఎనిమిది సంవత్సరాలలో బిజెపి ఏం చేసిందన్నారు. విద్యుత్ సంస్థలు బకాయిలు ఉన్నాయని, ప్రైవేటు పరం నోటిఫికేషన్ వేయడం సిగ్గు చేటు అన్నారు. కెసిఆర్ నీకు ఎనిమిది సంవత్సరాలు కేంద్రంపై పోరాటం చేశావన్నారు. కృష్ణా జలాలపై తెలంగాణ వాటా ఎంత అని మునుగోడు ఎన్నికల ముందు అడుగుతావా అన్నారు. ర్రజలను రెచ్చగొట్టి ఓట్లు రాబట్టే కుట్ర చేస్తున్నావన్నారు. కెసిఆర్ పూర్వీకులు ఎక్కడ అన్నారు. కెసిఆర్ దోపిడి దారుడని చెప్పిన బిజెపి నేతలు ఎందుకు ఆయనపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. దేశంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్ఎస్‌కుమూడే సమయం దగ్గర పడిందన్నారు. ఈ మీడియా సమావేశంలో టిపిసిసి సెక్రటరీ కోట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కెసిఆర్ రైతు వ్యతిరేకి అన్న అమిత్‌షాపై మంత్రి కెటిఆర్ మండిపాటు

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** కేంద్రమంత్రి అమిత్‌షా సిఎం కెసిఆర్‌ను రైతి వ్యతిరేకి అనడం ఈ దశాబ్దపు జోక్ అని మంత్రి కెటిఆర్ మండిపడ్డారు. ఒకవైపు కెసిఆర్ ఆలోచన విధానాల నుంచి రూపొందించిన రైతు బంధు వంటి కార్యక్రమాలను మక్కికి మక్కిగా కాపి కొట్టి పిఎం కిసాన్‌గా పేరు మార్చిన కేంద్ర ప్రభుత్వం ఎవరిది అంటూ ప్రశ్నించారు. రైతు వ్యతిరేక నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకుని వచ్చి 700 మంది రైతుల ప్రాణాలను బలికొన్న తరువాత దేశ రైతంగం తీవ్ర వ్యతిరేక వల్ల క్షమాపణ చెప్పిన వారు ఎవరు అంటూ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఫసల్ భీమా యోజనలో చేరలేదని కెసిఆర్ విమర్శిస్తున్న అమిత్ షా, మరి గుజరాత్ అదే పథకాన్ని ఎందుకు తిరస్కరించిందో, అదే పథకం నుంచి ఎందుకు వైదొలిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. మీ సొంత రాష్ట్రం గుజరాత్‌లోని రైతాంగానికి ఎలంటి ప్రయోజనం కలిగించని ఈ పథకం తెలంగాణ రాష్ట్రానికి ఏ విధంగా లబ్ది చేకూరుస్తుందో చెప్పాలన్నారు. ఇప్పటికైనా అర్ధరహితమైన మిఫోక్రసీని అమిత్ షా వదిలి పెట్టాలని కెటిఆర్ సూచించారు.

## ఓపెన్ వర్సిటీ ఎంబిఎ ఎంట్రన్స్ దరఖాస్తు గడువు 29

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఏంబీఏ(హాస్పిట్ అండ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్)కోర్సులో చేరడానికి నిర్వహించే నఎంట్రన్స్ టెస్ట్‌కు దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచుతూ యూని వర్సిటీ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 29 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు వర్సిటీ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఎంబీఏ(హాస్పిటల్ అండ్ హెల్త్ మేనేజ్‌మెంట్) కోర్సును అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్(ఏఐహెచ్‌సీఎం), కృష్ణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(కిమ్స్), దారూసలాం ఎడ్యుకేషనల్ ట్రస్ట్(డీఈటీ) సంయుక్తంగా ఎంబీఏ కోర్సును నిర్వహించనున్నాయి. పూర్తి వివరాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు వర్సిటీ అధికారులు తెలిపారు.

## ఘనంగా రాజ్‌బహాదూర్ వెంకటరామిరెడ్డి జయంతి వేడుకలు

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** హైదరాబాద్ పోలీసు కమిషనరేట్‌కు నైజాం కాలంలో కొత్వాల్‌గా పనిచేసి సమర్థుడైన అధికారిగా పేరొందిన రాజ్ బహాదూర్ వెంకటరామిరెడ్డి 153వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. వైఎంసిఏ చౌరస్తాలో గల రాజ్ బహాదూర్ వెంకటరామిరెడ్డి విగ్రహానికి ఈ సందర్భంగా సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖ ప్రజల కోసం ఎలా పనిచేయవచ్చు అనేది రాజ్ బహాదూర్ వెంకటరామిరెడ్డి నైజాం కాలంలోనే నిరూపించారని అన్నారు. ఇప్పటి తరానికి ఆయన ఆదర్శప్రా యుడని, ఆయన అనుసరించిన విధానా లు ఎప్పటికీ ఆమోద యోగ్యమని ఆనంద్ తెలిపారు.



వైఎంసిఏ చౌరస్తాలోని రాజ్‌బహాదూర్ వెంకటరామిరెడ్డి విగ్రహానికి పూలమాల వేసిన తర్వాత నిర్వాహకులు, అవార్డులు అందుకున్న పోలీసు అధికారులతో కొత్వాల్ ఆనంద్

నైజాం కాలంలో 14 ఏళ్ల పాటు కొత్వాల్‌గా పనిచేసిన ఆయన అనేక అంశాలలో ఘనాపాటిగా నిలిచారని ఆనంద్ కొనియాడారు. రాజ్‌బహాదూర్ వెంకటరామిరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సొసైటీ నిర్వాహకులు కోదండ లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులతో పాటు ఎస్ఈఆర్‌టి ఛైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, రెడ్డి బాలికల హాస్టల్ కార్యదర్శి మట్టా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంతకుముందు రాజ్ బహాదూర్ వెంకటరామిరెడ్డి స్మారకార్థం ప్రతీ ఏడాది ఉత్తమ పోలీసులకు ఇచ్చే అవార్డులను ఈసారి దీనికి ఎంపికైన సిసిఎస్ ఎస్ఐ మదన్‌కుమార్ గౌడ్, ఆమన్‌గల్ సిఐ ఉపేందర్ రావులకు కొత్వాల్ ఆనంద్ అందజేశారు. ఈ అవార్డు కింద ఇద్దరు పోలీసు అధికారులకు బంగారు పతకంతో పాటు ఐదు వేల రూపాయల నగదు రివార్డు లభించింది.

## భాగస్వాముల వేధింపుల కారణంగానే నిజామాబాద్‌లో రియల్టర్ కుటుంబం ఆత్మహత్య

### సూర్యప్రకాష్ సూసైడ్ లెటర్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** నిజామాబాద్ పట్టణంలో సంచలనం రేపిన రియల్టర్ సూర్యప్రకాష్ కుటుంబం ఆత్మహత్యలో కొత్త విషయాలు వెలుగు చూడసాగాయి. ఆదివారం వెలుగుచూసిన ఆ దారుణం వెనుక సూర్యప్రకాష్‌తో రియల్ ఎస్టేట్ లో భాగస్వాములుగా వున్న వెంకటసందీప్, కిరణ్‌కుమార్, కల్యాణ్ చక్రవర్తిలు కారణంగా పోలీసులు అను మానిస్తున్నారు. తన భార్య అక్షయ, కుమార్తె ప్రత్యూష, కుమారుడు అద్వైత్‌లతో కలిసి ఆత్మహత్య చేసుకునే ముందు సూర్యప్రకాష్ రాసిన సూసైడ్ లెటర్‌ను పోలీసులు హోటల్ గది నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఈ లేఖ అసలైందో...? కాదో...? నిర్ధారించుకునేందుకు ఫోరెన్సిక్ పరీక్షలకు పంపిన పోలీ సులు ఇదే విషయమై సూర్యప్ర కాష్ కుటుంబీకులను విచారించసాగారు. మరోవైపు సూర్యప్రకాష్ భాగస్వాములుగా వున్న వెంకట సందీప్, కిరణ్‌కుమార్, కల్యాణ్ చక్ర వర్తిలను విచారించేందుకు రెడీ అ వుతున్నారు. వీరికి ఫోన్‌లు చేసి వెంటనే విచారణకు హాజరు కావాలని పోలీసులు ఆదేశించినట్లు సమాచారం. మరోవైపు ఈ ముగ్గురు కొన్ని రోజుల క్రితం సూర్యప్రకాష్‌పై దాడిచేసి, బలవంతంగా కొన్ని పత్రాలపై సంతకాలు పెట్టించుకున్నట్లు అతని బంధువులు పోలీసులకు చెప్పినట్లు సమాచారం. తమకు పలువురు పోలీసు అధికారు లు తెలుసునని, వారి ద్వారా కేసులు నమోదు చేయించి జైలుకు తరలిస్తామని బెదిరించిన ట్లుగా సూర్యప్రకాష్ బంధువులు పోలీసు లకు వెల్లడించినట్లు తెలిసింది. నిజా మాబాద్ పట్టణానికి చెందిన సూర్యప్రకాష్ మొదట ఆదిలాబాద్ వలసవెళ్లి ఆ తరువాత హైదరాబాద్‌కు రావడం తెలిసిందే. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లిలో చేబట్టిన వెంచర్ విషయంలో సూర్యప్రకాష్‌కు భాగస్వాములతో విబేధాలు తలెత్తినట్లుగా పోలీసులకు సమాచారం అందినట్లు తెలిసింది. దీనిపై నిజామాబాద్ పోలీసులు అన్ని కోణాల్లో విచారించసాగారు. సూర్యప్రకాష్ కుటుంబం ఆత్మహత్యను ఎసిపి వెంరటేశ్వర్లు తన బృందంతో స్వయంగా విచారిస్తున్నారు. ఈ కేసులో ఒకటి రెండు రోజుల్లో సూర్యప్రకాష్ భాగస్వాములను అరెస్టు చేసే అవకాశాలున్నాయి.

## కూకట్‌పల్లి జెఎన్‌టియులో ఉద్రిక్తత

### ఎన్ఎస్‌యుఐ విద్యార్థుల అరెస్ట్

**హైదరాబాద్ (వివేకానందనగర్‌కాలనీ), ఆగస్టు 22, ప్రభాతవార్త :** జేఎన్టీయూలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఎన్ఎస్‌విఐ



విద్యార్థులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

విద్యార్థులు సోమవారం జెఎన్‌టియూలో ఆందోళన నిర్వహించారు. గత సెమిస్టర్ ఫలితాలలో పెట్టిన క్రెడిట్ డిటెన్షన్, గ్రేస్ మార్కులు వెనక్కి తీసుకోవాలని విశ్వవిద్యాలయం మెయిన్‌గేట్ ముందు ఎన్ఎస్‌యూఐ వి ద్యార్థి సంఘం నేతలు ధర్నాకు దిగారు. విద్యార్థులు ఆందోళన చేస్తున్న విష యాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థులను వారించే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులకు విద్యార్థులకు మధ్య తోపులాట జరిగింది. ఆందోళన శృతిమించడంతో పోలీసులు లాఠీచార్జ్ చేసి విద్యార్థులను అదుపులోకి తీసుకొని కెపిహెచ్‌బి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## ప్రభుత్వ పాఠశాలలకు గ్రాంట్స్ మంజూరు చేయాలి

### కెజిబివి, మోడల్ స్కూళ్లకు మెస్ బిల్లులు ఇవ్వాలి: ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు స్కూల్ గ్రాం ట్స్ విడుదల చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలు ప్రారంభమై 2 నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు గ్రాంట్స్ విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. సమగ్రశిక్ష పథకంలో బాగంగా పాఠశాలల గ్రాంట్ ఇస్తారని కేంద్రం 60 శాతం.. రాష్ట్రం 40 శాతం నిధులు ఉంటాయని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ చివరి వారంలో గానీ, మే నెల మొదటి వారంలోగానీ కేంద్ర ప్రభుత్వం తమ 60 శాతం గ్రాంట్‌ను విడుదల చేసే వారని..ఈ ఏడాది ఆగస్టు 22 నాటికి కూడా కేంద్రం నిధులను విడుదల చేయకపోవడం వలన నేటికి పాఠశాలలకు నిర్వహణ గ్రాంట్ విడుదల చేయలేదన్నారు. కేజీబీవీలకు మరియు మోడల్ స్కూల్స్‌కి మెస్‌బిల్స్ కూడా చెల్లించలేదన్నారు. పాఠశాలలు ప్రారంభించిన నాటి నుంచి పాఠశాల నిర్వహణకయ్యే ప్రతి పైసా ప్రధానోపాధ్యాయులు తమ జీతాల నుంచి భరిస్తున్నారని అన్నారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాల ఖర్చుకూడ వారి జీతాల నుంచే భరించారన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎన్నికైన పార్లమెంటు సభ్యులు కేంద్ర విద్యా శాఖ మంత్రితో మాట్లాడి సమగ్ర శిక్ష పథకం గ్రాంట్ విడుదల చేయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తమ వంతు వాటా 40 శాతం నిధులనైనా విడుదల చేసి పాఠశాలలకు నిర్వహణ గ్రాంట్స్‌ను కేజీబీవీ, మోడల్ స్కూల్స్‌కి మెస్ బిల్లులను విడుదల చేయాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రభుత్వం 12 గంటలు కూడా కరెంటు ఇవ్వడం లేదు

### కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం నోరు తెరిస్తే 24 ఉచిత కరెంటు ఇస్తున్నాం అని చెప్తుందని, కానీ ప్రభుత్వం మాత్రం 12గంటలకు కూడా ఇవ్వడం లేదని కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట అన్నారు. వానాకాలం సాగు మొదలైప్పటి నుంచి కరెంటు ఇస్తున్నామంటున్న ప్రభుత్వం అది ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. పేరు మాత్రం ఉచిత విద్యుత్ ఇస్తున్నామని అంటుందని, పవర్‌కట్‌లు, మద్యమద్యలో లోడ్ సమస్యలు అంటూ ట్రిప్ అవ్వడం వంటి సమస్యలతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాణ్యమైన విద్యుత్ అందక బోర్లు కాలిపోతున్నాయన్నారు. ఇది రైతుల మీద అదనపు భారం పడుతుందన్నారు. అంతేకాక పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఇలానే కరెంటు వస్తే బోరు బావిల మీద ఆధారపడి సాగుచేస్తున్న వరి, మొక్కజొన్న, పసుపు ఇలాంటి పంటలు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అధిక వర్షాలు పడి పంటలకు నష్టం జరిగిందన్నారు ఉన్న పంటలను కాపాడుకుందాం అంటే వచిచన రాని కరెంటుతో పంటలు నష్టపోతే రైతాంగం ఎలా బతకాలో ప్రభుత్వం చెప్పాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కిసాన్ కాంగ్రెస్ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. నాణ్యమైన విద్యుతపై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే అన్ని జిల్లాల్లోని విదుయత్ కార్యాలయాలను ముట్టడిస్తామన్నారు.

## టిఆర్ఎస్ నేతలు కుసంస్కారులు, అజ్ఞానులు

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్

**హైదరాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** ప్రేమతో తల్లికి దండం పెట్టినా, కళ్లులేని కబో దులకు అది కూడా వేరేలా కనిపిస్తుంది బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ మండిపడ్డారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు పెట్టాడని టిఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలపై ధీటుగా స్పందించారు. ముందు నుంచీ పెద్దలను గౌరవించే సంస్కృతి బిజెపికి ఉందన్నారు. అందులో భాగంగానే అమిత్ షాను ఒక పెద్దఅన్నగా భావించి, బండి సంజయ్ సాయం చేశారన్నారు. ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం బయటకు వచ్చిన హోంమంత్రి అమిత్‌షాకు ఒక తమ్ముడిలా సాయం చేస్తే దాన్ని అధికార పార్టీ నేతలు తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ఢిల్లీకి తాకట్టుపెట్టారనడం ఎంతవరకు సమజసం అన్నారు. ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టే చర్య కాదని సుభాష్ అన్నారు. కేంద్రమంత్రి అమిత్‌షా రాష్ట్ర పార్టీ అధినేత ఇచ్చిన గౌరవం చూసి టిఆర్ఎస్ నేతలు సోయి తప్పి వ్యవహరిస్తున్నాన్నారు. అవినీతి, కుటుంబ, నియంతృత్వ, అరాచక, గడీల టిఆర్ఎస్ పాలనను గద్దె దించాలని తెలంగాణ ప్రజలు నిర్ణయించుకోవడంతో నయా నిజాం వారసులు, తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారన్నారు.

## కీచక ప్రధానోపాధ్యాయుడికి దేహశుద్ధి

- విద్యార్థినులతో వికృత చేష్టలు

**వైరా, ఆగస్టు 22, ప్రభాతవార్త:** విద్యార్థినుల పట్ల వికృత చేష్టలు చేసిన ప్రధానోపాధ్యా యునికి గ్రామస్థులు దేహశుద్ధి చేసిన సంఘటన సిరిపురం ఉన్నత పాఠశాలలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఇటీవల ప్రభుత్వ అట్టహాసంగా 75 వసంతాల ఆజాది కా అమృతోత్సవాల్లో భాగంగా దేశభక్తి, త్యాగనిరతి విద్యార్థులకు పెంపొందిం చేందుకు ప్రభుత్వాలు ఆయా పాఠశాలల విద్యార్థులకు గాంధి సినిమాను ఉచితంగా ప్రదర్శన చేయించారు. దీనిలో భాగంగా వైరా మండలంలోని సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న సలాది రామారావు విద్యార్థినిలను చిత్ర ప్రదర్శనకు తోడ్కొని వెళ్లారు. ప్రదర్శన సమయంలో విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించి వికృత చేష్టలు చేయడంతో విద్యార్థినిలు ఇంటికి వచ్చి విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పిల్లలపై అసభ్యంగా ప్రవర్తించిన సదరు ప్రధానోపాధ్యా యుడిని నిలదీయగా, తనకు ఏమి తెలియదంటూ బుకాయించడంతో పెద్ద ఎత్తున గుమిగూడి ఆయనపై దాడి చేశారు. దాడి చేస్తారన్న సమాచారంతో ప్రక్కనే ఉన్న సర్పంచ్ ఇంట్లోకి చొరబడ్డ అతనిని గ్రామస్థులు వదలకుండా చితకబాదిన సంఘటన ఈ గ్రామంలో చోటు చేసుకుంది. ఇతను గతంలో కూడా రావినూతలలో, తల్లాడ హైస్కూల్‌లో కూడా ఇలాంటి ఘటనలే చేశాడని గ్రామస్థులు ఇతనిపై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున గుమిగూడి ప్రధానోపాధ్యాయుడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వైరాలో ఎంఈవోగా పనిచేసిన ఇతను తర్వాత తల్లాడ ప్రధానోపాధ్యాయులుగా చేరి ఎంఈవోగా తిరిగి పునర్నియామకం జరిగేందుకు ప్రయత్నాలు చేసినా ఇలాంటి గొడవలు ఉండ టంతో అతనిని ఎంఈవో పోస్ట్ ఇవ్వకుండా అధికా రులు అడ్డుకున్నారనేది ప్రచారం జరుగుతుంది. విషయం తెలుసుకున్న వైరా ఎస్సై వీరప్రసాద్, తల్లాడ ఎస్సై సురేష్‌లు తన సిబ్బందితో గ్రామంలోకి వెళ్లిన జనాన్ని అదుపుచేయడం కష్టతరమైంది. వైరా ఎస్సైను వివరణ కోరగా జిల్లా విద్యాశాఖ అధికారి ఉపా ధ్యాయులను నియమించి సంఘటనపై నివేదిక తనకు పంపించాలని ఆదేశించారని, ఇది అందిన తర్వాత అతనిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. తనకు ఇంకా ఎలాంటి ఫిర్యాదు అంద లేదని, గ్రామంలో ఆందోళన జరుగుతుందని తెలిసి బందోబస్త్‌తో వెళ్లామని, విషయాలు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

### కేసును నీరుగార్చేందుకు పెద్దల యత్నం

ఇలాంటి నీచ సంఘటనలు విద్యార్థినిలను అభద్రతా భావంలోకి నెట్టిన కీచక ప్రధానో పాధ్యాయుడిని కాపాడేందుకు ఉపాధ్యాయ సంఘ నేతలు, కొందరు రాజకీయ నాయకులు విద్యార్థినిల తల్లిదండ్రులతో మాట్లాడి కేసు లేకుండా చేసేందుకు ప్రయత్నాలు జరపడం కొసమెరుపు, ఏదీ ఏమైనా విద్యాబుద్దులు నేర్పి సమాజంలో గౌరవ స్థానంలో నిలపాల్సిన గురువులు ఇలాంటి దుశ్చర్యలు చేయడం సభ్యసమాజం తలదించుకోవాల్సిన విషయం అని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు విషయాన్ని పరిశీలించి దోషులపై కేసు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని విద్యార్థినిల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘ నాయకులు, మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## కొత్త బిసి గురుకులాల్లో అదనపు ప్రవేశాలు

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్త బిసి గురుకులాల్లో అదనపు ప్రవేశాలకు అవకాశం కల్పించాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రతీ జిల్లాకు ఒక బిసి గురుకుల పాఠశాలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో వీటిలో 5, 6, 7 తరగతుల్లోన అదనపు ప్రవేశాలకు అవకాశం కల్పించనున్నారు. ఇప్పటికే కొత్త బిసి గురుకులాల పాఠశాలలకు ఏర్పాటుకు అవసరమైన ప్రాంతాలను గుర్తించడం జరిగింది. ఆయా ప్రాంతాలోలన గురుకుల పాఠశాలలకు అనువైన భవనాల కోసం అధికారులు అన్వేషణ చేస్తున్నారు.

## దేశంలో ఎక్కడ అక్రమాలు జరిగినా తెలంగాణకు లింక్ ఉన్నట్లు వెల్లడవుతోంది!

### పిసిసి సీనియర్ నాయకుడు బక్క జడ్సన్

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** దేశంలో ఎక్కడా అక్రమాలు జరిగినా తెలంగాణాకు లింకు ఉన్నట్లు బయట పడుతుందని టిపిసిసి సీనియర్ నాయకలు బక్కడ జడ్సన్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఢిల్లీలో మద్య అక్రమాలలో కూడా తెలంగాణకు లింకులు ఉన్నాయన్నారు. గతంలో సిని నటులు 16 మంది డ్రగ్స్ మాఫియాలో ఇరుక్కున్నప్పుడు పేర్లు వచ్చాయన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దేశం ముందు అవమాన పరిచారన్నారు. 1500 మంది అమరవీరుల త్యాగ ఫలితంగా వచ్చిన తెలంగాణ కెసిఆర్ కుటుంబం వల్ల అవమానాలకు గురవుతుందన్నారు. అన్న హజారే ఢిల్లీ అక్రమాలపై నోరు విప్పి మాట్లాడాలన్నారు.





వివరాలను వెల్లడిస్తున్న సిపి మహేష్ భగవత్

## అంతర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్టు

### రూ.1.3 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం

**హైదరాబాద్ (నేరేడ్‌మెట్), ఆగస్టు 22, ప్రభాతవార్త:** అంతర్ రాష్ట్ర గంజాయి ముఠాను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.1.3 కోట్ల విలువైన గంజాయిని స్వాదీనం చేసుకున్నట్లు రాచకొండ సీపీ మహేష్ భగవత్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం నేరేడ్‌మెట్‌లోని సీపీ కార్యాలయంలో ఇందుకు సంబంధించి వివరాలను వెల్లడించారు. 590 కిలోల గంజాయితో పట్టుబడిన ఆరుగురిని ఎల్‌బీనగర్ జోన్ స్పెషల్ ఆపరేషన్ టీమ్, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు మహారాష్ట్రకు చెందిన కిరణ్ పరుశురామ్ పర్కలే అని పోలీసులు తెలిపారు. ఇతను 2019లో ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర నుంచి గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు తమ దర్యాప్తులో తేలిందని సిపీ మహేష్ భగవత్ పేర్కొన్నారు. కిరణ్‌కి రాజు, భీమాతో తనకు పరిచయం ఏర్పడింది. ఇద్దరు గంజాయి అమ్మేవారు కిరణ్ గంజాయిని కిలో రూ. 3వేల రూపాలయకు కొనుగోలు చేసి కిలో రూ. 15000 నుంచి 20 వేల వరకు విక్రయిస్తున్నారు. ఆదివారం విశ్వసనీయ సమాచారం మేరకు ఎల్‌బీనగర్ జోన్‌కు చెందిన స్పెషల్ ఆపరేషన్ టీమ్ అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులతో కలిసి కిరణ్, అజయ్ మహదేవ్ ఇతాపే, సంతోషళ్, అనిల్ గైక్వాడ్, ఆకాశ్, శివాజి చౌదరి, వినోద్ లక్ష్మణ్ గాడే, భూక్య సాయి కుమార్‌లను గంజాయ్ సప్లయ్ చేస్తుండగా పట్టుకున్నారు. వీరి నుంచి 8 మొబైల్ ఫోన్లు, రూ.1900 నగదు, మారుతి స్విఫ్ట్ కారు, మహీంద్రా పికప్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇంకా పరారీలో మరో ముగ్గురు ఉన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సరిహద్దు అడవుల్లోనే పులి సంచారం!

- భయాందోళనల్లో అటవీ గ్రామాల ప్రజలు
- ఇప్పటికే దుక్కిటెద్దును బలిగొన్న వైనం

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మహాముత్తారం, మల్హర్‌రావు, మహదేవపూర్, కాటారం, పలిమెల మండలాల్లో పులి సంచరించడంతో ఈ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కొన్నినెలల క్రితం కాటారం మండలంలోని వీరాపూర్ గ్రామ సమీప అడవుల్లో పులి కదలికలపై అటవీ శాఖ అధికారులు అప్రమత్తమై ప్రజలకు, పశు కాపరులకు ఇతరులకు సూచనలు జారీ చేసి పులి భారి నుండి కాపాడారు. అయినప్పటికినీ రెండు లేగ దూడెలను బలిగొంది. దీంతో అటవీ, పోలీసు అధికారులు రంగ ప్రవేశం చేసి ప్రజలను అడవికి వెళ్లవద్దని సూచిస్తూ అడవిలో ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేసి పులి కదలికలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి ఎలాంటి ప్రాణహాని లేకుండా చూశారు. ఇది ఇలా ఉండగా మరికొన్ని రోజులకు మల్హర్‌రావు మండలంలో, మహాముత్తారం మండలం, మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం సమీప గ్రామాల్లో మరియు ప్రాజెక్టుల వద్ద పులి అగుపించినట్లు పలువురు తెలిపారు. మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లో ఎగువన అత్యధికంగా కురిసిన వర్షాల నేపథ్యంలో ఆప్రాంతాల నుండి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలైన ఇవతలి వైపునకు పులులు వచ్చి ఉంటాయని అటవీ అధికారులు అంచనా వేసుకున్నారు. మహాముత్తారం మండలంలో ఒగేదేపై దాడి చేయడంతో పాటు భూపాలపల్లి సమీప అడవుల్లో ఓఆర్టీసీ డ్రైవర్ పులిని చూసినట్లు ప్రత్యక్షంగా చెప్పడంతో అటవీ అధికారులు ఆయా మండలాల్లో పులి పాద ముద్రలను, ఆనవాళ్లను గుర్తించారు. కాగా ఈప్రాంతంలో ఎప్పటికప్పుడూ పశువుల కాపారులు, ఇతరులు తిరుగుతూ ఉంటారు. పులి సంచారంతో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు బయటకు వెళ్లాలంటే జనుచుకుంటున్నారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మహాముత్తారం, మహదేవపూర్, పలిమెల మండలాలు పూర్తిగా మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతాలు కాగా ఈప్రాంతంలో పులి సంచారం ఎక్కువగానే అనే భయంలో ప్రజలు కాలంవెల్లదీస్తున్నారు. ఆదివారం పలిమెల మండలంలోని ముకునూర్ సమీప అడవుల్లో పెద్దపులి సంచారాన్ని చూసినట్లు స్థానిక ప్రజలు తెలుపడం విశేషం. కాగా మహాముత్తారం మండలం కనుకునూరు పలిమెల మండలం ముకునూరు గ్రామాల మధ్యలో, కామన్‌పల్లి అటవీ గ్రామంలో పెద్దపులి సంచరించిందని స్థానికులు తెలుపుతున్నారు. పూనెం రాంబాబుకు చెందిన దుక్కిటెద్దుపై దారుణంగా పులి దాడి చేసి చంపినట్లు స్థానికులు తెలిపారు. దీంతో అటవీ అధికారులు అప్రమత్తమై క్షేత్ర స్థాయిలో ఆయా గ్రామాల ప్రజలు ఆవులను, మేకలను, గొర్లతో పాటు ఇతర పశువులను మేపడానికి అటవీ ప్రాంతాల్లోకి వెళ్లరాదని అదేవిధంగా ప్రజలు కూడా ఏఅవసరాలకు



ఆనవాళ్లను సేకరిస్తున్న అటవీ అధికారులు

కూడా అడవికి వెళ్లరాదని అటవీ అధికారులు హెచ్చరించారు. పులి వెళ్లిపోయిందని సమాచరం ఇచ్చే ప్రజలు గ్రామంలోనే ఉండాలని సూచించారు. దీంతో అటవీ గ్రామాల ప్రజలు, ఆదివాసీలు, గిరిజన ప్రజలు అడవిలోకి వెళ్లకుండా బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా ప్రజలు బయటకు వెళ్లరాదని అటవీ అధికారులు సూచించారు. పులి ప్రాణానికి ఎవరైనా హానీ తలపించే విధంగా ప్రయత్నిస్తే వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అటవీ శాఖ ఉన్నతాధికారులు తెలుపుతున్నారు. ఏదిఏమైనా గత సంవత్సరంన్నర కాలం నుండి ఈప్రాంతంలో పులి సంచారంపై ఈప్రాంత ప్రజలు ఎప్పుడూ ఏం జరుగుతుందోనని, పులి బాధ నుండి ఈప్రాంత ప్రజలు ఎప్పుడూ ఊపిరి పీల్చుకుంటామని ఎదరుచూస్తున్నారు.

# కెసిఆర్ అవినీతికి అమిత్‌షా రక్షణ

## మండిపడిన ఉత్తమ్, భట్టి, మధుయాష్కి, మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి పాల్పడిన ముఖ్యమంత్రి కెసిఆర్‌పై బిజెపి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో లేదో స్పష్టం చేయాలని కాంగ్రెస్ పార్టీ నేతలు సోమవారం కేంద్రహోంమంత్రి అమిత్ షాను ప్రశ్నించారు. ఈ మేరకు ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్, ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా బిజెపి ప్రభుత్వం, అమిత్ షాపై ఆరోపణలు చేశారు. ఆదివారం మునుగోడులో జరిగిన బిజెపి సమావేశంలో అమిత్ షా ప్రసంగం అస్పష్టంగా ఉందన్నారు. అత్యంత నిరాశ పరిచిందన్నారు. కాళేశ్వరం కెసిఆర్ ఏటిఎం అని అమిత్ షా చేసిన ప్రకటనలో కొత్తేమి లేదన్నారు. అదే ఆరోపణలను పలు సార్లు చేశారని, అవే పునరావృతం కాకుండా సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్, ఇన్‌కంటాక్స్ తదితర సంస్థలను ఎందుకు విచారణకు ఆదేశించలేదో స్పష్టంచేయాలన్నారు. బిజెపి, టిఆర్‌ఎస్‌లు గల్లీ మే కుస్తీ, ఢిల్లీ మే దోస్తీలాగా మునిగి తేలుతున్నాయని అందరికి తెలుసునన్నారు. అందుకే కెసిఆర్ అవినీతిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అమిత్ షా చేసిన ప్రకటన, ఇద్దరు రహస్య మిత్రులే అన్న కాంగ్రెస్‌పార్టీ వాదనను సమర్థించడం అన్నారు.
మునుగోడు నియోజకవర్గం, నల్గొండ జిల్లా ప్రజలకు మేలు చేసే ఎలాంటి ప్రకటనను అమిత్ షా చేయలేదని మధుయాషిక అన్నారు. బిల్కిస్ బానో కేసులో ఏడుగురిపై సామూహిక అత్యాచారం, హత్య కేసులో 11 మంది దోషులను విడుదల చేయడంపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. రేపిస్టులను, హంతకులు విడుదల సందర్భంగా బిజెపి నేతలు వారిని సత్కరించడమే కాకుండా సంస్కారి అని పిలవడం సిగ్గుచేటు అన్నారు. బిజెపి తమ విద్వేష రాజకీయాలతో కర్ణాటకను నాశనం చేసిందని మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గుజరాత్ తోడు దొంగలుకు ఇక్కడ అధికారం ఇస్తే మన తెలంగాణ నాశనమైపోతుందన్నారు.

# అమిత్‌షాకు చెప్పులు అందిస్తే తప్పేమిటి?

## మంత్రి కెటిఆర్ ట్వీట్‌కు బండి సంజయ్ రియాక్షన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 22:** బిజెపి అగ్రనేత అమిత్‌షా తెలంగాణ బిజెపి చీఫ్ బండి సంజయ్... చెప్పులు అందించిన వీడియో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై టిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, పరిశ్రమలు,ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారంటూ ట్వీట్ చేశారు. దీనిపై బండి సంజయ్ స్పందిస్తూ అమిత్‌షాకు చెప్పులు అందిస్తే తప్పేముందని ప్రశ్నించారు. ప్రణబ్,నరసింహన్‌కు కాళ్లు మొక్కిన కెసిఆర్... కోవింద్‌కు ఎందుకు మొక్కలేదంటూ దుయ్యబట్టారు. మేం పాదరక్షలు మాత్రమే గౌరవంతో అందిస్తామని,మేం గులామ్‌లు కాదని, మజ్లీస్‌కు సలాం కొట్టే వారసులం అసలే కాదని,అవసరం తీరాక పాదాలు పట్టి లాగే అలవాటు మాకు లేదంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. కవిత మద్యం ఇష్యూను డైవర్ట్ చేసేందుకే అమిత్‌షా చెప్పులు మోసానంటూ నా పై ప్రచారం చేస్తున్నారన్నారు.

# నిర్దిష్టమైన లక్ష్యాలతో ఉన్నతస్థాయి

## టిటిడి విద్యార్థులకు ఇఒ ధర్మారెడ్డి హితవు

**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** విద్యా ర్థినీ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరేందుకు విద్యార్థి దశలోనే నిర్దిష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోవాలని ,చక్కటి ప్రణాళికతో లక్ష్యాలను సాధించుకోవాలని టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి హితవు చేశారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిరంతరం గుర్తుపెట్టుకోవాలని, జీవితంలో ఎన్ని ఇబ్బందులు వచ్చినా నిరాశ చెందకూడదని చెప్పారు. టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆర్ట్సు కళాశాలను సోమవారం ఉదయం ఇఒ ధర్మారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా ప్రతి తరగతికి వెళ్లి అక్కడ విద్యార్థులతో మమేకమై, అధ్యాపకుడిగా పాఠ్యాంశాలు, బోధన, విద్యార్థుల వ్యవహారశైలి తదితర వాటిపై ఆరా తీశారు. ప్రేరణాత్మక సందేశాన్ని ఇచ్చారు. అకుంఠిత దీక్ష, శ్రమతో ఎంతటి కష్టాన్నయినా ఎదుర్కోవచ్చన్నారు. సాధనమున పనులు సమ కూరు ధరలోన...అనే పద్యాన్ని విద్యార్థులకు విపులీకరించారు. ఇందుకు ఉదాహరణగా ఏకల వ్యుడి కథను వివరించారు. భగవద్గీతలోని కొన్ని ముఖ్యమైన ఘట్టాలను ఉదహరించారు. మంచి స్థాయికి ఎదిగేందుకు క్రమశిక్షణ ఎంతో అవసరమ న్నారు. భగవంతునికన్నా ముందు తల్లిదండ్రులను గుర్తుంచుకోవాలని, మన భవిష్యత్తుకు మార్గనిర్దే శనం చేసేది తల్లిదండ్రులు,గురువులు మాత్రమేనని అన్నారు. పరిశుభ్రత దైవమని గాంధీజీ బోధించారని, ఆ ప్రకారం మన పరిసరాలను మనమే శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులు నెలలో రెండుసార్లు శ్రమదానం చేసి కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.
అనంతరం కళాశాలలోని బాటనీ, కెమిస్ట్రీ పరిశోధన శాలలను ఈఓ అధ్యాపకులతో కలిసి పరిశీలించారు. కళాశాల వెనుక భాగంలో ఉన్న వ్యర్థాలను తొలగించి ఆహ్లాద కరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కళాశాలలో స్పోర్ట్స్ కాంప్లెక్స్, తగినంతమంది సెక్యూరిటీ గార్డులను ఏర్పాటుచేయాలని జెఇఒ సదాభార్గవికి ఇఒ సూచిం చారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డితోబాటు జెఇఒ సదాభార్గవి, సిఇ నాగేశ్వరరావు, ఎలక్ట్రికల్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, విద్యాశాఖ అధికారి గోవింద రాజన్, అదనపు ఆరోగ్యఅధికారి డాక్టర్ సునీల్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, అధ్యాపకులు ఉన్నారు.

# రామగుండం ఎన్టీపిసిలో రణరంగం

## కార్మికులపై పోలీసుల లాఠీఛార్జి

## 10 మంది ఒప్పందకార్మికులకు గాయాలు

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రామగుండం నేషనల్ థర్మల్ పవర్ ప్రాజెక్టు (ఎన్టీపీసీ) వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కాంట్రాక్టు కార్మికులపై పోలీసులు లాఠీ చార్జి చేశారు. పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సంబంధించిన కాలపరిమితి ఈ నెలాఖరుతో ముగుస్తోంది. ఈ నేపథ్యంలో యాజమాన్యం ఒప్పుకున్న డిమాండ్లను వెంటనే అమలు చేయాలని సోమవారం కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు ఎన్టీపీసీ గేటు వద్ద ధర్నా చేపట్టారు. దీనిపై యాజమాన్యం ఎంతకీ స్పందికపోవడంతో ఎన్టీపీసీ అధికారులతో పాత డిమాండ్ల విషయమై చర్చించేందుకు కాంట్రాక్టు కార్మికులు ప్రయత్నించారు. అయితే అందుకు సీఐఎస్ఎఫ్ సిబ్బంది అడ్డుకోవడంతో కాంట్రాక్టు కార్మికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సీఐఎస్ఎఫ్ సిబ్బంది, కాంట్రాక్టు కార్మికుల మధ్య వాగ్వావాదం చోటు చేసుకుంది. బలవంతంగా యాజామాన్యం వద్దకు వెళ్లే ప్రయత్నం చేయడంతో ఉభయ వర్గాల మధ్య వివాదం తలెత్తి ఘర్షణ వాతావరణం నెలకొంది. వారిని చెదరగొట్టేందుకు కాంట్రాక్టు కార్మికులపై లాఠీఛార్జ్ చేశారు. దీంతో ఆగ్రహానికి గురైన కార్మికులు, కార్మిక సంఘాల నేతలు వారిపై రాళ్లు రువ్వడంతో లాఠీ ఛార్జి చేయాల్సి వచ్చిందని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో 10 మంది కాంట్రాక్టు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషయమంగా ఉన్నట్లు తెలియవచ్చింది. విషయం తెలిసిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న స్థానిక పోలీసులు కాంట్రాక్టు కార్మికులను అదుపు చేసే ప్రయత్నం చేశారు. పరిస్థితుల్లో ఎన్టీపీసీ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా పెద్ద ఎత్తున పోలీసు బలగాలు మొహరించాయి.

### న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి: కార్మిక సంఘాల జెఎసి

ఎన్టీపీసీ యాజమాన్యం తమతో చేసుకున్న ఒప్పందంలో పేర్కొన్న డిమాండ్ల పరిష్కారానికి ప్రయత్నిస్తు న్నామని కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు వెల్లడించారు. డిమాండ్ల పరిష్కారం కోసం ధర్నా నిర్వహిస్తున్న తమపై సీఐఎస్ఎఫ్ పోలీసులు వచ్చి దాడి చేశారని ఆరోపించారు. యాజమాన్యం తమతో చర్చించాల్సిన పద్ధతి ఇదేనా అని ప్రశ్నించారు. వెంటనే తమపై దాడి చేసిన అధికారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నాయ్యమైన తమ సమస్యలను పరిష్కరించాలని, ఇందుకు యాజమాన్యం తమతో చర్చలు జరపాలని కోరారు.

# రైల్వేలో ఇంధన పొదుపు, నీటి నిర్వహణపై చర్యలు అవసరం

- జోన్‌లో 'భద్రత, పనితీరు'పై ద.మ.రైల్వే జిఎం అరుణ్‌కుమార్‌జైన్ విడియో కాన్ఫరెన్స్




**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రైల్వేలో ఇంధన పొదుపు నీటి నిర్వహణకు కచ్చితంగా చర్యలు తీసుకోవాలని ద.మ రైల్వే జనరల్ మేనేజర్ (ఇన్‌చార్జి) జిఎం అరుణ్ కుమార్ జైన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం నాడు సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో జోన్‌లో భద్రత, పని తీర్చు అన్న అంశంపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ విభాగాల ఉన్నతాధికారులతో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్, నాందేడ్, విజయవాడ, గుంతకల్ గుంటూరు మొత్తం ఆరు డివిజన్ల డివిజినల్ రైల్వే మేనేజర్ల విడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో పాల్గొన్నారు. జోన్‌లో రైళ్ల నిర్వహణ సమయ పాలనపై తీసుకున్న వివిధ చర్యలను జిఎం అరుణ్ కుమార్ జైన్ సమావేశంలో సమీక్షిస్తూ.. భారీ వర్షాల సమయంలో రైళ్లు సజావుగా సాగడానికి, వర్షాకాలంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై దృష్టి పెట్టాలని ఆయన నొక్కి చెప్పారు. అనంతరం జోన్‌లో చేపట్టిన పలు ప్రత్యేక తనిఖీలను కూడా జిఎం ఈ సందర్భంగా సమీక్షించారు. క్షేత్ర స్థాయిలో భద్రత చర్యలను కచ్చితంగా పాటించేలా తనిఖీలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ను మెరుగు పరచాలని ఆదేశించారు. లోకో పైలెట్లు మరియు అసిస్టెంట్ లోకో పైలెట్లతో సహా భద్రతా సిబ్బంది కోసం నిర్వహిస్తున్న శిక్షణ మరియు కౌన్సిలింగ్‌పై కూడా ఆయన సమీక్ష జరిపారు.
ముఖ్యంగా గత ఐదు సంవత్సరాలలో ఏర్పాటు చేసిన నూతన రైల్వే లైన్లపై అలాగే అనుమతించబడిన గంటకు 110 కిమీ వేగంతో రైళ్ల నిర్వహణపైనా సమీక్షిస్తూ పలు ఆదేశాలు జారీ చేశారు. గుర్తించిన మార్గాలలో వీటి పనితీరును పరీక్షించారు. జోన్‌లో అమలులో ఉన్న వేగపరిమితులను కూడా ఆయన సమీక్షించారు.
రైళ్ల రాక పోకలు మరింత వేగవంతంగా నిర్వహించేలా వీలున్న చోట్ల సాధ్యమైనంత మేరకు పరిమితులు తొలగించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జోన్ వ్యాప్తంగా మౌళిక సదుపాయాల కల్పన విద్యుదీకరణ పనులను వేగవంతంగా నిర్వహిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యాలకు చేరుకోవచ్చని జిఎం అధికారులకు సూచించారు. అనంతరం అరుణ్ కుమార్ జైన్ జోన్ వ్యాప్తంగా రైల్వే స్టేషన్లు, గూడ్స్ ఎన్‌జిటి మార్గదర్శకాలను అమలు చేయడం పై కూడా సమీక్షించి కీలక ఆదేశాలు జారీ చేశారు.

# అమిత్‌షా.. అబద్ధాలకు బాద్‌షా



- అధికార కాంక్ష తప్ప ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని పసలేని ప్రసంగం అమిత్‌షాది
- టిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల ఆత్మాభిమానానికి వేల కోట్ల రూపాయలతో ఎమ్మెల్యేలని కొన్నట్లుగా బిజెపి ఖరీదు కడుతుందని టిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ అన్నారు. మునుగోడు ప్రజల స్వాభిమానం ముందు బిజెపి పార్టీ బట్టేబాజ్ తనం ఓడిపోవడం ఖాయమన్నారు. తెలంగాణ ఆత్మగౌరవన్ని, ఇక్కడి ప్రజల ఆకాంక్షలను ఢిల్లీ షాదూషాలు ఎన్నటికి అర్థం చేసుకోలేన్న సంగతి మునుగోడులో కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన ప్రసంగంతో మరోసారి రుజువు అయిందన్నారు. అబద్ధాలకు పెద్ద కొడుకు అమిత్ షానే అన్నారు. అధికార కాంక్ష తప్ప ప్రజల ఆకాంక్షలను పట్టించుకొని పసలేని ప్రసంగం చేశారన్నారు.
అమిత్ షాతో మునుగోడు ప్రజలకు పావలా ప్రయోజనం లేదన్నారు. గాడిత గాగ్రానికి ఒంటే ఓహో అంటే ఒంటే అందానికి గాడిద ఆహా అన్నట్లుగా మోడి ప్రభుత్వం పనితీరు గురించి అమిత్ షా చెప్పుకున్నారని కెటిఆర్ ఎద్దేవా చేశారు.
నల్లా చట్టాలతో అన్న దాతల ఉసురు తీద్దామనుకున్న బిజెపి పార్టీ నేతలు, రైతు పక్ష పాతి అయిన కెసిఆర్‌ను విమర్శించడాన్ని చూసి హిపోక్రసీ కూడా ఆత్మహత్య చేసుకుంటుందన్నారు. మొన్న నల్లచట్టాలతో దేశ రైతులకు ఉరితాడు బిగించాలనుకున్న మోడి ప్రభుత్వం తాగాజా విద్యుత్ చట్టంతో వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టే కుట్రలకు తెరతీసిందన్నారు. తెలంగాణ రైతుల నోట్లో మట్టి కొట్టి కొట్టేలా కేంద్ర చేస్తున్న కుట్రలపై కెసిఆర్ చేసిన ఆరోపణలకు మునుగోడు వేదికగా అమిత్ షా జవాబు చెప్తారన్నారు. కానీ ఆయన ఈ విషయాన్ని దాటవేశారని కెటిఆర్ తెలిపారు. దేశాన్ని ఏలుతున్న బిజెపి ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న అమిత్ షా నుంచి అనేక అంశాలపైన తెలంగాణ ప్రజలు స్పష్టతను ఆశించారని అయితే బిజెపి పార్టీకి అలవాటు అయిపోయిందన్నారు.
దేశ వ్యవసాయరంగానికి నూతన దిక్సూచిగా అనేక విప్లవాత్మకమైన పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు వ్యతిరేకి అని అమిత్ షా మాట్లాడటం ఆయన అవగాహన రాహిత్యానికి, కళ్లుండి చూడలేని కబోదితానికి నిదర్శనం అన్నారు. ఈ దేశ రైతులకు ఏం చేయాలన్న విషయాలపై అసలు అవగాహన లేని మోడి ప్రభుత్వానికి ఓ దారి చూపించింది ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు బంధు పథకం పేరును పిఎం కిసాన్‌గా మార్చారన్నారు. వేల కోట్ల కాంట్రాక్టులతో ఒక ఎమ్మెల్యేను కొన్న బిజెపి పార్టీ, మునుగోడు నియోజకవర్గానికి ప్రత్యేకంగా కోట్లాది రూపాయల ప్యాకేజిని ప్రకటిస్తుందని అంతా ఆశించారన్న కెటిఆర్, గోల్ మాల్ గుజరాత్‌కు తప్పగోల్డ్ మెడల్ తెలంగాణకు రూపాయి ఇచ్చే సంస్కారం, ఆ పార్టీకి లేదన్నారు. అమిత్ షా లాంటి నాయకులు తెలంగాణ గడ్డమీద అసత్యాలతో ప్రచారం చేసిన ఇక్కడి ప్రజలు నమ్మరన్నారు.
అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి కిలోదొడ్డు బియ్యాన్ని కొంటామంటున్న అమిత్ షా ఇప్పుడు అధికారంలో ఉన్నది తమ పార్టీ అన్న విషయాన్ని మరిచిపోయారన్నారు. రాజకీయ ప్రయోజనం లేదన్న ఒకే ఒక్క కారణంతో కావలనే తెలంగాణ రైతులు పండించిన ధాన్యాన్ని కొనకుండా ఇక్కడి రైతాంగాన్ని గోస పెట్టుకుంటున్న బిజెపి నేతలు మాటలను ఎవరు నమ్మరన్నారు.
పండించిన పంటను కొనకుండా తొండి షరతులు పెట్టి వేధిస్తున్న రైతు ద్రోహులు బిజెపి నేతలు అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై అమిత్ షా నుంచి ఏదైనా మంచి మాట చేప్తారని ఆశించారని, బిజెపి రైతన్నలతో పాటు నేతలన్నకు కూడా ద్రోహం చేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలని సంపూర్ణంగా నిరుత్సాహానికి గురి చేసిందన్నారు. ఏనాటికైనా తెలంగాణ ప్రజల అవసరాలను ఆకాంక్షలను అర్థం చేసుకోలేరని నిరూపితమైందన్నారు.

# పెరిగిన విద్యుత్ యూనిట్ ధర

- రూ.4.16 నుండి రూ.6.46 వరకూ పెరుగుదల
- తెలంగాణ డిస్కంలపై మరింత భారం
- ఇప్పటికే రూ.55 వేల కోట్ల ఆర్థిక నష్టాలు
- రూ.20 వేల కోట్ల అప్పులు
- ఆందోళనకరంగా పంపిణీ సంస్థల పరిస్థితి

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** పవర్ ఎక్స్ఛేంజ్‌లో విద్యుత్ పంపిణీ సంస్థలకు ఉన్న బకాయిలు వసూలు కావడంతో అదే సమయంలో మార్కెట్‌లో కరెంట్ యూనిట్ ధర పెరిగింది. దీంతో మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు చేస్తున్న తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలపై (టిఎస్ డిస్కంలు) మరింత అదనపు భారం పడనుంది. ఇప్పటికే దాదాపు 55 వేల కోట్ల రూపాయల మేర నష్టాల పాలై, 25 వేల కోట్ల రూపాయల అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలకు పెరిగిన విద్యుత్ యూనిట్ ధరలు భారంగా పరిణమించనున్నాయి. రాష్ట్రాల డిస్కంల బకాయి సమస్య పరిష్కారం కావడంతో మూడు పవర్ ఎక్స్ఛేంజీలైన ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజీ, పవర్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా, హిందూస్తాన్ పవర్ ఎక్స్ఛేంజీలకు సంబంధించి రియల్ టైమ్ మార్కెట్‌లో విద్యుత్ యూనిట్ ధరలు గరిష్టానికి చేరుకున్నాయి.
గురువారం రాత్రి యూనిట్ ధర 7 రూపాయలు ఉండగా, అది ప్రస్తుతం 13 రూపాయలకు చేరుకుంది. ఈ సెగ్మెంట్లో సగటు యూనిట్ ధర 4.16 రూపాయల నుండి 6.46 రూపాయలకు పెరగడం విశేషం. ఇదే సమయంలో తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు పవర్ ఎక్స్ఛేంజీలో నిత్యం 2 వేల మెగావాట్ల విద్యుత్‌ను కొనుగోలు చేస్తోంది. దీంతో విద్యుత్ కొనుగోలు నిమిత్తం మరింత అదనపు ధరలను చెల్లించాల్సి వస్తోంది. రాష్ట్రంలోని థర్మల్, హైడల్ ప్రాజెక్టుల ద్వారా ప్రస్తుతం ప్రతీ రోజు 111.519 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. అయితే సాధారణ సమయాల్లో ప్రతీ రోజూ ఇంచుమించు 212.148 మిలియన్ యూనిట్ల నుండి 223.531 మిలియన్ యూనిట్ల మేర విద్యుత్‌కు డిమండ్ ఏర్పడుతోంది. దీంతో సింగరేణి నుండి 27.214 మిలియన్ యూనిట్లు, పునరుత్పాదక ఇంధన సంస్థల నుండి 29.011 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను సేకరిస్తుండగా, మిగిలిన దాని కోసం పవర్ ఎక్స్ఛేంజీలపై ఆధారపడ్డాయి. విద్యుత్ ఎక్స్ఛేంజీలో సాధారణ రోజుల్లో యూనిట్ ధర ఒక రేటు, పీక్ డిమాండ్ ఏర్పడినప్పుడు మరో రేటు ఉంటాయి. ఈ విధంగా మార్చి నెలలో సగటు ధర యూనిట్‌కు 8.23 రూపాయలు ఉండగా, పీక్ టైమ్ కావడంతో తెలంగాణ డిస్కంలు 20 రూపాయలు పెట్టి కొనుగోలు చేశాయి. అలాగే ఏప్రిల్ నెలలో సగటు ధర 10.06 రూపాయలు ఉండగా, పీక్ సమయంలో 12 రూపాయలకు, మే నెలలో 6.76 రూపాయల ఉండగా, పీక్ టైమ్ కావడంతో 12 రూపాయలకు కొనుగోలు చేశాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ డిస్కంలు ప్రస్తుతం గరిష్ట డిమాండ్ సమయంలో 2 వేల మెగావాట్ల వరకూ ఎక్స్ఛేంజీలో విద్యుత్‌ను కొంటున్నాయి. ప్రస్తుతం యనిట్ రేటు పవర్ ఎక్స్ఛేంజ్‌లో పెరగడంతో దాని ప్రభావం డిస్కంలపై తీవ్రంగా చూపనుంది. మరోపక్క రాష్ట్రంలో సరఫరా నష్టాలు 15.41 శాతం నుండి 34.49 శాతం వరకూ వస్తుండడం విశేషం. దీనికి తగినట్లుగా ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీల కింద దాదాపు 20 వేల కోట్ల రూపాయల మేర బకాయిలు ఉండడంతో డిస్కంల ఆర్థిక పరిస్థితి ఆందోళన కరంగా తయారైంది.

# రాష్ట్రంలో వెల్లివిరుస్తున్న పచ్చదనం

## హరితహారంతో పెరిగిన 7.7 శాతం గ్రీనరీ

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో చేపట్టిన హరితహారం కార్యక్రమంతో పచ్చదనం వెల్లివిరుస్తున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు 8 విడతలుగా జరిగిన హరితహారంలో 258 కోట్ల మొక్కలు నాటారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.700 కోట్ల వ్యయంతో 109 అర్బన్ ఫారెస్ట్ పార్కులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాగా, ఇప్పటి వరకు రూ.400 కోట్లు వెచ్చించి మొత్తం 39 అర్బన్ ఫారెస్టు పార్కులను ప్రజలకు అందుబాటులో ఉంచారు. తాజాగా, మరో 6 అర్బన్ ఫారెస్ట్ పార్కులను ప్రారంభించడం ద్వారా మొత్తం 45 అర్బన్ ఫారెస్ట్ పార్కులను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. మరోవైపు, హరితహారం కార్యక్రమం విజయవంతానికి రాష్ట్ర అటవీ శాఖ, హెచ్‌ఎండిఏ సంయుక్తంగా అర్బన్ పారెస్ట్ పార్కులను అభివృద్ధి చేస్తున్నాయి. తాజాగా 8వ విడతలతో 19.54 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అటవీ సంరక్షణ, పునరుజ్జీవ చర్యలతో పచ్చదనం, పర్యావరణం పరిఢవిల్లుతున్నది. ప్రభుతం చేపట్టిన హరితహారం కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుండటంతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలచింది. ఇతర రాష్ట్రాల అధికారులు ఈ హరిత హార కార్యక్రమం వివరాలను అధ్యయనం చేసి ఆయా రాష్ట్రాలలో అటవీ సంరక్షణ చర్యలు చేపడుతున్నారు. దీంతో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు మార్గదర్శిగా నిలచింది. ఆరోగ్యంతో ఆపటు ఆహ్లాదం కలిగించేలా హైదరాబాద్‌తో పాటు పలు పట్టణాల్లో అర్బన్ ఫారెస్ట్ పార్కులను ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్ నగరం శివారు ప్రాంతాలలో రూ.22 కోట్లతో హెచ్‌ఎండిఏ 6 పార్కులను అభివృద్ధి చేసింది. ముఖ్యంగా కాంక్రీట్ జంగల్‌గా మారిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా హెచ్‌ఎండిఏ, అటవీ శాఖ అధికారులు రాష్ట్రంలో పచ్చదనం పెంపొదించేందుకు కృషి చేస్తున్నారు. చుట్టుపక్కల ప్రాంతాలలో అర్బన్ లంగ్ స్పేస్ క్రియేట్ చేసేందుకు అర్బన్ ఫారెస్ట్ పార్కులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నందుకు ప్రజలు హర్షిస్తున్నారు.

# కృష్ణయ్య హత్య కేసు నిందితులను శిక్షించాలి



- పోలీసు వ్యవస్థ ఆ దిశగా పనిచేయాలి
- బరితెగించిన వారి మనసుకూడా ఘోషిస్తుంది
- మీడియా సమావేశంలో మాజీమంత్రి తుమ్మల

**ఖమ్మం రూరల్ ఆగస్టు 22, ప్రభాతవార్త:** ప్రజల మనిషి తమ్మినేని కృష్ణయ్యను అత్యంత పాశవికంగా హత్య చేశారు. అటువంటి నిందితులకు శిక్ష పడాలని పోలీస్ వ్యవస్థ ఆదిశగా పనిచేస్తుందనే నమ్మకం ప్రజల్లో కలిగేలా వ్యవహరించాలని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంరూరల్ మండల తెల్దారుపల్లిలో కృష్ణయ్య కుటుంబసభ్యులను కలిసి ఆయన ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన రోజే అత్యంత దారుణంగా కృష్ణయ్యను హత్యచేశారని, వారి ఆటవిక చర్య ఎంతోకాలం ఉండదని, పోలీసు వ్యవస్థ పకడ్బందీగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందనే నమ్మకం ఉందన్నారు. ప్రజల మనోభావాలను గుర్తించి నిందితులకు తగిన శిక్ష పడేలా చూడాలన్నారు. హత్యచేసిన నిందితులు కూడా వారి మనసు బాధపడే విధంగా ఉందని ఏకకంఠంతో ప్రజలు కోరుకుంటున్న విధంగా నిజమైన దోషులను గుర్తించి చట్టపరంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఆ నమ్మకం తనకు ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టపగలు స్వాతంత్ర్య దినోత్సవం రోజు బరితెగించి నడిబజార్లో ప్రజల మనిషిని ఈ రకంగా హతమార్చటం అనేది సభ్యసమాజంలో ఎవరూ ఎక్కడ సమర్థించటంకానీ, సపోర్టు చేయటం అనేది ఎక్కడా కనిపించటం లేదని అన్నారు. చంపిన వారి అంతరాత్మకూడా ఈరోజు ఘోషిస్తుందని తెలిపారు. ఈ కేసు విషయంలో లోతైన దర్యాప్తు చేపట్టాలని అందుకు అధికారులతో సంప్రదిస్తున్నారని, అందుకు తగ్గట్లుగా పోలీసు వ్యవస్థ పనిచేయాలని డిమాండ్ చేశారు. కృష్ణయ్య హత్యకేసులో దోషులకు శిక్షపడాలని అందుకు అవసరమైన వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. విలేకరుల సమావేశంలో కృష్ణయ్య తనయుడు తమ్మినేని నవీన్, టీఆర్‌ఎస్ నాయకులు రామసహాయం నరేష్‌రెడ్డి, సాధు రమేష్‌రెడ్డి, మద్దిమల్లారెడ్డి, బండి జగదీష్, శాఖమూరి రమేష్, అంబటి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ రైతు వ్యతిరేకి కాదు

# రైతు బాంధవుడు

## కేంద్రంపై వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రైతు వ్యతిరేకి కాదని, ఆయన రైతు బాంధవుడని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా మునుగోడు సభలో చేసిన వ్యాఖ్యలపై సోమవారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మోటర్లకు మీటర్లపై ప్రశ్నించిన రైతు ప్రతినిధుల మీద ఎందుకు రుసరుసలాడారని ప్రశ్నించారు. కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇవ్వని రైతు బంధు, రైతు బీమా, 24 గంటల వ్యవసాయ ఉచిత విద్యుత్, సాగు నీరు వంటి వాటిని అమలు చేశారన్నారు. ఈ పథకాలను దేశ మంతా అమలు చేసే దమ్ము, ధైర్యం బిజెపికి ఉందనా అని అడిగారు. కానీ బిజెపి ఎన్నికల మేనిఫేస్టోలో వ్యవసాయనికి ఉపాధి హామీ అనుసంధానం, రైతులకు పెన్షన్లు, రెట్టిపు ఆదాయం చేయడం వంటి వాటిని హామీ ఇచ్చినా అమలు చేయలేదని మండిపడ్డారు. గత యాసంగిలో వరి ధాన్యం కొనమంటే నిరాకరించిన కేంద్రం, బిజెపి అధికారంలోకి వస్తే దొడ్డు బియ్యం సేకరిస్తామని అమిత్ షా చెప్పడం దేనికి సంకేతమని నిలదీశారు. పసల్ బీమాలో కంపెనీలకు చెల్లించేది ఎక్కువ, రైతులకు అందే పరిహారం తక్కువన్నారు.



# విజయ డెయిరీకి పాల కొరత

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న తెలంగాణ విజయ డెయిరీ ప్రైవేటు డెయిరీల పోటీకి ధీటుగా కార్యకలాపాలను నిర్వహించడంలో ఘోరంగా విఫలమవుతోంది. రాష్ట్రంలో విజయ డెయిరీకి పాలు పోసేందుకు రైతులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దీందో విజయ డెయిరీ పాల కొరతను ఎదుర్కొంటోంది. పాలు పోసినందుకుగాను రైతులకు చెల్లించాల్సిన ప్రోత్సాహక సొమ్ము రెండేళ్లుగా పెండింగ్‌లో ఉండిపోయింది. రైతులను ప్రోత్సహించేందుకు లీటరుకు 4 రూపాయల చొప్పున ఇస్తున్నట్లు ప్రకటించినా దాదాపు 100 కోట్ల రూపాయల మేర బకాయిలు పెండింగ్‌లో ఉండిపోయాయి. అంతేకాకుండా పాడి పశువును కొనుగోలు చేసిన రైతులకు 10 వేల రూపాయల రాయితీకి కూడా దిక్కు లేకుండా పోయింది. అలాగే పశువు మరణిస్తే బీమా పరిహారం విషయంలో కూడా మొండి చెయ్యి మిగులుతోంది. ఈ నేపథ్యంలో విజయ డెయిరీకి పాలు పోసేందుకు రైతులు ముందుకు రాకపోగా, ఆ మేరకు ప్రైవేటు డెయిరీలకు సరఫరా చేస్తున్నారు. రోజుకు 3.60 లక్షల లీటర్ల మేరకు పాలు అవసరం కాగా, రాష్ట్రంలోని రైతుల నుండి 2.50 లక్షల లీటర్లు సేకరించగలుగుతోంది. మిగిలిన పాల కోసం కర్నాటక రాష్ట్రంపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడింది.



# అన్న రూపంలో ఉన్న నాన్నకు మనస్ఫూర్తిగా నమస్కరిస్తున్నా...

మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా సినీ,రాజకీయ ప్రముఖులు, అభిమానులు, ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మెగాస్టార్ సోదరుడు పవన్‌కల్యాణ్ కూడ తన అన్నయ్యకు సోషల్‌మీడియా ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం ఈ పోస్టర్ అంతర్జాలంలో వైరల్ అవుతోంది..'నేను ప్రేమించే, గౌరవించే, ఆరాధించే నా ప్రియమైన అన్నయ్యచిరంజీవికి హృదయపూర్వక శుభాకాంక్షలు . పుట్టినరోజు సందర్భంగా మీకు మంచి ఆరోగ్యం, విజయం, కీర్తి కలగాలని కోరుకుంటున్నాను' అని పవన్ కల్యాణ్ పోస్ట్‌చేశారు.. అంతేకాదు మెగాస్టార్ గొప్పతనాన్ని వివరిస్తూ ఓ సందేశం పెట్టారు. 'ఆయన జీవితం తెరిచిన పుస్తకం.. చెమటను ధారగా పోసి సంపాదించిన సొమ్ము నుంచి ఎందరికో సహాయం చేశారు. అన్నిటికన్నా మిన్న ఆయనలోని ఒదిగి ఉండే లక్షణం.. అందరినీ అక్కున చేర్చుకునే విశాల హృదయుడు..అలాంటి సుగుణాలున్న అన్నయ్యకు తమ్ముణ్ణి కావటం నా పూర్వజన్మ సుకృతం.. అన్న రూపంలో ఉన్న నాన్నకు మనస్ఫూర్తిగా నమస్కరిస్తున్నాను..అని పవన్ ఎమోషనల్ సందేశం పెట్టారు.

# అల్లు అర్జున్ 'పుష్ప-2' స్టార్ట్

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ హీరోగా విలక్షణ దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన పుష్ప ది రైజ్,. ఎంతటి ఘనవిజయం సాధించిందో ప్రత్యేకంగా గుర్తుచేయాల్సిన అవసరం లేదు. 2021 బిగ్గెస్ట్ కమర్షియల్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.. రూ.350 కోట్లకు పైగా వసూలు చేసి అల్లు అర్జునన కెరీర్‌లో




అతిపెద్ద విజయంగా నిలిచింది.. ఈసినిమా కంటే కూడ పుష్ప మేనియా ప్రపంచాన్ని ఊపేసింది. అందులోని డైలాగులు, మేనరిజమ్స్ , పాటలు తెలుగు రాష్ట్రాలతోపాటు ప్రపంచ వ్యాప్తంగా బాగా పాపులర్ అయ్యాయి.. ఇంతటి సంచలన విజయం సాధించిన ఈసినిమా రెండో భాగంగా పుష్ప సీక్వెల్ పూజా కార్యక్రమాలు జరిగాయి.. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుంది.. సినిమాకు సంబంధించిన వివరాలు త్వరలోనే తెలియజేస్తాని మేకర్స్ తెలిపారు. రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో ఫహాద్ ఫాజిల్, ధనుంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు నటిస్తున్నారు.

# 'అల్లరి' నరేష్ 'ఉగ్రం' ప్రారంభం

హీరో 'అల్లరి' నరేష్, దర్శకుడు విజయ్ కనకమేడల కాంబినేషన్లఓ వచ్చిన 'నాంది' చిత్రం కమర్షియల్ సక్సెస్ అందుకోవటంతో పాటు విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది.. ముఖ్యంగా అల్లరి నరేష్ ఈచిత్రాన్ని తన సరికొత్త ఇన్నింగ్స్ నాందిగా భావించారు.. వీరిద్దరూ కలిసి తమ రెండో సినిమా కోసం చేతులు కలిపారు. ఇటీవలే ఈచిత్రాన్ని అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే.. కాగా సోమవారం రామానాయుడు స్టూడియోస్‌లో ఈచిత్రాన్న గ్రాండ్‌గా లాంచ్ చేశారు. తొలి సన్నివేశానికి ప్రముఖ నిర్మాత దిల్ రాజున క్లాప్ బోర్డు ఇచ్చారు.. నిర్మాత దామోదర్ ప్రసాద్ కెమెరా స్విచ్చాన్ చేశారు. స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి మొదటి షాట్‌కు దర్శకత్వం వహించారు.. దర్శకుడి తల్లిదండ్రులు రామకోటే శ్వరరావు కనకమేడల, లోకేశ్వరి కనకమేడల





స్క్రిప్టును అందించారు. టైటిల్‌తోపాటు ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడ విడుదల చేశారు. న్యూఏజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండే ఈచిత్రానికి ఉగ్రం అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు.. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో అల్లరి నరేష్ ఆవేశంతో అరుస్తుండగా, అతని వెనుక భాగంలో కత్తిపోటు, శరీర మంతా గాయాలు ఉన్నాయి. నిర్మాత సాహుగారపాటి, హరీష్‌పెద్ది షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం5గా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. దర్శకుడు ఈచిత్రం కోసం విలక్షణమైన కథను పవర్‌ఫుల్‌గా ఉండేలా తీర్చిదిద్దు తున్నారు. ఇందులో నరేష్‌ను చాలా డిఫరెంట్ రోల్‌లో ప్రజెంట్ చేస్తున్నారు.. ప్రముఖ నటీనటులు ఈచిత్రంలో కీలక పాత్రల్లో కన్పించనున్నారు. నటీనటులు, ఇతర వివరాలను త్వరలో తెలియ జేస్తామని, వచ్చేనెల్లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని మేకర్స్ తెలిపారు.

# కొరియోగ్రాఫర్ జానీ హీరోగా..

ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ హీరోగా 'యథా రాజా తథా ప్రజా' సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. ఇందులో వికాస్ మరో హీరోగా నటిస్తున్నారు. శ్రష్టి వర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రానినిన శ్రీనివాస్ విట్టల దర్శకత్వంలో ఓం మూవీ క్రియేషన్స్ , శ్రీకృష్ణ మూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్నాయి.. శ్రీనివాస్ విట్టల, హరీష్ పటేల్ నిర్మాతలు.. దర్శక, నిర్మాత శ్రీనివాస్ విట్టల మాట్లాడుతూ, హరీష్ పటేల్‌తో కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నానని తెలిపారు. దీనికి కథ,




స్క్రీన్‌ప్లే, మాటలు అందించటంతోపాటు దర్శకత్వం వహిస్తున్నట్టు తెలిపారు. కథ కంప్లీట్ చేసిన తర్వాత ఎవరికి అయితే బాగుంటుందని ఆలోచిస్తున్న క్రమంలో జానీ గారితో పరిచయం ఏర్పడిందని, అప్పటికీ ఆయన కథలు వింటున్నారని, నేను 20 నిముషాల్లో కథ చెప్పగా, కీలక అంశం నచ్చి ఓకే చేశారని అన్నారు. జానీ మాస్టర్ మాట్లాడుతూ, చిరంజీవిగారి పుట్టినరోజున ఈచిత్రం ప్రారంభం కావటం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలుగు, తమిళ,కన్నడ భాషల్లో నిర్మిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో హీరోయిన్ శ్రష్టి వర్మ, వికాస్, జానీమాస్టర్ స్నేహితులు గణేష్‌మాస్టర్, సంగీత దర్శకుడు రథన్, సినిమాటోగ్రాఫర్ సునోజ్ వేలాయుధన్ తదితరులు మాట్లాడారు.

# కామెడీ ఎంటర్‌టైనర్‌గా 'బ్రహ్మచారి'

దుబాయ్‌కి వెళ్లి వచ్చిన ఒక అబ్బాయి పెళ్లిచేసుకుందామనుకున్న టైంలో పెళ్లి చేసుకోవటానికి అమ్మాయి దొరక్క తను ఎలాంటి ఇబ్బంది పడ్డాడు అనేదే ఈచిత్ర కథాంశం...పొడిచేటి మూవీ మేకర్స్ పతాకంపై వెండితెరకు దర్శకుడిగా పరిచయం కాబోతున్న కొత్త కెరటం నర్సింగ్ దర్శకత్వంలో నూతన నటీనటులతో రమేష్ మాస్టర్ శ్రీ కిరణ్, విగ్నేష్ సంయుక్తంగా నిర్మిస్తు న్నారు. పక్కా తెలంగాణ కామెడీ చిత్రంగా రూపొందిస్తున్నారు.. ఈచిత్రం ఫస్ట్‌లుక్ , ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు.. హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు కె.బసిరెడ్డి, తెలంగాణ ఫిలిం ఛాంబర్ చైర్మన్‌లయన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్, ప్రముఖ నిర్మాత, దర్శకుడు లయన్ డాక్టర్ సాయివెంకట్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. బసిరెడ్డి మాట్లాడుతూ, ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకువస్తున్న ఈసినిమా పెద్ద హిట్ అవ్వాలని అన్నారు. కార్యక్రమంలో చిల్లర వేణుగోపాల్, చిత్ర నిర్మాత నారాయణచారి, చిత్ర దర్శకుడు నర్సింగ్‌రావు, తెలంగాణ ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్, సాయి వెంకట్, సంగీత దర్శకుడు పాండురంగ, చిత్ర దర్శకుడి గురువు దోరవేటి చెన్నయ్య, రామస్వామి, మోహన్ తదితరులు మాట్లాడారు.











# బి.గోపాల్ క్లాప్‌తో నూతన చిత్రం

మధ్యతరగతి ప్రేమజంటకు వచ్చిన అద్భుతమైన అవకాశాన్ని మంచి ప్లాన్‌తో చేజిక్కుంచుకుని కోటీశ్వరులు ఎలా అయ్యారు? అనే అంశంపై కొత్త చిత్రం రూపొందుతోంది.. రావుల గౌరమ్మ సమర్పణలో సాయి విలా సినిమాస్ పతాకంపై కృష్ణ (కమెడియన్ గౌతమ్‌రాజు తనయుడు) , సుమీత జంటగా అంజన్ చెరుకూరి దర్శకత్వంలో నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెం2 కొత్త సినిమా ప్రారం భోత్సవ పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా ప్రారంభ మైంది.. ప్రముఖ దర్శకుడు బి.గోపాల్ , రేలంగి నర సింహారావు, గౌతమ్‌రాజు, ప్రసన్న కుమార్, రామసత్యనారాయణ, డిఎస్ రావు, మాధవి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. పూజా కార్యక్రమాలు అనంతరం కృష్ణ, సుమీత పై తొలిసన్నివేశానికి దర్శకుడు బి.గోపాల్ క్లాప్ ఇచ్చారు.. రామసత్యనారాయణ కెమెరా స్విచ్చాన్ చేశారు.. దర్శకుడు రేలంగి నరసింహారావు గౌరవ దర్శకత్వం వహించారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాతలు లక్ష్మణ్‌రావు, శ్రీనివాస్ మాట్లాడుతూ, మా అభిమాన నటుడు చిరంజీవిగారి పుట్టినరోజున మా సినిమాను ప్రారంభించటం ఆనందంగా ఉందన్నారు. మా మొదటి సినిమా రుద్రవీణ రిలీజ్‌కు రెడీగా ఉందన్నారు. ఈ కథ నచ్చటంతో మా రెండో ప్రాజెక్టుగా ప్రొడక్షన్ నెం2లో ఈసినిమాను తీస్తున్నామని తెలిపారు. సెప్టెంబర్ నుంచి రెగ్యులరన షూటింగ్ జరుగుతుందని తెలిపారు. ప్రేక్షకులందరూ మెచ్చేలా ఈసినిమా ఉంటుందన్నారు. కార్యక్రమంలో హీరో కృష్ణ, కమెడియన్ గౌతమ్‌రాజు, ప్రముఖ జర్నలిస్టు వినాయకరావు ప్రసంగించారు.



# సస్పెన్స్ థ్రిల్లర్ నేపథ్యంలో 'రహస్య'

నేటితరం ఆడియెన్స్ ప్రస్తుతం కొత్త కథలు, మిస్టరీ థ్రిల్లింగ్ సినిమాల పట్ల ఆసక్తి చూపుతున్నారు. రొటీన్ చిత్రాలకు భిన్నంగా తెరకెక్కిస్తూ సక్సెస్ అందుకుంటున్నారు దర్శక, నిర్మాతలు.. ఇపుడు ఇదే బాటలో డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రూపుదిద్దుకుంటున్న చిత్రం 'రహస్య'.. ఎస్ఎస్ఎస్ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై నివాస్ శిష్ణు, సారా ఆచార్ జంటగా శివ శ్రీ మీగడ దర్శకత్వంలో గౌతమి ఎస్ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.. ఇంతకుముందు విడుదల చేసిన రహస్య ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు విశేష మైన స్పందన వచ్చిందని మేకర్స్ తెలిపారు. అన్ని కార్యక్రామలు పూర్తిచేసుకుని తర్వలో ప్రేక్షకుల ముందుకు ఈచిత్రం రాబోతున్న సందర్భంగా ఈచిత్రం గ్లింప్స్‌ను విడుదలచేశారు.. హీరో నివాస్ మాట్లాఉడూత, ఈసినిమాతో హీరోగా పరిచయం అవుతున్నానని తెలిపారు. ఇందులో విశ్వతేజ అనే పాత్రలో ఎన్ఐఎ అధికారిగా నటిస్తున్నానని అన్నారు. థ్రిల్లర్ నేపథ్యంలో ఈచిత్రం రూపొందుతోందని తెలిపారు.. కార్యక్రమం లో హీరో కుప్పిల శ్రీనివాస్, లయన్ సాయివెంకట్, హీరో సతీష్ తదితరులు మాట్లాడారు.




# నాని ఇంట్లో పూజా కార్యక్రమం



నాచురల్ స్టార్ నాని ప్రస్తుతం 'దసరా' అనే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌చేస్తున్నారు. ఇదిలాఉండగా తాజాగా నాని ఇంట్లో సత్యన్నారాయణస్వామి వ్రతం ఆచరించారు. కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయ దుస్తుల్లో కన్పించారు.. నాని కొత్తలుక్ చాలా విభిన్నంగా ఉంది. దీంతో అభిమా నులు ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలను వైరల్ చేస్తున్నారు. ఇందులో నాని, ఆయన సతీమణి, తనయుడు అర్జున్ కూడ ఉన్నాడు. .అంతేకాదు నాని తల్లిదండ్రులు కూడ పూజల్లో పాల్గొన్నారు.. ఈ పూజా మందిరంలో నాని కుటుంసభ్యులు చాలా సంతోషంగా కన్పిం చారు.. కెరీర్ విషయా నికొస్తే ప్రస్తుతం నాని దసరా సినిమా షూటింగ్ దశలో ఉంది.. త్వరలోనే పూర్తయే అవకాశం ఉంది.. ఈచిత్రంనుంచి వచ్చిన నాని ఫస్ట్‌లుక్ కు అశేషమైన స్పందన వచ్చిన సంగతి విదితమే.


# నాగశౌర్య నూతన చిత్రం

మంచి అభిరుచిగల నిర్మాతగా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్, ఎల్ఎల్‌పి బ్యానర్‌పై పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులను తెరకెక్కించిన సుధాకర్‌చెరుకూరి నిర్మాణంలో హ్యాండ్సమ్ హీరో నాగశౌర్య హీరోగా, నూతన దర్శకుడు పవన్ బాసంశెట్టి దర్శకత్వంలో నూతన చిత్రం సోమవారం ప్రారం




భమైంది.. తొలి సన్నివేశానికి లెజెండరీ డైరెక్టర్ రాఘవేంద్రరావు క్లాప్ ఇచ్చారు.. అనంతరం స్క్రిప్టును అందించారు. ప్రముఖ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కెమెరా స్విచ్చాన్ చేశారు.. ఇంకా పేరు ఖరారు కాని ఈచిత్రం యూత్ , ఫ్యామిలీ ఆడియెన్స్‌లో నాగశౌర్యకు ఉన్న క్రేజ్‌కితగ్గట్టు ఫన్ ఫిల్డ్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోంది.. నూతన దర్శకుడు యూనిక్ స్క్రిప్టు ట్రీట్మెంట్‌తో ఈసినిమాను చాలా ప్రత్యేకంగా రూపొందించనున్నారు.. భారీ బడ్జెట్‌తో మేకర్స్ నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో నాగశౌర్యకు జోడీగా యుక్తి తరేజా నటిస్తోంది.. ఎఆర్ రెహమాన్‌శిష్యుడు పవనన సిహెచ్ సంగీతం అందిస్తున్నారు.

# ఆర్య 'కెప్టెన్' తెలుగులోకి



కోలీవుడ్ స్టార్ ఆర్య హీరోగా నటించిన చిత్రం కెప్టెన్.. ఐశ్వర్యలక్ష్మి, సిమ్రాన్, హరీష్ ఉత్తమన్, కావ్యశెట్టి , గోకుల్ నాథ్ ఇతర ప్రధాన తారాగణం... ఈచిత్రానికి శక్తిసౌందర్ రాజన్ దర్శకుడు.థింక్ స్టూడియోసన అసోసియేషన్‌తో నిర్మాణ సంస్థ ది స్నో పీపుల్ పతాకంపై ఆర్య నిర్మించారు.. సెప్టెంబర్ 8న ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తెలుగులో ఈసినిమాను శ్రేష్ట్ మూవీస్ ద్వారా ప్రముఖ నిర్మాత , డిస్ట్రిబ్యూటర్, హీరో నితిన్ తండ్రి సుధాకర్‌రెడ్డి విడుదల చేస్తున్నారు. వినూత్న కథాంశంతో సినిమా రూపొందింది. సోమవారం ఉదయం యూత్‌స్టార్ నితిన్ తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో ఆర్య ఇండియన్ ఆర్మీ ఆఫీసర్ కెప్టెన్ విజయ్‌కుమార్ పాత్రలో కన్పించనున్నారు.. ఒక అడవిలో వింత జీవులను ఎదుర్కోవటానికి హీరో అండ్ టీం వెళ్లినపుడు ఏమైందనేది కథగా తెలుస్తోంది.. ఈసినిమాలో ఆర్యకు జోడీగా ఐశ్వర్యలక్ష్మి నటించింది.. మాళవికా అవినాష్, గోకుల్ ఆనంద్, భరత్ రాజ్, ఆదిత్యా మీనన్, సురేష్ మీనన్ తదితరులు నటించారు.

# సముద్రాలు దాటిన సంప్రదాయ కళ



అక్కడ చీరలపై వేసే డిజైన్లు ఆ అమ్మాయికి ఎంత నచ్చాయంటే.. వాటి కోసం ఉద్యోగాన్నే వదిలి పెట్టింది. ఆ కళలో శిక్షణ పొందడమే కాకుండా, దాన్నే కెరియర్‌గా ఎంచుకుంది. పైగా వందల మంది మహిళలకూ శిక్షణనిచ్చి ఉపాధి కల్పిస్తోంది. చేనేత కార్మికులకూ పని కల్పిస్తోంది. ఆ సంప్రదాయ కళను విదేశీయులకూ పరిచయం చేస్తోంది. దాన్నే వ్యాపారంగా మలుచుకుని కోట్లు సంపాదిస్తోన్న శిపా స్ఫూర్తి తెలుసుకుందాం.

శిపాది గుజరాత్. పై చదువుల తర్వాత తాను పుట్టిన పట్టణానికి దగ్గర్లో ఉన్న దీసా గ్రామాన్ని చూడటానికి వెళ్లిందోసారి. అక్కడి వారంతా చీరలపై హ్యాండ్ బ్లాక్ ఆర్ట్ ప్రింటింగ్ చేస్తుంటారు. ఆ డిజైన్లు, ఆ కళ తనకు పిచ్చిగా నచ్చేశాయి. చిన్నప్పటి నుంచి సృజనాత్మకత అంటే శిపాకు ఆసక్తే.

**చేనేత కార్మికులకు...** మనసుకు నచ్చిన ఈ కళనే కెరియర్‌గా మార్చుకోవాలనుకున్న శిపా 2013లో భర్త హార్దిక్ పటేల్ కలిసి 'ఛపా'ను ప్రారంభించింది. చెక్కలను డైలో ముంచి చీరలపై వేసే ఈ ప్రింటింగ్‌లో తనూ శిక్షణ తీసుకుంది. ఇంతటి అద్భుతమైన సృజనాత్మకత ఈ మారుమూల గ్రామానికి పరిమితమవకుండా, దేశవ్యాప్తంగా పరిచయం చేయాలనుకున్నా అంది శిపా. ' ఈ కళను ఏళ్ల నుంచి కాపాడుతూ వస్తున్న కళాకారులకు ఉపాధి కలిగేలా కూడా చేయాలనిపించింది. 'ఛపా'లో ఈ కళను ఏళ్ల నుంచి కాపాడుతూ వస్తున్న కళాకారులకు ఉపాధి కలిగేలా కూడా చేయాలనిపించింది. 'ఛపా'లో మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తున్నా. ఈ పని తెలియని వారికి శిక్షణనిప్పించి ఉపాధి కల్పిస్తున్నా. ఈ ప్రింటింగ్‌కు వినియోగించే కాటన్, ఖాదీ వస్త్రాలను నేసే పని స్థానిక చేనేత కుటుంబాలకు అప్పగిస్తున్నా. వీటిపై వేసే రంగులన్నీ సహజ పదార్థాల నుంచే చేస్తాం. సంప్రదాయ డిజైన్లతోపాటు మోటిఫ్‌లు, ఏనుగులు, గ్రహాలు, పక్షులు.. ఇలా ఎన్నో రకాల డిజైన్లు ఇక్కడ ప్రింట్ అవుతాయి. ఆధునికత ఉట్టిపడేలా, ఆకర్షించేలా డిజైన్లు వేయడంలో ఇక్కడి వారు సిద్ధహస్తులు, ఇటువంటివి మార్కెట్‌లో కనిపించవు. మావద్ద వృథా అనే మాటే ఉండదు. నేయించిన వస్త్రంపై ప్రింట్ వేయగా మిగిలిన దాంతో కెమెరా బెల్ట్‌లు, పౌచ్‌లు, ఐప్యాడ్ స్లీవ్స్, బ్యాగులు వంటివి చేస్తాం. వాటి తయారీలో మరికొందరు ఉపాధి పొందుతున్నారు' అని చెప్పుకొస్తుంది శిపా.

**కళకు కొత్త కళ..** ఛపాలో తయారీ, చేనేత కార్మికులు దాదాపు 200 మందికిపైగా ఉన్నారు. వీరందరికీ ఏటా ఉచిత వైద్యపరీక్షలు చేయిస్తుంది శిపా. సంస్థ వెబ్‌సైట్‌లో, సోషల్ మీడియాలో ఆయా దుస్తుల ప్రింటింగ్ గురించి, వాటి వెనుక ఉన్న కళాకారుల గురించి వివరాలు పొందుపరుస్తుంది. 'ఈ కళ వెనుక కళాకారుల కష్టం, వారు ప్రదర్శించే సృజనాత్మకతపై అందరికీ అవగాహన ఉండాలన్నది నా ఉద్దేశం. గతంలో ఇక్కడి వారు చాలామంది ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలను వెతుక్కుంటూ వెళ్లేవారు. ఇక్కడి వారికి నేను కల్పిస్తున్న అవగాహన, ఉపాధితో యువత ఈ కళపై ఆసక్తి చూపిస్తున్నారు. దేశవ్యాప్తంగానే కాదు.. ఇప్పుడు సింగపూర్, అమెరికా, యుఎఇ వంటి దేశాల నుంచి కూడా ఆర్డర్లు వస్తున్నాయి. వార్షికాదాయం రూ.1.5 కోట్లకు చేరింది. అహ్మదాబాద్‌లో రిటైల్ స్టోర్ కూడా నిర్వహిస్తున్నాం.' అని అంటోంది శిపా. ఓ సంప్రదాయ కళకు కొత్త ఊపిరులూదుతూ తనూ వ్యాపారవేత్తగా ఎదగడం గొప్ప విషయం కదూ. ❑

# ముఖవర్చస్సుకు మీగడ



**మీగడ రుచిగా ఉండటమే కాదు, అందానికీ ఆరోగ్యానికీ కూడా మంచిది**

- మీగడ రాయడం వల్ల రంధ్రాల్లో పేరుకున్న దుమ్ము, మృతకణాలు తొలగి చర్మం ఆరోగ్యవంతంగా, మృదువుగా తయారవుతుంది.
- మీగడలో ఓట్స్ కానీ బ్రెడ్డు పొడి కానీ కలిపి కాళ్లూ చేతులకు రాసి చల్లటినీళ్లతో కడిగేస్తే మంచి ఫలితాల్నిస్తాయి. మోకాళ్లు, మోచేతులు, మెడ భాగాలు ఛాయ తక్కువగా, బరకగా ఉండటం మామూలే. మీగడ పట్టిస్తే ఆ భాగాలు కూడా చక్కగా అవుతాయి.
- ఏ కాస్త ఎండ సోకినా ట్యాన్ అయిపోయామంటూ బాధపడతారు కాలేజీ పిల్లలు. అలా చర్మం నల్లబడినా, కమిలినా మీగడతో తగ్గించుకోవచ్చు.
- డ్రై స్కిన్ ఉన్న వారు వారానికి ఓసారి ముఖానికి మీగడ రాసి పావుగంట తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేయండి. చర్మం తేజోవంతంగా మారుతుంది.
- మీగడ, శనగపిండి సమపాళ్లలో కలిపి ప్యాక్‌గా వేసుకుంటే ముఖం తేటగా ఉంటుంది. పసుపు కలిపి రాసినా అంతే ప్రయోజనం వారానికి రెండుసార్లు ఇలా చేస్తే ముఖం ప్రకాశవంతమౌతుంది.
- చర్మం ముడతలు పడట, కంటి కింది వలయాలు, జుట్టు రాలడం లాంటి వాటిని మీగడ నివారిస్తుంది. ❑

# కీరా పుడ్డింగ్



**కావలసినవి** : బియ్యం : అరకిలో, కీరాదోస : పావు కిలో, కొబ్బరికాయ : ఒకటి, బెల్లంతరుము : 400గ్రా, ఉప్పు : చిటికెడు.

**తయారు చేసేవిధానం :**
- బియ్యం నాలుగు గంటలపాటు నాననివ్వాలి.
- కొబ్బరి తురమాలి. కీరా తొక్కు తీసి సన్నగా తురమాలి. బియ్యంలో నీళ్లు వంపేసి మిక్సీలో వేయాలి. అందులోనే తురిమిన కొబ్బరి, కీరాదోస తురుము తగినన్ని నీళ్లు వేసి మెత్తగా దోసెపిండిలా రుబ్బాలి. విడిగా ఓ గిన్నెలోకి బెల్లంతరుము, ఉప్పు వేసి అది కరిగేవరకూ కలపాలి. ఇప్పుడు రుబ్బిన మిశ్రమాన్ని వేసి బాగా కలపాలి.
- ఇడ్లీ కుక్కర్‌లో అడుగున నీళ్లుపోసి మరిగించాలి. ఓ మందపాటి గిన్నెలో అడుగున నెయ్యి రాసి, ఈ మిశ్రమాన్ని వేసి మూతపెట్టి ఆవిరిమీద సుమారు 30 నిమిషాలపాటు ఉడికించాలి. చల్లారాక బయటకు తీసి కావలసిన సైజుల్లో ముక్కలుగా కోసుకుంటే సరి. ఇది బలవర్ధకమైన అల్పాహారం కూడా .❑

# విటమిన్ 'డి' అందుతోందా?



మన సంపూర్ణ ఆరోగ్యానికి, ఇమ్యూనిటీని మెరుగుపరచుకోవడానికి మన తీసుకునే ఆహారం కీలకం అన్న విషయం తెలిసిందే. ప్రత్యేకించి-రోగనిరోధక శక్తిని పెంచడంలో విటమిన్ 'డి' పాత్ర ఎంత కీలకమైనదో తెలిసిందే. ఈ క్రమంలో విటమిన్ 'డి' లోపం లేకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఏయే ఆహార పదార్థాల్ని మెనూలో చేర్చుకోవాలి? తెలుసుకుందాం..

**పాలు, పెరుగు...** ఆవు పాలలో విటమిన్ 'డి' అధికంగా ఉంటుంది. రోజుకు ఒక గ్లాసు వెన్నతో కూడిన ఆవుపాలు తాగడం వల్ల రోజులో కావాల్సిన మొత్తంలో 20శాతం దాకా ఈ విటమిన్‌కు శరీరానికి అందించవచ్చు. అలాగే ఇందులో ఉండే క్యాల్షియం కూడా ఎముకల



ఆరోగ్యానికి చాలా అవసరం. పెరుగులో కూడా ప్రొటీన్లతోపాటు 'డి' విటమిన్ ఎక్కువగా ఉంటుంది. అయితే బయట దొరికే పెరుగులో చాలావరకు ఫ్లేవర్స్ కలుపుతుంటారు కాబట్టి అందులో చక్కెర స్థాయులు అధికంగా ఉంటాయి. అందుకే ఇంట్లోనే పెరుగు తోడేసుకొని తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

**పుట్టగొడుగులు....** పుట్టగొడుగులు ఎండలోనే పెరుగుతాయి కాబట్టి వీటిలో విటమిన్ 'డి' స్థాయులు ఎక్కువగా ఉంటాయంటున్నారు నిపుణులు. దీంతోపాటు బి1, బా2, బి5, కాపర్. వంటి పోషకాలు కూడా పుట్టగొడుగుల్లో అధికంగా ఉంటాయి. అయితే పుట్టగొడుగుల్లో అధికంగా ఉంటాయి. అయితే పుట్టగొడుగుల్లోనూ బటన్ మష్రూమ్స్, స్ట్రా మష్రూమ్స్.. ఇలా వివిధ రకాలుంటాయి. కాబట్టి ఆయా రకాలను బట్టి విటమిన్ 'డి' స్థాయులు మారుతూ ఉంటాయి.



**పావుగంట ఎండలో...** సూర్యరశ్మి నుంచి మన శరీరానికి అధిక మొత్తంలో విటమిన్ 'డి' అందుతుంది. ఇది శరీరం క్యాల్షియంను గ్రహించడంలో సహకరిస్తుంది. తద్వారా ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే 'డి' విటమిన్ నాడులు, కండరాల ఆరోగ్యానికి అవసరం. అంతేకాదు.. రోగనిరోధక వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలోనూ దీనికిదే సాటి! కాబట్టి ప్రత్యేకించి ఈ కాలంలో కనీసం ఎండ వచ్చినప్పుడైనా సరే రోజూ ఉదయాన్నే లేలేత సూర్యకాంతిలో కనీసం పదిహేను నిమిషాలైనా నిలబడమని నిపుణులు సలహా!

**ఇవి కూడా ....**
- కమలాఫలంలో విటమిన్ సి, డిలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఇమ్యూనిటీని పెంచడానికి దోహదం చేస్తాయి. కాబట్టి ఉదయాన్నే ఓ గ్లాసు కమలాఫలం జ్యూస్‌ని అల్పాహారంగా తీసుకుంటే రోజంతా ఉత్సాహంగా ఉండచ్చు. అయితే అది కూడా ఇంట్లోనే తయారుచేసుకోవాలన్న విషయం మర్చిపోకండి.
- విటమిన్ 'డి' అధికంగా లభించే పదార్థాల్లో ఓట్స్ కూడా ఒకటి. అలాగే ఇందులోని అత్యవసర ఖనిజాలు, సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు ఆరోగ్యానికి, చక్కటి శరీరాకృతికి చాలా అవసరం.
- విటమిన్ 'డి'తో పాటు ప్రొటీన్లు కూడా గుడ్డులోని పచ్చసొనలో పుష్కలంగా ఉంటాయి. అలాగే ఇందులో కొవ్వులు కూడా ఎక్కువగానే ఉంటాయి. అయితే రోజుకు ఒక పచ్చసొన కంటే ఎక్కువ తీసుకోవద్దని సూచిస్తున్నారు నిపుణులు. కావాలంటే ఇందులో రుచి కోసం కొన్ని కాయగూర ముక్కల్ని కలుపుకొని ఆమ్లెట్‌లాగా వేసుకొని లాగించేయచ్చు.
- చేపల్లోనూ విటమిన్ 'డి' స్థాయులు ఎక్కువే. అలాగే ఇందులో ఉండే క్యాల్షియం, ప్రొటీన్లు, ఫాస్ప రస్.. వంటి పోషకాలు సంపూర్ణ ఆరోగ్యా నికి సహకరిస్తాయి. ❑

# ఆందోళన తగ్గాలంటే..



'ఊరికే కంగారు పడతావు' అని సరదాకే అన్నా..మనకు ప్రతి విషయంలో ఇది సాధారణమే! పిల్లలు తినకపోయినా, సమయానికి ఇంటికి చేరుకోకపోయినా, ఇంట్లో ఎవరిదైనా ఆరోగ్యం పాడైనా.. చెప్పుకుంటూ పోతే ఆందోళన, కంగారు కలిగించే జాబితా బోలెడు. ఇవన్నీ మన ఆరోగ్యంపైనే దుష్ప్రభావాల్ని చూపుతాయి. తగ్గాలంటే వీటిని పాటిస్తుండండి.

- సంగీతం.. మనసును శాంత పరిచే సాధనం. కంగారుగా అనిపిస్తే మంద్రంగా ఉండే వాయిద్య సంగీతాన్ని వినండి. గుండె వేగం తగ్గడాన్ని మీరే గమనిస్తారు. ఒత్తిడి కలిగించే హార్మోను విడుదలను తగ్గించడంలో ఇది దివ్యౌషధం.
- 4-7-8.. అనుకూలమైన స్థలాన్ని ఎంచుకొని నిటారుగా కూర్చోండి. పళ్ల మధ్యలో నాలుకను మడిచి నోటి నుంచి గాలిని పీల్చి వదిలేయండి. తర్వాత ముక్కు ద్వారా 4 సెకన్లపాటు శ్వాస తీసుకొని 7 లెక్కపెట్టేంత వరకూ బంధించి వదిలేయాలి. మొదట చేసిన విధంగా నోటితో గాలిని 8 సెకన్లు బంధించి వదిలేయాలి. ఇలా మూడుసార్లు చేసి చూడండి. ఉపశమనం లభిస్తుంది. నిద్ర పట్టక పోయినా ఈ పద్ధతి ప్రయత్నించొచ్చు.

**వ్యాయామం..** ప్రతికూల ఆలోచనలు, ఆందోళనను తగ్గించడంలో ఇది బాగా పని చేస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. ఆలోచనలు చుట్టు ముడుతోంటే వ్యాయామాన్ని ఆశ్రయించేండి. నిల్చొనే జాగింగ్, గెంతడం, ప్లాంక్.. ఇలా ఏవైనా సరే ఆపకుండా కనీసం 15 నిమిషాలు చేయాలి. అప్పుడు కంగారు తగ్గి స్పష్టంగా ఆలోచించేలా మెదడూ సిద్ధమవుతుంది.

**వాటిని చూస్తే సరి..** కాస్త పచ్చదనం, నీరు ఉన్న చోటికి వెళ్లండి. ప్రకృతి, ఆకుపచ్చ, నీలం రంగులు మనసుకి ప్రశాంతతనిస్తాయి. మొక్కల మధ్య నడక, లేదా ఆ రంగులను కాసేపు తదేకంగా చూసినా మంచిదే.

**జాబితా..** అక్షరాలను పేపర్‌పై ఉంచండి. ఏ విషయాలు కంగారు పెడుతున్నాయి? ఏ సమయంలో గుండె వేగం పెరుగుతోంది. లాంటివి ఆలోచించి రాసేయండి. ఓసారి గమనించుకుంటే వాటిపై స్పష్టత వస్తుంది కదా! ఉదాహరణకు ఉదయం మీకు బాగా కంగారుగా ఉంటుందనుకోండి. అలారం పెట్టుకొని మనసులో 'ఆందోళనకు ఇది సమయం కాదు..' అని చెప్పుకుంటూ ఉండండి.. లేదూ కాస్త భిన్నమైన పనిని చేసుకుంటూ వెళ్లండి ఆందోళన అల్లంత దూరానికి వెళ్లిపోతుంది.❑

## చెలి చిట్కా



పావుకప్పు గులాబీ నీళ్లలో చెంచా బేకింగ్ సోడా కలిపి అందులో ముంచిన దూదితో హ్యాండ్‌బ్యాగ్ లోపల తుడవండి. క్రిములు దూరమవుతాయి. మంచి సువాసనా వస్తుంది.

# చేతుల అందానికి..



- ఒక స్పూన్ రోజ్‌వాటర్‌లో రెండుచుక్కలు గ్లిజరిన్ కలిపి స్నానం చేసిన తర్వాత చేతులకు మర్దన చేసుకుంటే నలుపుపోయి నున్నగా, తెల్లగా ఉంటాయి. - పెదాలు పగిలి నల్లగా వుంటే ఒక చుక్క గ్లిజరిన్ వేలుమీద వేసుకొని పూసారంటే (పెదాలమీద) పగుళ్ళుపోయి గులాబీలాగా ఉంటుంది.
- గులాబీరేకుల రసాన్ని ముక్కుల్లో పిండినచో తల నొప్పి తగ్గుతుంది.
- రాత్రినిద్రపోయేటప్పుడు ఒక పువ్వురేకులను తింటే మోషన్ ఫ్రీగా అవుతుంది. శరీరానికి బం, కండరాలకు శక్తిని కలగజేస్తుంది.
- నేలమీదగానీ, ఇంకెక్కడైనాకాని నూనె ఒలికితే చేతులు జిడ్డులు జిడ్డులుగా ఉండకుండా ఉండాలంటే, ఆ నె ఒలికినచోట టేబుల్‌సాల్టును చల్లండి. పది, పదిహేను నిమి షాలు పాటుంచి, తర్వాత తుడిస్తే నూనె మరకలు కన్పించవు.
- మీ బంగారునగలు క్లీన్ చేయాలంటే, ఒక స్టీలు గిన్నెలో ఒక చిటికెడు పసుపు, కొద్దిగా బ్లూ డిటర్జెంట్ పౌడర్ సరిపడ నీరు పోసి దానిలో నగలు వేసి, బాయిల్ అయ్యాక టూత్‌బ్రష్‌తో బ్రష్‌చేస్తే కొత్త వాటిలా తళతళ లాడ్తాయి.
- కరేపాకు నిల్వ ఉండాలంటే ఒక సీసాలో వేసి మూతపెట్టే ఉంటుంది. ❑

# గెలవాలా.. నేర్పించండి !



**పిల్లలు అన్నింటా ముందుండాలి. ఎన్నో సాధించాలి అని కోరుకొని తల్లుండదు. మీరూ అంతేనా! అయితే అందుకు మన వంతుగా కొన్ని చేయాలంటు న్నారు నిపుణులు. అవేంటంటే..**

**చేయనివ్వండి..** గారాబం కొద్దో, స్కూల్లో కష్టపడి పోయారనో ఇంట్లో పని చెప్పం. ఇక పెద్దవాళ్లు ఉంటే మనం ఇద్దామనుకున్నా వాళ్లు ఊరుకోరు. ఇది మంచి పద్ధతి కాదు. వారికి చిన్న చిన్న పనులు అప్పగించండి. జ్ఞాపక శక్తితోపాటు పనిలో వచ్చే అడ్డంకులు, వాటిని అధిగమించడం, పనిని విజయవంతంగా పూర్తి చేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి నైపుణ్యాలు ఏర్పడతాయట. వాళ్ల సొంత పనులు., పెంపుడు జంతువుకు సంబంధించినవి అప్పగించినా సరే.

**మర్యాద నేర్పండి....** ఎదగడానికీ మర్యాదకీ సంబంధమేంటీ అంటారా? సాయంపొందినప్పుడు థాంక్స్ చెప్పడం, ఎవరికైనా చేసినప్పుడు కృతజ్ఞతలు అందుకోవడం ఆనందాన్ని పెంచ మే కాదు ఒత్తిడినీ దూరంగా ఉంచుతాయట. ఎందుటి వారి పట్ల కృతజ్ఞతలు అందుకోవడం ఆనందాన్ని పెంచడమే కాదు ఒత్తిడినీ దూరంగా ఉంచుతాయట. ఎందుటి వారి పట్ల కృతజ్ఞతాభావం, బాధ్యతగా ఉండటం అనే లక్షణాలనూఇ పెంపొంఇస్తాయి.

**భావోద్వేగాలు ..** వీటినెలా నేర్పించడం? అంటే మనం చేయడం ద్వారా! పిల్లలూ పెద్దల ప్రపంచాల మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంది. వాళ్లు చేసే చిన్న తప్పులకూ త్వరగా స్పందించి కోప్పడటం.. మనం తొందర పడ్డామని తెలిసినా చూసీచూడనట్లు వదిలేయడం.. మనం చాలా చిన్న అంశాలుగా కొట్టిపడేసేవే. కానీ అవి వాళ్లు నేర్చు కునే పాఠాలు. సందర్భమేదైనా స్పందించే ముందు కొద్దిగా ఆలోచించండి. ఇది సమస్యపైనే కాదు. తర్వాత ఏం చేయాలన్న దానిపై కొంత స్పష్టతకూ కారణమవుతుంది. మీరు దీన్ని అలవరచుకుంటే మిమ్మల్ని చూసి వాళ్లూ ఆలోచించి నిర్ణయం తీసుకోవడం. ఎదుటి వారి కోణంలో ఆలోచించడం వంటి లక్షణాలను అలవరచుకుంటారు.

**వీడియో గేమ్స్...** మారాం చేయకుండా ఉంటారనో, ఏడుస్తున్నారనో ఫోన్ చేతిలో పెడుతుంటాం కదా! కార్టూన్లకు బదులు వీడియో గేమ్‌లు ఆడేలా ప్రోత్సహించండి. పిల్లల ఐక్యూ పెరగడంలో ఇవి సాయపడతాయని చూరప్‌కు చెందిన ఓ సంస్థ అధ్యయనం చెబుతోంది.

**ఎంచుకోనివ్వండి..** మనికి నచ్చింది వాల్లు సాధించాలనుకోవడం అత్యాశే. వాళ్లకేం కావాలో దాన్ని చేయనివ్వండి.ఆనందంతో ఉరకలు వేస్తూ చేసేస్తారు. విజయానికి అసలు రహస్యమూ అదే! కొత్తగా ఏదైనా ప్రయత్నిస్తామన్నా,చేస్తామన్నా అంగీకరించండి. దాని వల్ల అనుభవం, ఆత్మవిశ్వాసం వస్తాయి. ఇవి వాళ్లకు సాయపడేవే.

# ప్రత్యక్షదైవాలు

ఆధ్యాత్మికం

**ఉయ్యాలలో బిడ్డనుంచుకుని ఊరంతా వెదికినట్లు. ఎదుట కనిపించే,** కన్నవారిని మరిచి దేవుడికోసం దేవులాడతారు, మానవులు. వారులేనిదే వీరు లేరనే నిజాన్ని తెలుసుకుని, తల్లిదండ్రుల్ని, ప్రేమగా చూచుకుని, అనుక్షణం వారిని అవసరాలలో ఆదుకునే, పిల్లల జీవనం ధన్యం ప్రాణాన్ని పణంగా పెట్టి నవ మాసాలు మోసి, పుట్టిన సంతానాన్ని వెయ్యి కళ్లతో కాపాడుతూ వారి బాగోగులను గమనిస్తూ, తనని తాను మరచే తల్లి రుణం తీర్చుకోవడం సాధ్యంకాని విషయం. వారి భవిష్య జీవితం తీర్చిదిద్దే ప్రయత్నంలో అమ్మా నాన్నల ఆదురాలు శ్రమ పిల్లల ఆరోగ్యం కోసం అష్ట కష్టాలుపడేవారి వేదన వర్ణింపశక్యం కానివి. విద్యాబుద్ధులు క్రమశిక్షణలు, పసిప్రాయం నుండే అలవడేలా వారిని నడిపించే బాధ్యతకన్న వారిదే. చిన్నతనంలో వారి ముద్దుమాటలు తప్పట డుగులు, చూచి ఆనందించే అమ్మానాన్నలు, ఆ తరువాత వారు తమ మార్గంలో తప్పటడుగులు వేయకుండా జాగ్రత్త వహించాలి. పెద్దలపట్ల గురువులయందు గౌరవ ప్రపత్తులు కలిగేలా వారి నడత ఉండేలా చూడాలి. మొక్కై వంగనిదే మానైవంగడు అన్ననానుడి నేటి తరం పిల్లలకు వర్తించదు. బాల్యంలోనే వారు ఎవరి మాట వినక మొండివైఖరీతో పెరుగుతూ, ప్రతి విషయంలో పెద్దలను ఎదిరిస్తూ, అమ్మానాన్నలను విసిగిస్తూ బాధపడుతూ, వారిచేత తరచూ చివాట్లు తింటూ ఉంటారు. పెద్దలమాట చద్దిమూటగా, నిర్లక్ష్యంగా వారి మంచి మాటలను వినక పెడదోవలో పయనించే, పిల్లలున్న తల్లిదండ్రులు, ఏమీ చేయలేని నిస్సహాయ పరిస్థితిలోపడతారు. పురాణాలతో, కొందరి మహనీయులు మాతృపితృ భక్తులు, తమను కన్నవారినే ఆరాధ్య దైవాలుగా భావిస్తూ, వారివారి జన్మలు ధన్యం గావించుకున్నారు. వారిలో శ్రేష్ఠుడిగా గణపతి ముఖ్యుడు. తండ్రి అయిన మహా శివుడు గణాధిపత్య పరీక్ష చేయదలచి తన కుమారులైన వినాయకుడు, కుమారస్వామిలను ముల్లోకాలను ముందు చుట్టి ఎవరువస్తారో వారికే గణాధిపతి పదవి దక్కుతుందని ఆదేశిస్తాడు. వెంటనే స్పందించి శివుడు రెండో పుత్రుడైన కుమారస్వామి శరవేగంతో ఉత్సాహంగా లోకాలను సందర్శించ బయలుదేరగా, గజాననుడు తీవ్ర నిరాశతో, తండ్రీ నేను, నా ఈ రూపంతో ముల్లోకాలు ఎలాతిరగగలను, తిరిగి మీ సన్నిధికి ఎలా చేరగలను అని ప్రశ్నింగా మాతాపితరులమైన మా చుట్టూ నీవు తిరిగితే, తేలికగా నీకు విజయం లభిస్తుంది. అని ఈశ్వరుడు సలహాని ఇస్తాడు. ఇది విన్న వెంటనే ఆనందంతో గౌరీ ప్రియ తనయుడైన విఘ్నేశ్వరుడు పార్వతీ పరమేశ్వరుల చుట్టూ మూడు ప్రదక్షిణాలుచేయగా అంతకుముందే ప్రదక్షిణంచేసి నదీ స్నానం కూడా చేసి వస్తున్న కుమారస్వామికి వినాయకుడు ఎదురు రావడంతో విస్సయం చెందిన కుమారస్వామి, తనకంటే ముందే గుజ్జు రూపుడైన గణపతికి, ఇది ఎలా సాధ్యమో! అంతుపట్టలేదు. తదుపరి తల్లిదండ్రుల ప్రదక్షిణం ముల్లోకాలను చుట్టి రావడంతో సమానమైంది అని కుమారస్వామికి తెలియవచ్చి గణాధిపత్యం అన్నగారికే దక్కడం సముచితం అనే భావన వచ్చి వారిని పూజించాడు. ఈ కథ వింటే అన్ని దేవతాప్రార్థనల కన్న తల్లిమాతృ దేవోభవ, పితృదేవోభవ ఆచార్య దేవోభవ సూత్రంలో సకల దేవతలు ఈ ముగ్గురిలోనే ఉన్నారని వారిని పవిత్రంగా, త్రికరణ శుద్ధిగా సేవించే వారి జీవితం పునీతం అనీ తెలుస్తుంది.

- యం.వి.రమణకుమారి




# సిరీస్ టీమిండియా క్లీన్‌స్వీప్

## జింబాబ్వేపై 13 పరుగుల తేడాతో గెలుపు

## ప్లేయర్‌ఆఫ్‌ది మ్యాచ్; సిరీస్‌గా శుభమన్‌గిల్

**హారారే:** జింబాబ్వేతో తలపడిన మూడు వన్డేల సిరీస్‌ను భారత్ క్లీన్‌స్వీప్‌చేసింది. జింబాబ్వే సొంతగడ్డపైనే మూడు మ్యాచ్‌లను సొంతంచేసుకుని మూడు వన్డేలసిరీస్‌ను భారత్ గెలుచుకుంది. రెండు వన్డేల్లో సులువుగా మ్యాచ్‌లు నెగ్గిన భారత్‌చివరి వన్డే మాత్రం జింబాబ్వే పటిమకు కొంతమేర కష్టపడింది. సోమవారం హారారే వేదికగా జరిగిన మూడో వన్డేలో శుభమన్‌గిల్ 97 బంతుల్లోనే 130 పరుగులుచేసి రారాజుగా నిలిచాడు. 15 ఫోర్లు, ఒక సిక్స్‌తో సెంచరీని నమోదుచేసాడు. టాస్‌గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన భారత జట్టు ఎనిమిది వికెట్ల నష్టానికి 289 పరుగులుచేసింది. అనంతరం ఛేదనకు దిగిన జింబాబ్వే జట్టులో సికందర్ రజా 95 బంతుల్లో 115 పరుగులుచేసాడు. తొమ్మిది ఫోర్లు, మూడు సిక్స్‌లతో సెంచరీతో భారత్‌జట్టుకు మ్యాచ్‌చివరిలో చెమటలు పట్టించాడు. కానీ శార్థూల్ ఠాకూర్ ఆతడిని 49వ ఓవర్‌లో ఔట్‌చేయగా ఆఖరికి 49.3 ఓవర్లలో 276 పరుగులకే జింబాబ్వే ఆలౌట్ అయింది. దాంతో 13 పరుగుల తేడాతో విజయం సాధించిన టీమిండియా మూడు వన్డేల సిరీస్‌ని కూడా 3:0తో క్లీన్‌స్వీప్‌చేసింది. ఈ మ్యాచ్‌తో జింబాబ్వే గడ్డపై భారత్ జట్టు పర్యటన ముగిసింది. మూడోమ్యాచ్‌లో శుభమన్‌గిల్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఎన్నికకాగా ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌ను కూడా కైవసం చేసుకున్నాడు. మూడోనెంబరుగా వచ్చిన గిల్ శతకం బాదాడు. ఇన్నింగ్స్ 16వ ఓవర్‌లో క్రీజులోకి వెళ్లిన గిల్ సమయోచితంగా హిట్టింగ్‌చేసి ఇషాన్ కిషన్ 50 పరుగులతో మూడు వికెట్‌కే 140 పరుగులు భాగస్వామ్యం తెచ్చాడు కిషన్‌కూడా 61 బంతుల్లో ఆరుఫోర్లతోకలిపి 50 పరుగులుచేసి జట్టుస్కోరును పెంచడంతోపాటు గిల్‌కు సహకారం అందించాడు. గిల్‌కూడా 82 బంతుల్లోనే 100 పరుగుల మార్క్‌ని అందుకుని మూడేళ్ల వన్డే కెరీర్‌లో మొట్టమొదటిశతకాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. కానీ ఆసాయకప్‌లో ఆడబోతున్న కెఎల్‌రాహుల్ 30, దీపక్ హుడా ఒకే ఒక్కపరుగుతో ఈమ్యాచ్‌లో నిరాశపరిచారు. సంజుశాంసన్ 15, అక్షర్‌పటేల్ ఒక్కపరుగుతో దూకుడుగా ఆడే ప్రయత్నంలో ఔట్ అయ్యారు. సీనియర్ ఓపెనర్‌శిఖర్‌ధావన్ 40 పరుగులతో పర్వాలేదనిపించాడు. జింబాబ్వే బౌలర్లలో బ్రాడ్ ఎవాన్స్ ఐదు వికెట్లు తీసాడు. 290 పరుగుల లక్ష్యంతో జింబాబ్వే టీమ్‌నుంచి ఇద్దరు మాత్రమే పోరాడారు. ఓపెనర్లు తకైటనో13 ఇన్నోసెంట్ ఆరు పరుగులతో వరుసగా మూడో వన్డేలోనూ విఫలం అయ్యారు. కానీ సికిందర్‌రజా అసాధారణ రీతిలో భారత బౌలర్లపై ఎదురుదాడిచేసి సెంచరీ బాదేశాడు. అలాగే సీన్ విలియమ్స్ 46 బంతుల్లో 45 పరుగులుచేసి ఏడు ఫోర్లుకూడా సాధించాడు. భారత బౌలర్లకి ఎదురునిలిచి జింబాబ్వే పరువు నిలబెట్టాడు. భారత బౌలర్లలో ఆవేష్‌ఖాన్ మూడు వికెట్లు తీయగా దీపక్‌చాహార్ కుల్దీప్ యాదవ్, అక్షర్‌పటేల్ తలో రెండు వికెట్లు తీసారు. ఇదే జింబాబ్వే టీమ్ ఇటీవల బంగ్లాదేశ్‌ని మూడు వన్డేల సిరీస్‌లో 2:1 తేడాతో ఓడించిన సంగతి తెలిసిందే.

# ప్రపంచ మాజీ ఛాంపియన్‌కు ప్రజ్ఞానంద షాక్!





**మియామి:** ప్రపంచ చదరంగ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్సన్‌ను భారతయువ ఆటగాడు ప్రజ్ఞానంద వరుసగేమ్స్‌లో ఓడించి షాక్ ఇచ్చాడు. మియామీలో జరుగుతున్న ఎఫ్‌టిఎక్స్ క్రిప్టోకప్‌లోభాగంగా బ్లిట్జ్‌ప్లే ఆఫ్‌రౌండ్‌లో వరుసగా మూడుసార్లు కార్ల్‌సన్‌ను ఓడించాడు. ఇద్దరిమధ్య మొత్తం ఆరుగేమ్స్ జరిగితే ప్రజ్ఞానంద మూడు సార్లు విజయం సాధించాడు. కార్ల్‌సన్ ఒకసారి గెలిచాడు. తొలిరెండు గేమ్‌లు డ్రాగా ముగిసాయి. మొత్తంమీద టోర్నీలో అత్యధికంగా 16 పాయింట్లు సాధించడంతో కార్ల్‌సన్‌ను విజేతగా ప్రకటించగా ప్రజ్ఞానంద 15పాయింట్లతో రన్నరప్‌గా నిలిచాడు. ఈ టోర్నమెంట్‌ను ప్రజ్ఞానంద వరుసగా నాలుగు విక్టరీలతో ప్రారంభించాడు. ప్రపంచ ఆరోర్యాంక్ ఆటగాడు లెవాన్ ఆర్నోయాన్‌ను 3:1 తేడాతో ఓడించాడు. ఒకదశలో కార్ల్‌సన్‌తో కలిసి అగ్రస్థానంలోకొనసాగాడు. చైనా ఆటగాడు క్యూయాంగ్ లెయిమ్ లీచేతిలో ఓడిపోవడంతో ఈటోర్నీలోప్రజ్ఞానంద విజయంపై ప్రభావం పడింది. తర్వాత పోలండ్‌కు చెందిన జాన్ కె డుడా చేతిలో కూడా ఓడిపోయాడు. కార్ల్‌సన్‌తోజరిగిన నాలుగుగేమ్‌ల రౌండ్‌లో తొలి రెండు రౌండ్లు డ్రాచేసుకున్న ప్రజ్ఞానంద మూడో గేమ్‌లో ఓడిపోయాడు. కీలకమైన నాలుగోగేమ్‌లో పుంజుకుని విజయం సాధించి మ్యాచ్‌ను టైబ్రేక్‌కు తీసుకెళ్లాడు. అక్కడజరిగిన రెండుగేమ్స్‌లోను విజయం సాధించి కార్ల్‌సన్‌కు షాక్ ఇచ్చాడు. అయితే ఈ ఈవెంట్‌లో మాగ్నస్ అందరికంటే అధికస్కోరు కారణంగా టైటిల్ విజేత అయ్యాడు. అయినా ఆతడికిప్రజ్ఞానందను ఓడించడం సాధ్యంకాలేదు. ప్రజ్ఞానంద రెండోస్థానంలో నిలిచాడు. ప్రజ్ఞానంద విజయానికి పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్ర సైతం అవ్వాక్కయ్యాడు. ఆకుర్రాడిని చూడండి ఆతని ముఖంలో తీవ్రమైన పట్టుదలను గమనించండి. చదరంగం అనేది సింహాసనాల ఆట అయితే త్వరలో సింహాసనాన్ని అధిరోహించే వ్యక్తిగా ప్రజ్ఞానంద ఉంటాడని కామెంట్‌పెట్టాడు. ఆతని పేరును ఎలా సరిగ్గారాయాలోకూడా నేర్చుకోవాలని ఆనంద్ మహీంద్ర పోస్టులో పేర్కొన్నారు.

# ఆసియాకప్‌టోర్నీలో శ్రీలంక జట్టుకు షాక్

## గాయంతో పేసర్ దుష్మంత్ చమీర దూరం



**కొలంబో:** ప్రతిష్టాత్మక ఆసియా కప్ టోర్నీ ప్రారంభానికి ముందే శ్రీలంకకు భారీ షాక్ తగిలింది. గాయం కారణంగా ఆజట్టు కీలక బౌలర్ దుష్మంత చమీర ఈ మెగా ఈవెంట్‌కు దూరం అయ్యాడు. టీమ్‌ప్రాక్టీస్ సందర్భంగా అనుకోకుండా ఆతడికి గాయమైంది. ఎడమకాలినొప్పి తీవ్రతరం కావడంతో టోర్నీమొత్తానికి దూరం అయ్యాడు. జట్టు ఫీల్డింగ్‌కోచ్ ఆంటన్ రక్స్ ఇన్‌స్టాలో ఈ సమాచారం వెల్లడించాడు. చమీరతో దిగిన ఫోటోను షేర్‌చేసిన ఆంటన్ నేను ఇప్పటివరకూ కలిసిన మంచి వ్యక్తుల్లో చమీర ఒకడు. ఆటపట్ల అంకిత భావం కలవాడు. గాయం కారణంగా ఆసియాకప్‌టోర్నీనుంచి వైదొలగాల్సి వచ్చింది. అయితే దుషీ కచ్చితంగా రెట్టించిన ఉత్సాహం, ఆత్మవిశ్వాసంతో తిరిగి వస్తాడన్న నమ్మకం ఉందని పేర్కొన్నాడు. ఆసియాకప్‌లో శ్రీలంక ఆఫ్ఘనిస్తాన్‌తో తలపడనున్నది. కీలక పేసర్ చమీర దూరం కావడం లంకజట్టుకు పెద్ద దెబ్బే. చమీరస్థానంలో నువాన్ తుషార జట్టులోకి వస్తున్నాడు. న్యూజిలాండ్‌తోజరిగిన వన్డేసిరీస్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చిన చమీర అదే ఏడాది పాకిసిరీస్‌తో టెస్టుల్లో, విండీస్‌తో మ్యాచ్‌తో టి20ల్లో ప్రవేశించాడు. ఇప్పటివరకూ 44 వన్డేలు, టెస్టుల్లో 32, టి20ల్లో 48 వికెట్లు తీసాడు.




# సచిన్‌రికార్డు బ్రేక్‌చేసిన శుభమన్‌గిల్

## చివరి వన్డేలో 82 బంతుల్లోనే సెంచరీ

**హారారే:** టీమిండియా యువక్రికెటర్ శుభమన్‌గిల్ సోమవారం జింబాబ్వేపై మెరుపు సెంచరీ చేసాడు. 82 బంతుల్లోనే 100 పరుగులు సాధించాడు. చివరికి 97 బంతుల్లో 15 ఫోర్లు, ఒక సిక్స్‌సాయంతో 130 పరుగులుచేసి చివరి ఓవర్‌లో ఔట్ అయ్యాడు. 2019నుంచి వన్డేల్లో ఆడుతున్న శుభమన్‌గిల్‌కి అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో ఇదే మొదటిసెంచరీ కాగా మొదటి సెంచరీతోనే దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ 24 ఏళ్లక్రితం సాధించిన రికార్డును గిల్‌బ్రేక్‌చేసాడు. గిల్ సెంచరీతో ఫస్ట్‌బ్యాటింగ్‌చేసిన భారత జట్టు ఎనిమిది వికెట్ల నష్టానికి 289 పరుగులుచేసింది. హారారే స్టేడియంలో తొలివన్డేలో 72 బంతుల్లో 82 పరుగులుచేసిన గిల్ శనివారం జరిగిన రెండో వన్డేలోకూడా 34 బంతుల్లో 33 బంతులుచేసాడు. సోమవారం మ్యాచ్‌లో ఆతడి పరిణతి కనిపించింది. మూడో నెంబరులో అదికూడా ఇన్నింగ్స్ 16వ ఓవర్‌లోక్రీజులోకి వచ్చిన గిల్ సమయోచితంగా హిట్టింగ్‌చేసాడు. ఏదశలోనూ జింబాబ్వే బౌలర్లకు ఛాన్స్ ఇవ్వలేదు. బంతిని చక్కగా మిడిల్‌చేస్తూ బౌండరీలు మోతమోగించాడు. ఇషాన్‌కిషన్‌తో కలిసి మూడో వికెట్‌కి 140 పరుగులు సాధించారు. కిషన్ 50 పరుగులు సాధించాడు. జింబాబ్వే గడ్డపై సెంచరీలుచేసిన భారత బ్యాటర్లను పరిశీలిస్తే ఇప్పటివరకూ సచిన్ ఒక్కడే ఉన్నాడు. 1998లో సచిన్ టెండూల్కర్ 130 బంతుల్లో అజేయంగా 127 పరుగులుచేసాడు. కానీ తాజాగా ఆ రికార్డ్‌ని శుభమన్‌గిల్ 130 పరుగులతో బ్రేక్‌చేసాడు. ఇద్దరితర్వాత అంబటిరాయుడు 124, యువరాజ్‌సింగ్ 120, శిఖర్‌ధావన్ 116, విరాట్‌కోహ్లీ 115 పరుగులతో ఉన్నారు.



# సుప్రీం నియమించిన 'సిఓఎ'రద్దు

## మళ్లీ జోరందుకున్న భారత్ ఫుట్‌బాల్‌సమాఖ్య ఎన్నికలప్రక్రియ

**న్యూఢిల్లీ:** అఖిలభారత ఫుట్‌బాల్ సమాఖ్య కార్యకలాపాలుపర్యవేక్షించేందుకు ఏర్పాటుచేసిన కమిటీ ఆఫ్ అడ్మినిస్ట్రేటర్స్‌ను(సిఓఎ)ను సుప్రీంకోర్టు రద్దుచేసింది. భారత ఫుట్‌బాల్‌క్లబ్‌లో థర్డ్‌పార్టీ జోక్యంచేసుకోవడంపై అంతర్జాతీయ సంఘం ఫిఫా భారతీయ ఫుట్‌బాల్ ఫెడరేషన్‌పై వేటువేసింది. దీనితో భారత్ వేదికగా అక్టోబరులో జరిగే ఫుట్‌బాల్‌ప్రపంచకప్‌పై సందేహాలునెలకొన్నాయి. 80ఏళ్ల చరిత్ర ఉన్న ఎఐఎఫ్‌ఎఫ్ ఇలా ఫిఫానుంచి నిషేధం తొలిసారి ఎదుర్కొన్నది. ఫిఫా నిషేధంనుంచి వెసులుబాటు కల్పించేందుకు వీలుగా సుప్రీంకోర్టు నియమించిన సిఎఓను న్యాయస్థానం రద్దుచేసింది. ఇపుడు మళ్లీ ఫుట్‌బాల్‌క్లబ్‌లో కార్యకలాపాలు తాత్కాలిక కార్యదర్శి సునందోధార్ చేతుల్లోకి మారాయి. ఇక ఎఐఎఫ్‌ఎఫ్ అధ్యక్ష ఎన్నికలు ఈనెల 28న జరుగుతున్నాయి. అధ్యక్షరేసులో భారత ఫుట్‌బాల్ దిగ్గజం బైచుంగ్ బూటియా కూడా ఉన్నాడు. వాస్తవానికి ఫిఫా విదేశాల్లోని ఫుట్‌బాల్‌ఫెడరేషన్‌లలో ప్రభుత్వం లేదా కోర్టులజోక్యం ఉపేక్షించదు. అందువల్లనే ఫిఫా నిషేధంప్రకటించింది. రెండుపర్యాయాలు అధ్యక్షుడుగా పనిచేసిన ప్రఫుల్‌పటేల్ ఆపదవినుంచి వైదొలిగేందుకు నిరాకరించాడు. కోర్టులో కేసులు వేస్తూ రెండేళ్లనుంచి అక్కడ అధ్యక్ష ఎన్నికలు జరక్కుండా అడ్డుపడుతూ వచ్చాడు. దాంతో సుప్రీంకోర్టు ఆతడిని బాధ్యతలనుంచి తప్పించి ముగ్గురుసభ్యులతోకూడిన సిఓఎను నియమించింది. అయితే ఫెడరేషన్‌లోకోర్టు జోక్యంకారణంగా ఫిఫా భారత సమాఖ్యపై వేటువేసింది.

# కళతగ్గిన బులియన్ మార్కెట్



**ముంబై, ఆగస్టు 22:** దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు మరోసారి తగ్గాయి. 10 గ్రాముల ధరలో 200 రూపాయల మేర తగ్గుదల కనిపించింది. సోమవారం మల్టీ కమోడిటీ ఎక్చేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల ధరలో రూ.200, 24 క్యారెట్లల్లో 210 రూపాయల మేర తగ్గాయి. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.48,150, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.52,530గా ఉండగా, ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.47,600, 24 క్యారెట్ల ధర రూ.51,930గా ఉన్నాయి. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.47,750, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.52,100గా నమోదయ్యాయి. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.47,600, 24 క్యారెట్ల ధర రూ.52,930లుగా పలుకుతోంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.47,650, 24 క్యారెట్లు రూ.51,980, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.47,600, 24 క్యారెట్ల ధర రూ.52,930గా నమోదైంది. తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.47,600, 24 క్యారెట్ల ధర రూ.51,930గా ఉన్నాయి. పుణెలో 22 క్యారెట్ల ధర రూ.47,630, 24 క్యారెట్ల ధర రూ.51,960, వడోదరలో 22 క్యారెట్ల ధర రూ.47,630, 24 క్యారెట్ల ధర రూ.51,960, అహ్మదాబాద్‌లో 22 క్యారెట్ల ధరరూ.47,650, 24 క్యారెట్ల ధర రూ.51,980, జైపూర్‌లో 22 క్యారెట్ల ధర రూ.47,750, 24 క్యారెట్ల ధర రూ.52,100గా పలుకగా, విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,600గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,930గా నమోదయ్యాయి.

# రెండేళ్లలో 5జి టెక్నాలజీకి రెండు కోట్ల కొత్త ఉద్యోగాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** భారత్‌తో సహాప్రపంచంలోని అనేక దేశాల్లో 5జి టెక్నాలజీ అందుబాటులోకి వస్తోంది. టెలికం రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తోన్న 5జి టెక్నాలజీతో 2025 నాటికి దేశంలో 2 కోట్లకుపైగా ఉద్యోగాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు టెలికం సెక్టార్ స్కిల్ కౌన్సిల్ (టిఎస్‌ఎస్‌సి) అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, బిగ్‌డేటా, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి ఎమర్జింగ్ టెక్నాలజీల ఆధారంగా సేవలు అందిస్తున్న సంస్థలు నైపుణ్యం కలిగిన నిపుణులు కోసం వెతుకులాట ప్రారంభించింది. ఐటి హబ్‌గా పేరుగాంచిన హైదరాబాద్‌లో ఎమర్జింగ్ టెక్నాలజీ ఆధారిత ఉద్యోగాల కల్పన తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. వచ్చే రెండు, మూడేళ్లలో సుమారు లక్ష మందికి 5జి సాంకేతికతపై శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్రంలోని పరిశ్రమల యాజమాన్యాలతో టెలికం మంథనన 2022 పేరిట ఇటీవల చర్చలు జరిపింది. తెలంగాణలో ఏర్పాటు చేయనున్న నైపుణ్య శిక్షణకు ప్రముఖ నైపుణ్యాభివృద్ధి సంస్థ టిఎస్‌ఎస్‌సి హైదరాబాద్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు టాస్క్‌తో రాష్ట్ర ప్రభుత్వ నైపుణ్య అభివృద్ధి సంస్థ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్‌లో టిఎస్‌ఎస్‌సి ఏర్పాటు చేసే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ 5జితో పాటు ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల నైపుణ్య శిక్షణపై కూడా దృష్టి కేంద్రీకరించనుంది. శిక్షణ ఇవ్వడం, అనంతరం సర్టిఫికెట్ల జారీ టిఎస్‌ఎస్‌సి ద్వారా జరుగుతుంది. యువత ఎక్కువ సంఖ్యలో ఆసక్తి కనబరుస్తున్నందు వల్ల హైదరాబాద్‌లో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నట్లు టిఎస్‌ఎస్‌సి వెల్లడించింది. హైదరాబాద్ ఏర్పాటు చేయనున్న సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ 5జి సాంకేతికతతో పాటు నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందుబాటులోకి తేవడంలో క్రియాశీల పాత్ర పోషించనుంది. ప్రస్తుతం మొబైల్ ఫోన్లలో ఉపయోగిస్తున్న 4జి టెక్నాలజీ కంటే కొత్తగా వస్తున్న 5జి టెక్నాలజీ వంద రెట్లు వేగంగా పనిచేస్తుంది. అందువల్ల కొత్తగా అందుబాటులోకి వచ్చే ఉద్యోగాల్లో నైపుణ్య శిక్షణ కీలకంగా మారనుంది. దీంతో ఇప్పటికే పలు సంస్థలు 5జి టెక్నాలజీతో ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీలపై తమ ఉద్యోగులకు శిక్షణనిస్తున్నాయి.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 91 |
| డ్రెస్డ్ | (Dressed) | 113 |
| విత్ స్కిన్ | (with skin) | 164 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 186 |

# వాణిజ్యం

## 'జొమాటో ప్రో' మెంబర్ షిప్ నిలిపివేత..


**ముంబై, ఆగస్టు 22:** జొమాటో యూజర్లకు షాక్ ఇచ్చింది. డిస్కౌంట్స్‌తో కూడిన ప్రో మెంబర్ షిప్ కార్యక్రమాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. కొంతకాలం క్రితం జొమాటో ప్రో ప్లస్ నిలిపివేస్తున్నట్లుగానే ఇది కూడా కనిపిస్తోంది. జొమాటో ప్రో సభ్యులు జొమాటో యాప్‌పై అదనంగా డిస్కౌంట్స్ పొందడానికి అవకాశం ఉంటుంది. డెలివరీ చార్జీ కూడా ఉండదు. జొమాటో ప్రో సభ్యత్వం ముగిసి, రెన్యువల్ చేసుకోవాలని అనుకుంటున్న వారికి ఒక సందేశం వస్తోంది. జొమాటో ప్రో కార్యక్రమంలో భాగమైనందుకు ధన్యవాదాలు. సభ్యత్వాన్ని పునరుద్ధరించుకోవడం కుదరదు. నూతన, మరింత మెరుగైన పథకంపై పనిచేస్తున్నాం అని సందేశం వస్తోంది. జొమాటో కొత్తగా మరింత ఆకర్షణీయమైన పథకాన్ని తీసుకువచ్చే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నాం. మా కస్టమర్లు, రెస్టారెంట్ భాగస్వాములతో కలిసి ఓ కొత్త కార్యక్రమాన్ని రూపొందిస్తున్నాం. కనుక జొమాటో ప్రో, జొమాటో ప్రో ప్లస్‌సభ్యులను పునరుద్ధరించడం లేదు. ప్రస్తుత సబ్‌స్క్రిప్షన్ ముగిసేవరకు వారికి ప్రయోజనాలు కొనసాగుతాయి అని జొమాటో అధికార ప్రతినిధి తెలిపారు.

## మార్కెట్‌లోకి రియల్‌మీ కొత్త ప్రొడక్ట్స్

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** రియల్ రోజురోజుకు సరికొత్త ఉత్పత్తులను మార్కెట్లోకి విడుదల చేస్తోంది. ఈ తరుణంలో రియల్ మీ 9ఐ 5జి మరియు రియల్ మీ టెక్ లైఫ్ బడ్స్ టి100ని విడుదల చేసింది. ఒక పక్క రియల్ మీ 9ఐ 5జి అనేది లేజర్ లైట్ డిజైన్‌ని ఫీచర్ చేసింది. అది మీడియా టెక్ డిమెన్సిటీ 810 5జి చిప్సెట్, రియల్ మీ టెక్ లైఫ్ బడ్స్ టి100 అనేవి రియల్ మీ యొక్క అత్యంత సరసమైన స్టెమ్ డిజైన్ ఉన్న టిడబ్ల్యూఎస్ ని పరిచయం చేసింది. రియల్ మీ 9ఐ 5జి అనేది అల్ట్రా స్లిమ్ 5జి స్మార్ట్‌ఫోన్ 8.1 ఎంఎం బాడీ ఉంటుంది. అది కేవలం 187 గ్రాముల బరువు ఉంటుంది. ఇది భారీ 5000ఎంఎహెచ్ బ్యాటరీతో కలిసి ఉంటుంది. దానితో పాటు అద్భుతమైన శక్తిని పొదుపు చేసే మోడ్, 50ఎంపి ఎఐ ట్రిపుల్ కెమెరాతో పాటు ఈ సెగ్మెంట్‌లో అతిపెద్ద సెన్సార్ సైజ్ ఉంటుంది. 50ఎంపి అల్ట్రా హెచ్‌డి ప్రాథమిక, కెమెరా, నిలువాటి లెన్స్, 4 సెంటీమీటర్ల మ్యాక్రో లెన్స్ ఉంటాయి. ఇకపోతే రియల్ మీ టెక్ లైఫ్ బడ్స్ టి100 మొత్తం 28 గంటల ప్లే బ్యాక్ సమయాన్ని అందిస్తాయి.

# ధమానీకే ఝున్‌ఝున్‌వాలా ట్రస్ట్ బాధ్యతలు !

**ముంబై, ఆగస్టు 22:** ప్రముఖ పెట్టుబడిదారుడు, బిగ్‌బుల్ రాకేష్ ఝున్‌ఝున్ వాలా ఆకస్మిక మరణం తర్వాత ఆయన పెట్టుబడుల నిర్వహణ, ట్రస్ట్‌కు ఎవరు నాయకత్వం వహిస్తారనే దానిపై మార్కెట్ వర్గాల్లో పెద్ద చర్చే నడిచింది. అయితే మనీ కంట్రోల్ రిపోర్ట్ ప్రకారం ఝున్‌ఝున్ వాలా విశ్వసనీయ మిత్రుడు, గురువు, డీమార్ట్ వ్యవస్థాపకుడు రాధాకిషన్ దమానీ ఝున్‌ఝున్‌వాలా ఎస్టేట్‌కు ప్రధాన ట్రస్టీగా వహిస్తారు. ఝున్‌ఝున్‌వాలా ప్రస్తుత పెట్టుబడులపై దమానీనే తుది నిర్ణయం తీసుకుంటారు. ఇతర విశ్వసనీయ కల్‌ప్రజ్ ధరంషి అమల్ పారిఖ్ ఇతర ట్రస్టీలుగా ఉంటారు. ఝున్‌ఝున్ వాలా తన గురువుగా ఆర్‌కె దమానీని ఎప్పుడూ ప్రశంసిస్తూ ఉండేవారు. తన తండ్రి, టాటాస్, విన్‌స్టన్ చర్చిల్, జార్జ్ సోరోస్, రాధాకిషన్ దమానీ ఈ ఐదురుగు తనకు రోల్ మోడల్స్ అనీ, వారి నుంచి స్ఫూర్తి పొందానని పలు ఇంటర్వ్యూలలో ఝున్‌ఝున్‌వాలా గుర్తు చేసుకునే వారు. అందుకే విభిన్నమైన వ్యక్తిత్వాలతో, దలాల్ స్ట్రీట్‌లో ఈ రెండు బిగ్‌బుల్స్ మధ్య ఫ్రెండిషిప్‌ని బాలీవుడ్ మూవీ షోలే లోని జై-వీరూలతో ఎక్కువగా పోలుస్తారు అభిమానులు. ఝున్‌ఝున్ వాలా సన్నిహిత వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం, గత ఎనిమిది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నందున ప్రతీ విషయాన్ని పక్కాగా ప్లాన్ చేసుకున్నారు.



# స్థిరంగా పెట్రోడీజిల్ ధరలు



**ముంబై, ఆగస్టు 22:** చమురు మార్కెటింగ్ సంస్థలు ఆగస్టు 22 సోమవారం కొత్త పెట్రోల్, డీజిల్ ధరలను విడుదల చేశాయి. పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా ఉన్నాయి. రాజధాని ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.96.72, లీటరు డీజిల్ ధర రూ.89.62, ముంబైలో లీటరు పెట్రోల్ ధర రూ.111.35గా ఉండగా, లీటరు డీజిల్ ధర రూ.97.28గా ఉండగా, కోల్‌కతాలో లీటరు పెట్రోల్ ధర రూ.106.03, లీటరు పెట్రోల్ ధర రూ.92.76, చెన్నైలో లీటరు పెట్రోల్ ధర రూ.102.63గా ఉండగా, లీటరు డీజిల్ ధర రూ.94.24గా నమోదయ్యాయి. హైదరాబాద్‌లో లీటరు పెట్రోల్ ధర రూ.109.66గా ఉండగా, లీటరు డీజిల్ ధర రూ.97.82, విశాఖపట్నంలో లీటరు పెట్రోల్ ధర రూ.110.48గా ఉండగా, 98.27రూపాయలుగా నమోదయ్యాయి.

# డ్రీమ్‌ఫోక్స్ ఐపిఓకు రెడీ

**ముంబై, ఆగస్టు 22:** ఎయిర్‌పోర్ట్ లాంజ్ సేవలను అందిస్తున్న అతిపెద్ద అగ్రిగేటర్ డ్రీమ్‌ఫోక్స్ సర్వీసెస్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ ఈ నెల 24 నుంచి ప్రారంభం కానుంది. షేరు ధర రూ.308 నుంచి రూ.326 మధ్యలో ఉండనుంది. సబ్‌స్క్రిప్షన్ కోసం ఆగస్టు 24 నుంచి 26 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. యాంకర్ ఇన్వెస్టర్లకు బిడ్డింగ్ ప్రక్రియ ఆగస్టు 23 నుంచి అందుబాటులో ఉంటుంది. ఈ పబ్లిక్ ఇష్యూ 1.72 కోట్ల షేర్లు ఆఫర్ ఫర్ సేల్‌కింద అందుబాటులో ఉండనున్నాయి. కేటాయించిన షేర్లు సెప్టెంబర్ 5వ తేదీన దరఖాస్తుదారుల డీమ్యాట్ ఖాతాలకు జమ అవుతాయని, సెప్టెంబర్ 6న కంపెనీ ఎక్చేంజీల్లో లిస్ట్ అవుతుందని సంస్థ భావిస్తోంది. ఈ ఇష్యూకి ఈక్విరస్ కేపిటల్, మోతీలాల్ ఒస్వాల్ లీడ్ మేనేజర్లుగా ఉన్నారు. సిర్మా ఎస్‌జిఎస్ టెక్నాలజీ సబ్‌స్క్రిప్షన్ గురువారం ముగిసిన విషయం విదితమే.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ఐదు వారాల పాటు లాభాల్లో కొనసాగిన సూచీలు శుక్రవారం బ్రేక్ పడిన విషయం విదితమే. అక్కడి నుంచి మార్కెట్లపై బేర్ ఆధిపత్యం కొనసాగుతోంది. ఉదయం నుంచీ మార్కెట్లకు ఏ దశలోనూ మద్దతు లభించలేదు. ఓ దశలో 900 పాయింట్లకుపైగా నష్టపోయి సెన్సెక్స్ 59వేల కీలక మైలురాయిని చేజార్చుకుంది. నిఫ్టీ కూడా 17,600 దిగువకు చేరింది. చివరికి సెన్సెక్స్ 872.28 పాయింట్లు నష్టపోయి 58,773.87 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 267.75 పాయింట్ల దిగజారి 17,490.70పాయింట్ల వద్ద స్థిరపడింది. టాటా స్టీల్, ఏసియన్ పెయింట్స్, అదానీ పోర్ట్స్, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యూస్టీల్, హీరోమోటో కార్ప్, కోటక్ మహీంద్రా బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎల్అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యుపిఎల్, విప్రో, అపోలో హాస్పిటల్స్, అల్ట్రాటెల్ సిమెంట్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టాటా కన్జ్యూమర్, ఐటిసి, కోల్ ఇండియా, బ్రిటానియా, నెస్లే వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మారకంలో రూపాయి విలువ రూ.12పైసలు క్షీణించి 79.87 రూపాయల వద్ద ముగిసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.